
# జనవాహిని

ప్రచురణ, తెలంగాణ, సంపుటి -08 సంచిక -04 శుక్రవారం 8-9-2023 పేజీలు -4. వెల రూ.2/-

## వినోదంగా సాగిన మిస్టర్, మిస్ పోలిశెట్టి

9లో

## ఇండియా-భారత్ పేరు మార్పుపై ప్రధాని మోదీ ఏం చెప్పారంటే..?



ఢిల్లీ:నమసేజనవాహిన్ట్,భారత్-ఇండియా పేరు మార్పు వివాదానికి దూరంగా ఉండాలని మంత్రులకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సూచించారు. జీ20తో సహా పలు అంశాలపై జరిపిన చర్చలో ప్రధాని మోదీ..
ఈ మేరకు కేంద్ర మంత్రులకు సూచనలు ఇచ్చారు. దేశం పేరు మార్పు అంశంపై ఎలాంటి కామెంట్ చేయకూడదని చెప్పారట. గత రెండు రోజులుగా పేరుమార్పుపై దేశవ్యాప్తంగా చర్చలు జరుగుతుండగా.. ప్రధాని మోదీ మాట్లాడటం ఇదే మొదటిసారని విశ్వసనీయ వర్గాల సమాచారం.

జమిలీ ఎన్నికలు, ఇండియా-భారత్ పేరు మార్పు, ఈ నెల 18వ తేదీ నుంచి పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు బీజేపీ గేమ్ ప్లాన్‌లో భాగంగా ప్రతిపక్షాలు భావించాయి. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాల అజెండాను పేర్కొనాలని కాంగ్రెస్ ఛైర్‌పర్సన్ సోనియా గాంధీ ప్రధాని మోదీకి లేఖ రాశారు. ప్రధానంగా తొమ్మిది అంశాలను పేర్కొంటూ వాటిపై చర్చలు జరపాలని కోరారు.దీనిపై స్పందించిన అధికార పార్టీ.. సమావేశాల ముందు అజెండాను తెలపడం సాంప్రదాయానికి విరుద్ధమని చెప్పారు. సభకు అన్ని పార్టీలకు ఆహ్వానం ఉంటుంది. ప్రజల సమస్యలను అక్కడే చర్చించుకోవచ్చని పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి స్పష్టం చేశారు.

జీ20 డిన్నర్ మీటింగ్‌కి పంపిన ఆహ్వాన ప్రకటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును ప్రెసిడెంట్ ఆఫ్ భారత్ అని పేర్కొనడంతో విపక్షాలు ఒక్కసారిగా విమర్శలను ఎక్కుపెట్టాయి. సాంప్రదాయం ప్రకారం ప్రెసిడెంట్ ఆఫ్ ఇండియా అని పేర్కొంటామని, దేశం పేరును మార్చబోతున్నారని ఆరోపణలు ప్రారంభం అయ్యాయి. దేశంలో అభివృద్ధిపై దృష్టి కేంద్రీకరించాలని సూచించాయి.

## కారు ఢిల్లీకి వెళ్లి 'కమలం'గా మారుతోంది: రేవంత్‌రెడ్డి

హైదరాబాద్: జనవాహిని ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక దేశంలో దళితులు, మహిళలకు రక్షణ లేకుండా పోయిందని పీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర ప్రారంభించి ఏడాది పూర్తయిన సందర్భంగా..సోమాజిగూడ నుంచి నెక్లెస్ రోడ్‌లోని ఇందిరాగాంధీ విగ్రహం వరకు పాదయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. మేక్ ఇన్ ఇండియా అన్న మోదీ ఇండియా పేరు మారుస్తానంటున్నారని ఎద్దేవా చేశారు. ఇండియా కూటమి పేరు పలకడం ఇష్టం లేకనే దేశం పేరు మారుస్తామంటున్నారని ధ్వజమెత్తారు."

మిగతా 2లో



# నేడు ఢిల్లీకి అగ్ర దేశాల నేతలు..

మిగతా 2లో

## ఎవరెవరికి బస ఎక్కడంటే..?



ఢిల్లీ:జనవాహిని
20 సమావేశానికి హాజరుకావడానికి అగ్ర దేశాల నేతలు నేడు ఢిల్లీకి చేరుకోనున్నారు. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, బ్రిటన్ ప్రధాని రిషి సునక్, కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో తదితరులకు రెండు రోజుల పాటు దేశ రాజధానిలో అతిథ్యం ఇవ్వనున్నారు.భారత్ మండపం కన్వెన్షన్ సెంటర్‌లో నిర్వహించే జీ20 కార్యక్రమంలో ఆర్థిక వ్యవస్థ, పర్యావరణం, సుస్థిర అభివృద్ధి వంటి కీలక అంశాలపై చర్చిస్తారు. చైనా అధ్యక్షుడు జిన్‌పింగ్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ గైర్హాజరు కానున్న విషయం తెలిసిందే.రిషి సునాక్..బ్రిటన్‌కు చెందిన తొలి భారత సంతతి ప్రధానమంత్రి రిషి సునక్ సెప్టెంబర్ 8న శుక్రవారం మధ్యాహ్నం

## చంద్రబాబు మెడకు ఉచ్చు బిగుస్తోంది..

### అరెస్టు కావడం ఖాయం..



అమరావతి: నమస్తే ఉదయం
టీడీపీ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడుకు ఐటీ శాఖ జారీ చేసిన నోటీసులపై ఆయన ఎందుకు నోరు మెదపడం లేదు? ఆయన దత్తపుత్రుడు పవన్ కల్యాణ్ ఎందుకు స్పందించడం లేదని వైసీపీ ఎంపీ నందిగం సురేశ్ ప్రశ్నించారు.

మిగతా 2లో

## ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ ఆడబిడ్డ..

హైదరాబాద్ జనవాహిని ఆస్ట్రేలియాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)ని ఎన్నారై కోఆర్డినేటర్ మహేష్ బిగాల అభినందించారు. ఇది తెలంగాణ బిడ్డకు దక్కిన గౌరవం అని ప్రశంసించారు. సెప్టెంబర్ 5న జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కరెన్ పెన్సబెన్ మేయర్‌గా ఎన్నికయ్యారని, కౌన్సిలర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి) డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారని స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ ప్రకటించారు

## పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా కరుణిస్తుంది

### రాష్ట్రంలో కురుస్తున్న వర్షాలే ఇందుకు నిదర్శనం
### అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి



నిర్మల్,సెప్టెంబర్7జనవాహిని ప్రజలకు మంచి చేయాలని పాలకుడు చిత్తశుద్ధితో కృషి చేస్తుంటే.. దేవుని ఆశీస్సులు, ప్రకృతి కటాక్షం లభిస్తుందని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. పుష్కలంగా కురుస్తున్న వర్షాలే ఇందుకు నిదర్శమని ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. తెలంగాణ అంతటా జలకళ సంతరించుకుందని, పచ్చదనం పరుచుకుందని వ్యాఖ్యానించారు. కాళేశ్వర్యం ప్రాజెక్ట్‌లో భాగంగా చేపట్టిన ప్యాకేజీ -27, సదర్మాట్ బ్యారేజ్ భూ నిర్వాసితులకు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి చెక్కులు పంపిణీ చేశారు.మామడ మండలం లింగాపూర్ గ్రామానికి చెందిన 19 మంది లబ్దిదారులకు రూ. 58.20 లక్షల విలువ చేసే చెక్కులు, ఆరెపల్లి గ్రామానికి చెందిన 70 మంది లబ్దిదారులకు రూ. 2. 98 కోట్ల విలువ చేసే చెక్కులను కాళేశ్వరం ప్రాజెక్ట్‌లో

మిగతా 2లో

## గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది

- సాహివాల్ గోసంతతి అభివృద్ధికి కేంద్రం రూ.40 కోట్ల గ్రాంట్
-టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి
-ఎస్వీ గో సంరక్షణశాలలో ఘనంగా గోకులాష్టమి

మిగతా 2లో

తిరుపతి,,సెప్టెంబర్7జనవాహిని
గోవు హిందు వులకు తల్లి లాంటిదని, భగవంతునితో సమానంగా పూజలు చేస్తారని, అలాంటి గోవును సంరక్షిం చుకోవాల్సిన బాధ్యత భారతీయులం దరిపైనా ఉందని టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు శ్రీ భూమన కరుణాకర్ రెడ్డి పేర్కొన్నారు. గోకులాష్టమి సందర్భంగా గురువారం టీటీడీ ఎస్వీ గోస ంరక్షణశాలలో గోకులాష్టమి-గోపూజ మహో త్సవాలు ఘనంగా నిర్వహించారు. అదేవిధ ంగా, అలిపిరి వద్దగల సప్తగోప్రదక్షిణ మందిరంలో శ్రీ వేణుగోపాల స్వామివారికి విశేషంగా అభిషేకం చేశారు.గోశాలలో జరిగిన కార్యక్రమంలో ఛైర్మన్ మీడియాతో మాటా డుతూ గోశాలలో సాహివాల్ గోసంతతి అభివృద్ధి కోసం చేపడుతున్న చర్యలను గుర్తించి



రెండు రోజుల క్రితం కేంద్ర ప్రభుత్వం రూ.40 కోట్ల గ్రాంట్ అందించిందని వెల్లడించారు. టీటీడీకి చెందిన శ్రీ వేంకటేశ్వర గోశాలలో గోకు లాష్టమి సందర్భంగా గోపూజ నిర్వ హించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. టీటీడీ కొన్ని సంవత్సరాలుగా గోసంరక్షణ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందని చెప్పారు. గోమాత విశిష్టతను తెలిపేలా

## జూనియర్ లెక్చరర్ నియామక పరీక్ష హాల్ టికెట్లు విడుదల




జనవాహినింహైదరాబాద్: తెలంగాణలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో 1392 జూనియర్ లెక్చరర్‌ల నియామక రాత పరీక్షలు సెప్టెంబర్ 12 నుంచి ప్రారంభం కానున్నాయి. ఈ పరీక్షలు అక్టోబర్ 3 వరకు కొనసాగనున్నాయి.
ఈ నేపథ్యంలో జేఎల్ పరీక్ష హాల్ టికెట్లను గురువారం టీఎస్‌పీఎస్సీ విడుదల చేసింది. అభ్యర్థులు https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌లో లాగిన్ అయి హాల్ టికెట్లు డౌన్‌లోడ్ చేసుకోవచ్చు.కంప్యూటర్ ఆధారిత విధానంలో జేఎల్ పరీక్ష నిర్వహించనున్నారు. మొత్తం 16 సబ్జెక్టులకు 11 రోజుల పాటు ఉదయం జనరల్ స్టడీస్ పేపర్, మధ్యాహ్నం సంబంధిత సబ్జెక్టు పేపర్ పరీక్షలు జరగనున్నాయి. ం

ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) పరీక్ష తేదీలను ఇప్పటికే విడుదల చేసింది. మల్టీజోన్-1లో 724, మల్టీజోన్-2లో 668 పోస్టులను భర్తీ కానున్నాయి. కమిషన్ ఆధ్వర్యంలో భారీ సంఖ్యలో జూనియర్ లెక్చరర్ పోస్టులకు ప్రకటన

# జి20 సదస్సుకు ముందే భారత్ కీలక నిర్ణయం

## పలు అమెరికా దిగుమతులపై అదనపు సుంకాల ఎత్తివేత

న్యూఢిల్లీ,సెప్టెంబర్7: దేశ రాజధాని ఢిల్లీలో జీ20 సదస్సు నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. అతిధుల ఆహ్వాన దగ్గర నుంచి భద్రత, అతిధులకు అతిథ్యం వరకు అన్ని సిద్ధమయ్యాయి. ఈనెల 9,10 తేదీల్లో జరిగే సదస్సుకు ప్రపంచ నేతలు ఒక్కొక్కరుగా ఇప్పటికే ఢిల్లీ చేరుకున్నారు. సదస్సుకు ముందే అమెరికా భారత్ మధ్య ఒక కీలక ఒప్పందం జరిగింది. జీ20 శిఖరాగ్ర సదస్సుకు ముందే ఈ ఒప్పంద నిర్ణయం తీసుకోవడం ప్రాధాన్యత సంతరించుకుంది. కొన్ని అమెరికా వస్తువులపై విధిస్తున్న అదనపు సుంకాలను ఎత్తివేయాలని భారత్ తీసుకుంది. దాదాపు 6 అమెరికా ఉత్పత్తులపై భారత్ అదనపు సుంకాలను ఎత్తివేసింది. వీటిలో సెనగలు, ఉలవలు, ఆపిల్స్, వాల్ నట్స్, బాదం ఉన్నాయి. దీనికి బదులుగా పలు ఉత్పత్తులపై భారత్ సైతం అదనపు సుంకాలు విధించింది. వాటిలో కొన్నింటికి తాజాగా మినహాయింపు ఇచ్చింది. జీ 20 చిత్ర సదస్సుకు అగ్రరాజ్య అధ్యక్షుడు జో బైడెన్ హాజరు కానున్న సందర్భంగా ఆయనతో ప్రధాని మోదీ ద్వైపాక్షిక చర్చలు జరపనున్నారు. ఈ నేపథ్యంలో భారత్ తాజా నిర్ణయానికి ప్రాధాన్యం ఏర్పడింది. ప్రధాని మోదీ ఇటీవల అమెరికా పర్యటకు వెళ్ళిన విషయం తెలిసిందే. అమెరికా పర్యటన సమయంలో దాదాపు 6 అంశాల్లో నెలకొన్న వాణిజ్య వివాదాలను పరిష్కరించుకు నేందుకు ఇరుదేశాలు అంగీకరించాయి. అందులో తాజాగా అదనపు సుంకాల అంశం కూడా ఉంది. 2023- 24 ఇరుదేశాల మధ్య లేపాక్షిక సరుకు వాణిజ్యం 128.9 బిలియన్ డాలర్లకు చేరింది.

మరోవైపు అమెరికా బాదం, వాల్ నట్స్, శనగలు, ఉలవలు, ఆపిల్స్ తదిత రాల పై విధించిన అదనపు సుంకాలను ఎత్తివేయాలని జూలైలో రాజ్యసభలో కేంద్రమంత్రి అనుప్రియ పటేల్ తెలిపారు. జీ20 సదస్సు దేశ రాజధాని ఢిల్లీ ఆతిథ్యం ఇస్తుండడంతో.... దేశమంతా జీ20 పేరు మారుమో గుతోంది. ప్రధాని మోదీ అధ్యక్షతన అమెరికా, చైనా, బ్రిటన్, ఫ్రాన్స్, జర్మనీ, ఆస్ట్రేలియా లాంటి ప్రపంచ అగ్ర నేతలతో పాటు 40 కి పైగా దేశాల అధినేతలు ఢిల్లీలో రెండు రోజులపాటు భేటీ కానున్నారు. ప్రపంచ వేదికపై అభివృద్ధి చెందుతున్న దేశాలకు భారత్ వారధిగా నిలవాలన్న లక్ష్యంతో జీ20 అధ్యక్ష బాధ్యతలను భారత్ చేపట్టింది. ఇందుకు పలు కీలక ఆశయాల సాధనగా ముందుకు వెళుతుంది. అభివృద్ధి చెందుతున్న దేశాలకు ప్రపంచ వేదికపై భారత్ ఛాంపియన్ గా ఉండాలని ఆకాంక్షిస్తున్నట్లు జీ20 అధ్యక్ష బాధ్యతలు స్వీకరించే సమయంలో ప్రధాని మోదీ ఈ విధంగా వ్యాఖ్యానించారు. సమావేశాలు ప్రారంభానికి ముందే అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రతినిధులతో మోడీ వర్చువల్గా సమావేశం అయ్యారు. ఇందులో భాగంగా వివిధ దేశాలతో పలు కీలక ఒప్పందాలు చేసుకునేందుకు సిద్ధమవుతోంది.

ఈ సదస్సులకు కేవలం ఆర్థిక అంశాలే ప్రధానంగా ఏర్పడింది కాబట్టి... తొలుత జీ20 దేశాల ఆర్థిక మంత్రులు, సెంట్రల్ బ్యాంకుల గవర్నర్ మాత్రమే ప్రతి సంవత్సరం భేటీకి హాజరయ్యేవారు. కానీ 2008 ఆర్థిక సంక్షోభం అనంతరం ఈ సదస్సును సభ్య దేశాల దేశాధినేతల స్థాయికి పెంచారు.

ఏటా జి20 సభ్య దేశాల అధినేతలు శిఖరాగ్ర సదస్సు నిర్వహించి చర్చిస్తుండగా... ఆర్థిక మంత్రుల భేటీ లు ప్రతి ఏటా రెండుసార్లు జరుగుతున్నాయి. తలుత ఆర్థిక అంశాలకే పరిమితమైన జీ 20 ఉగ్రవాదం పైన చర్చించడం ఆరంభించింది.

ప్రస్తుతం ఢిల్లీ ఈ సదస్సు సిద్ధమవుగా ప్రపంచ దేశాలు ప్రస్తుతం భారత వైపు చూస్తున్నాయి.

# 'సనాతన ధర్మం' అంశంతో ఎన్నికలకు వెళ్దామా.. డీఎంకేకు భాజపా సవాల్

చెన్నై : 'సనాతన ధర్మాన్ని'కించపరుస్తూ మాట్లాడుత˘న్న డీఎంకే నేతలు ఆ వ్యాఖ్యలకే కట్టుబడి ఎన్నికల్లో పోటీ చేస్తారా అని తమిళనాడు భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కె.అన్నామలై ప్రశ్నించారు.'ఎన్నికలు రాబోతున్న నేపథ్యంలో మీకు సవాల్ విసురుతున్నా. సనాతన ధర్మం అంశంతోనే బరిలో దిగుదాం. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలని డీఎంకే చెబుతోంది. మేము మా మతాన్ని కాపాడుకుంటామని, సంరక్షించుకుంటామని చెబుతున్నాం. అప్పుడు తమిళనాడు ప్రజలు ఎవరికి ఓటేస్తారో చూద్దామని' చెప్పారు టెక్నాలజీ ద్వారా మీ జీవితాల్లో వెలుగులు తీసుకొస్తా: చంద్రబాబు డీఎంకే అంటేనే డెంగ్యూ, మలేరియా, కోసు(దోమ) అని అన్నామలై విమర్శించారు. మతం పేరుతో డీఎంకే ఎన్నో ఏళ్లుగా నాటకమాడుతోందని ధ్వజమెత్తారు. అధికారంలోకి వచ్చిన తొలి ఏడాది సనాతన ధర్మాన్ని వ్యతిరేకించి, మరుసటి ఏడాది తొలగిస్తామని చెప్పి, మూడో ఏడాది వచ్చే సరికి దాన్ని నిర్మూలించాలని డీఎంకే చెబుతుందని అన్నామలై జోస్యం చెప్పారు. నాలుగో ఏడాది వచ్చే సరికి మేము హిందువులమని, డీఎంకేలో 90 శాతం హిందువులే ఉన్నారని కథలు చెప్పడం ఆ పార్టీకి అలవాటేనన్నారు. ఎన్నికల ఏడాది వచ్చే సరికి డీఎంకే పూర్తిగా హిందూ పల్లవి ఎత్తుకుంటుందని.. ఈ మోసాన్ని గమనిస్తున్న ప్రజలు 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి తగిన విధంగా బుద్ధి చెబుతారని అన్నామలై అభిప్రాయపడ్డారు. సనాతన ధర్మంపై ఇటీవల తమిళనాడు మంత్రి ఉదయనిధి చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపాయి. వెనుకబడిన కులాలు, ఆదివాసీలు, మహిళలపై వివక్ష గురించి ఆయన మాట్లాడారు.

సనాతనాన్ని నిర్మూలించాలని పిలుపునిచ్చారు. దాంతో భాజపా నేతలు వరుసగా విమర్శల దాడి చేస్తున్నారు. ఈ వివాదంపై స్పందించిన ఉదయనిధి స్టాలిన్.. తాను చేసిన వ్యాఖ్యలను భాజపా వక్రీకరిస్తోందని.. తనపై నమోదైన అన్ని కేసులను చట్టబద్ధంగా ఎదుర్కొంటానని తెలిపారు.

## ఆస్ట్రేలియాలో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ ఆడబిడ్డ.. అభినందించిన మహేష్ బిగాల

ఆస్ట్రేలియాలోని పీవీ విగ్రహం వద్ద మహేష్ బిగాల తదితరులు ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో శాండీ కౌన్సిలర్‌గా గెలుపొంది డిప్యూటీ మేయర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. కాగా, సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)కి 2020 సంవత్సరానికి స్ట్రాత్‌ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న సంధ్యారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

## కారు ఢిల్లీకి వెళ్లి ' కమలం'గా మారుతోంది: రేవంత్‌రెడ్డి

పెరిగిన ధరలు, మణిపూర్ అంశాలపై మోదీ పార్లమెంట్‌లో చర్చించడం లేదు. కేవలం కాంగ్రెస్‌ను తిట్టడానికే ఆయన ఎక్కువ సమయం కేటాయిస్తున్నారు. కాంగ్రెస్ ఏం చేసిందన్నమోదీ.. గుజరాత్‌లో మోదీ తిరుగుతున్న ఎయిర్‌పోర్టు కాంగ్రెస్ నిర్మించిందని గుర్తు తెచ్చుకోవాలి. నిజాం నవాబుల నుంచి తెలంగాణకు విముక్తి కల్పించింది కాంగ్రెస్ కాదా? తెలంగాణకు స్వాతంత్ర్యం కల్పించింది కాంగ్రెస్ కదా? మా పార్టీ అధ్యక్షుడు వల్లభాయ్ పటేల్ కాదా? పాకిస్తాన్, బంగ్లాదేశ్, భారత దేశం అభివృద్ధిని లెక్క కడదామా? విభజించు, పాలించు అనే విధానంతో దేశాన్ని విచ్ఛిన్నం చేసే కుట్ర భాజపా చేస్తోంది. దేశ సమగ్రతను కాపాడేందుకే రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర చేశారు. కల్వకుంట్ల కుటుంబాన్ని తెలంగాణ నుంచి తరిమి కొట్టాలి. కారు ఢిల్లీకి వెళ్లి కమలంగా మారుతోంది" రేవంత్‌రెడ్డి విమర్శించారు.

# పరాయి పాలన ఒక శాపం..!

## స్వపరిపాలన ఒక వరం..! : మంత్రి నిరంజన్ రెడ్డి

మహబూబ్‌నగర్ : పాలమూరు %--% రంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభంతో పాలమూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుందని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతుందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పరాయి పాలన పాలమూరు ప్రజలకు ఒక శాపంగా మారితే.. స్వపరిపాలన ఇక్కడి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన ట్వీట్ చేశారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేని తనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందన్నారు.ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం పాలమూరు %--% రంగారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు అనేక అవరోధాలు కల్పించారు. ప్రతిపక్షాలు ఇబ్బందులు సృష్టించినప్పటికీ, ముఖ్యమంత్రి కేసీఆర్ సరైన వ్యూహంతో రాజ్యాంగబద్ధంగా అనుమతులు సాధించారు. రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి



చేసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. పాలమూరు %--% రంగారెడ

ప్రాజెక్టు వెట్‌రన్ ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. 70 ఏండ్ల గోసకు 10 ఏండ్ల పాలనతో పరిష్కారం లభించిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# రేపు ఢిల్లీకి అగ్ర దేశాల నేతలు..

## ఎవరెవరికి బస ఎక్కడంటే..?

1.40 గంటలకు ఢిల్లీకి చేరుకుంటారు. కేంద్ర సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఆయనకు స్వాగతం పలుకుతారు. ఢిల్లీలోని షాంగ్రిలా హెూటల్‌లో రిషి సునాక్‌కు బస ఏర్పాట్లు చేశారు.

జో బైడెన్..

శుక్రవారం సాయంత్రం 6.55 గంటలకు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ ఢిల్లీ చేరుకుంటారు. ఆయనకు కేంద్ర సహాయ మంత్రి %ఎఖ% సింగ్ స్వాగతం పలుకుతారు. జో బైడెన్‌కు ఢిల్లీలోని ఐటీసీ మౌర్యలో బస ఏర్పాట్లు చేశారు. బైడెన్ భార్య జిల్ బైడెన్‌కు కరోనా పాజిటివ్ రావడంతో ఆయన జీ20 సమావేశాలకు హాజరవుతారా..? లేదా అనే అంశంపై సందిగ్ధం నెలకొంది. కానీ బైడెన్‌కు కరోనా నెగటివ్ రావడంతో ఆయన భారత్‌కు రానున్నారు.

జస్టిన్ ట్రూడో..

కెనడా ప్రధాన మంత్రి జస్టిన్ ట్రూడో రేపు సాయంత్రం 7 గంటలకు భారత్‌కు చేరుకుంటారు. కేంద్ర సహాయ మంత్రి రాజీవ్ చంద్రశేఖర్ ఆయనకు ఆహ్వానం పలుకుతారు. ట్రూడో ఢిల్లీలోని లలిత్ హెూటల్‌లో బస చేస్తారు. కెనడాలో ఈ మధ్య ఖలిస్థానీ ఉగ్రవాదం పెరిగిపోతున్న నేపథ్యంలో ఆయన భారత్‌కు రావడం ప్రధాన్యత సంతరించుకుంది.

జపాన్ ప్రధాని

జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా రేపు భారత్‌కు వస్తారు. మధ్యాహ్నం 2.15 గంటలకు పాలం ఎయిర్‌ఫోర్స్ స్టేషన్‌లో దిగుతారు. ఆయనకు కేంద్ర సహాయ మంత్రి అశ్విని కుమార్ చౌబే ఆహ్వానం పలుకుతారు.

కిషిదా భారత్‌కు రావడం ఇది రెండోసారి. ఈ ఏడాది మార్చిలో భారత్‌లో రెండు రోజుల పర్యటనకు వచ్చిన ఆయన.. ప్రధాని మోదీతో సమావేశమై భారత్-జపాన్ సంబంధాలను బలోపేతం చేయడంపై చర్చించారు.

# గోసంరక్షణ బాధ్యత భారతీయులందరిది

(మొదటి పేజి (తరువాయి)

.పూర్వపు రోజుల్లో ప్రతి రైతు ఇంట్లో గోవులు ఉండేవని, గతంలో ఒట్టిపోయిన గోవులను రైతులు గోశాలకు ఇస్తే, వాటిని సంరక్షించేవారని వివరించారు గతంలో తాను ఛైర్మన్ గా ఉన్నప్పుడు వందే గోమాతరం పేరుతో అంతర్జాతీయ సదస్సు నిర్వహించామని, ఇద్దరు నోబెల్ గ్రహీతలు కూడా ఇందులో పాల్గొని గో ఉత్పత్తులు మానవాళికి ఏ విధంగా ఉపయోగపడతాయనే విషయంపై చర్చించారని చెప్పారు. ఇలాంటి సదస్సులు మరిన్ని నిర్వహిస్తామన్నారు. ముందుగా టీటీడీ ఛైర్మన్ శ్రీ భూమన కరుణాకర్ రెడ్డికి కళాకారులు కోలాటాలు, పిల్లనగ్రోవులు, భజన బృందాలతో ఘనంగా స్వాగతం పలికారు. గజరాజులకు చెరకు, పండ్లు అందించిన అనంతరం శ్రీ వేణుగోపాల స్వామివారిని ఛైర్మన్ దర్శించుకున్నారు. అక్కడినుంచి గో మందిరానికి చేరుకుని, గోవు, దూడకు శాస్త్రబద్ధంగా పూజలు నిర్వహించి పూల దండలు వేసి, నూతన వస్త్రాలు సమర్పించారు. దాణా, మేత తినిపించి పాలు సేకరించారు. అనంతరం గోసంరక్షణశాలలో నిర్వహిస్తున్న శ్రీ వేంకటేశ్వర దివ్య మహా మంత్ర యజ్ఞం పూర్ణాహుతి కార్యక్రమంలో ఛైర్మన్ పాల్గొన్నారు. తరువాత శ్రీ వేంకటేశ్వరదివ్య మహామంత్ర లిఖిత జపం పుస్తకాలను స్థూపంలో సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్వీ గో సంరక్షణ కమిటీ సభ్యులు శ్రీ రామ్ సునీల్ రెడ్డి, సివిఎస్ఓ శ్రీ నరసింహ కిషోర్, గోశాల డైరెక్టర్ డాక్టర్ హరనాథ రెడ్డి, డిప్యూటీ ఈవో శ్రీమతి శాంతి పాల్గొన్నారు.

# పాలకుడు మంచివాడైతే ప్రకృతి కూడా కరుణిస్తుంది

(మొదటి పేజి (తరువాయి)

భాగంగా చేపట్టిన ప్యాకేజీ 27- కింద ఉన్న లక్ష్మి నర్సింహస్వామి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీం భూనిర్వాసిత లబ్దిదారులకు నష్టంపరిహారం అందజేశారు. మామడ మండలం కమల్ కోట్ కుగ్రుకు చెందిన సదర్మాట్ బ్యారేజీ నిర్వాసితులకు రూ. రూ. 3.28 కోట్లు విలువ చేసే చెక్కులను 10 మంది లబ్దిదారులకు అందజేశారు. మొత్తం 99 మంది నిర్వాసితులకు రూ. 6.85 కోట్ల విలువైన పరిహారం చెక్కులను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ?. సీఎం కేసీఆర్ పాలనలో దేశంలో ఎక్కడా లేనివిధంగా అనేక అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని అన్నారు. రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వ్యవసాయానికి 24 గంటల ఉచిత కరెంటు, రైతుబంధు, రైతు బీమా పథకాలను విజయవం తంగా అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. ప్రాజెక్ట్‌ల నిర్మాణంతో తెలంగాణ సస్యశ్యామలమైందని, సంవృద్ధిగా పంటలు పండుతున్నాయని తెలిపారు. అర్హులైన ప్రతి నిర్వాసితుడికి న్యాయం చేస్తామని, వారికి సాధ్యమైనంత త్వరగా పరిహారం అందేలా చూస్తామన్నారు.

# చంద్రబాబు మెడకు ఉచ్చు బిగుస్తోంది.. అరెస్టు కావడం ఖాయం..

(మొదటి పేజి (తరువాయి)

ఎంపీ మాట్లాడుతూ అవినీతి కుంభకోణంలో మెల్లగా చంద్రబాబు మెడకు ఉచ్చు బిగుసుకుంటోందని తప్పించుకునే దారిలేక పిచ్చిపిచ్చిగా మాట్లాడుతున్నారన్నారు. ఈ సందర్భంగా ఐటీ శాఖ ఇచ్చిన నోటీసులపై చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ వ్యవహారంలో పవన్‌కు ఏమైనా ముడుపులు అందాయా ఏమిటని ప్రశ్నించారు.ఐటీ శాఖ నోటీసులు పంపించడంతో చంద్రబాబు బాగోతం వెలుగులోకి వచ్చిందని చంద్రబాబు ఐటీ నోటీసులపై

సమాధానం చెప్పకుండా తేలుకుట్టిన దొంగలా తప్పించుకుని తిరుగుతున్నారన్నారు ఎంపీ నందిగం సురేష్. ఇప్పటికైనా ఆలస్యం కాలేదని చంద్రబాబు తన తప్పును ఒప్పుకుంటే మంచిదన్నారు.అవకాశం దొరికితే తెలుగువారి ఆత్మగౌరవం అంటూ లెక్చర్‌లు ఇచ్చే టీడీపీ అధినేత ఇప్పుడు దానిని ఎక్కడ దాచిపెట్టారో చెప్పాలన్నారు. బహుశా ఆయనకు తన భవిష్యత్తు కనిపించి ఉంటుందన్నారు. నారా లోకేష్ తన తండ్రికి ఐటీ శాఖ ఇచ్చిన నోటీసులపై స్పందించాలన్నారు. పరిపక్వత లేని రాజకీయం చేస్తూ రాష్ట్రంలో అల్లర్లు, గొడవలు సృష్టిస్తున్నారని విమర్శించారు. అసలు ఆయన చేసేది పాదయాత్ర అంటారా? అని ప్రశ్నించారు.

# ఎంబీబీఎస్ రెండో విడత ప్రవేశాల రిపోర్టింగ్

## - గడువు నేటి వరకు పొడింపు

వరంగల్,సెప్టెంబర్7 ఎంబీబీఎస్ రెండో విడత ప్రవేశాల రిపోర్టింగ్ గడువును శుక్రవారం సాయంత్ర వరకు పొడిగిస్తూ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ గురువారం ప్రకటన విడుదల చేసింది. రెండో విడుత ఎంబీబీఎస్ సీట్ల కేటాయింపు పూర్తయిన తర్వాత సెప్టెంబర్ 7ని రిపోర్టింగ్ గడువుగా మొదట నిర్ణయించారు. గురువారం వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి హరీశ్ రావును పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి రిపోర్టింగ్ గడువును పెంచాలని మెడికల్ కౌన్సిల్ కమిటీ(ఎంసీసీ) నిబంధనల ప్రకారం మూడో విడత కౌన్సెలింగ్ అవకాశాన్ని కల్పించాలని లేకపోతే తెలంగాణ విద్యార్థులకు నష్టం కలుగుతుందని వివరించారు.

స్పందించిన మంత్రి అభ్యర్థుల వినతిని పరిగణలోకి తీసుకొని రెండో విడుత అడ్మిషన్ తీసుకున్న విద్యార్థులకు అవకాశం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో పాటు కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఉపకులపతిని ఆదేశించారు. ఈమేరకు రెండో విడుత కౌన్సెలింగ్ సీటు సాధించిన విద్యార్థులకు రిపోర్టింగ్ గడువును సెప్టెంబర్ 8వ తేదీ శుక్రవారం సాయంత్రం వరకు పెంచుతూ సంబంధిత ధ్రువపత్రాలతో కేటాయింపు జరిపిన కళాశాలల్లో రిపోర్టు చేయాలని తెలియజే.. మూడో విడుత కౌన్సెలింగ్ పాల్గొనే అవకాశాన్ని కల్పిస్తామని గురువారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు.

# స్టేషన్ ఘన్‌పూర్‌లో గులాబీ జెండా ఎగరడం ఖాయం

## - ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

స్టేషన్ ఘన్‌పూర్ సెప్టెంబర్ 07 : తెలంగాణలో ఔర్ ఏక్ దక్కా, మూడోసారి కేసీఆర్ సీయం కావడం పక్కా అని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ స్టేషన్ ఘన్‌పూర్ నియోజకవర్గ అభ్యర్థి కడియం శ్రీహరి అన్నారు. గురువారం జనగామ జిల్లా స్టేషన్ ఆయన




విలేకరుల సమావేశంలో మాట్లాడారు. స్టేషన్ ఘన్‌పూర్ అభ్యర్థిగా తనకు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు .తొమ్మిదేళ్లుగా జరిగిన అభివృద్ధిని, సంక్షేమ పథకాలను అనుభవిస్తున్న తెలంగాణ ప్రజలు ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కేసీఆర్ మూడోసారి ముఖ్యమంత్రిని చేయడానికి కృతనిశ్చయంతో ఉన్నారని ఔర్ ఏక్ దక్కా.. మూడోసారి కేసీఆర్ సీఎం పక్కా అని పేర్కొన్నారు. దేశంలో బీజేపీ, కాంగ్రెస్ పాలిత రాష్ట్రాల్లో ఎక్కడైనా రైతులకు 24గంటల నాణ్యమైన ఉచిత కరెంటు, రైతుబంధు, దళితబంధు, బీసీబంధు, రైతుబీమా, నేతన్న బీమా, కేసీఆర్ కిట్, కల్యాణలక్ష్మి వంటి పథకాలతో పాటు రైతులను గిట్టుబాటు ధర అందించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు, ఆసరా పెన్షన్లు ఉన్నాయా అని ప్రశ్నించారు.ఇవన్నీ విజయవంతంగా అమలుచేస్తున్న రాష్ట్రం దేశంలో ఒక్క తెలంగాణనే అని పేర్కొన్నారు. 30 ఏళ్ల రాజకీయ జీవితంలో నియోజకవర్గ ప్రజలకు అండగా ఉన్నానని నియోజకవర్గ అభివృద్ధి, ప్రజల సంక్షేమమే తన ఎజండా అని, అభివృద్ధి చెందిన నియోజకవర్గాల సరసన ఈ స్టేషన్ నిలబెట్టడమే తన తపన అని కడియం అన్నారు. కేసీఆర్ నాయకత్వంలో, ఎమ్మెల్యే రాజయ్య, జిల్లా మంత్రులు, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్ సహకారం, ప్రజల ఆశీర్వాదంతో స్టేషన్ గడ్డపై బీఆర్ఎస్ జెండా ఎగరేస్తానని చెప్పారు. అనంతరం కడియం సమక్షంలో నియోజకవర్గం నుంచి సుమారు 100మంది బీఆర్ఎస్‌లో చేరగా వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. సమావేశంలో జనగామ జడ్పీ చైర్మన్, బీఆర్ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం

- కడెం ప్రాజెక్టు రెండు గేట్లు ఎత్తివేత

-పలు ప్రాజెక్టులకు జోరుగా వరదనీరు



హైదరాబాద్/నిజామాబాద్,సెప్టెంబర్7రాష్ట్రవ్యాప్తంగా వర్షాలు కురుస్తున్న కారణంగా ప్రాజెక్టులకు వరద నీరు చేరుతోంది. భారీ వర్షాలతో నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతున్నది. ఎగువ నుంచి ప్రాజెక్టులోకి 59,078 క్యూసెక్కుల నీరు వస్తున్నది. దీంతో అధికారులు 16 గేట్లు ఎత్తి 49,960 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. శ్రీరాంసాగర్
పూర్తిస్థాయి నీటి నిల్వ సామర్థ్యం 1091 అడుగులు కాగా, ప్రస్తుతం 1091 అడుగులకు చేరి గరిష్టాన్ని తాకింది. ఇక నిర్మల్ జిల్లాలోని కడెం జలాశయానికి క్రమంగా వరద ప్రవాహం పెరుగుతున్నది. ప్రాజెక్టులోకి 21,100 క్యూసెక్కుల వరద వస్తుండగా, అధికారులు 2 గేట్లు ఎత్తి 17,745 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కడెం ప్రాజెక్టు గరిష్ట నీటిమట్టం 700 అడుగులు. ఇప్పుడు 696.200 అడుగులకు చేరింది.నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)కు వరద పోటెత్తుతోంది. ప్రాజెక్టులోకి 60 వేల 265 క్యూసెక్కుల వరదనీరు వచ్చి చేరింది. దీంతో 21 వరద గేట్ల ద్వారా 70 వేల క్యూసెక్కుల నీటిని దిగువకు వదిలారు. నిజాంసాగర్ ప్రాజెక్టులోకి 48 వేల క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. ఆరు గేట్లు ఎత్తి మంజీరాలోకి అంతే నీటిని విడుదల చేస్తున్నారు. కడెం ప్రాజెక్టులోకి 39,716 క్యూసెక్కుల వరద వస్తుండడంతో.. రెండు గేట్లు ఎత్తి అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన లక్ష్మీ బ్యారేజీకి 3,07,590 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో చేరుతోంది. దీంతో బ్యారేజీ 85 గేట్లను ఎత్తి అంతే నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. సరస్వతీ బ్యారేజీకి 58,749 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో చేరుతోంది. దీంతో దిగువకు 1,21,749 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. నెల రోజుల విరామం తర్వాత శ్రీశైలానికి బుధవారం వరద ప్రవాహాలు నమోదయ్యాయి. ఆగస్టులో వర్షాలు పడకపోవడంతో ఎగువ నుంచి వరద నిలిచిపోయింది. ప్రస్తుతం శ్రీశైలం ప్రాజెక్టులోకి 16,748 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా.. ప్రాజెక్టు పూర్తిస్థాయి సామర్థ్యం 215.81 టీఎంసీలకు గాను 82.76 టీఎంసీలున్నాయి. ఇక ఆల్మట్టి ప్రాజెక్టుకు 784 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతోంది. నారాయణపూర్ వద్ద 21,667 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో నమోదవుతుండగా ప్రాజెక్టులో 29.80 టీఎంసీలున్నాయి. తుంగభద్ర వద్ద 1,191 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో నమోదవుతోంది. జూరాలకు ప్రస్తుతం 38,600 క్యూసెక్కుల ఇన్‌ఎ÷-లో వస్తుండగా విద్యుత్ కేంద్రంలో ఐదు యూనిట్ల ద్వారా ఉత్పత్తిని కొనసాగిస్తూ శ్రీశైలం వైపు 39,990 క్యూసెక్కులను విడుదల చేస్తున్నారు. జూరాల మొత్తం ఔట్‌ఫ్లో 40,676 క్యూసెక్కులుగా ఉంది.ఇక హైదరబాద్ జంట జలాశయాలైన ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్‌లకు ఎగువ ప్రాంతాల నుంచి భారీగా వరద చేరుతోంది. దీంతో రెండు జలాశయాల ఆరు చొప్పున 12 గేట్లను ఎత్తి 6,148 క్యూసెక్కుల వరదను మూసీలోకి వదులుతున్నారు. వానలతో అతలాకుతలమైన మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి మునిసిపాలిటీలోని మైసమ్మగూడలో పరిస్థితులు చక్కబడుతున్నాయి. వర్షపు నీరు హాస్టళ్లలోకి చేరిన విద్యార్థులు ఇబ్బంది పడిన విషయం విదితమే. దీంతో మునిసిపల్ అధికారులు, ప్రజాప్రతినిధులు మంగళవారం రాత్రి వరకు ఎక్స్‌కవేటర్లతో తాత్కాలిక కాలువలను తీసి వరద నీరు బయటకు వెళ్లేలా ఏర్పాటు చేశారు. మైసమ్మగూడలోని రోడ్లపై, హాస్టళ్ల పరిసరాలతో పాటు మల్లారెడ్డి యూనివర్సిటీలో నిలిచిన వర్షపు నీటిని తొలగించారు. ఇటు కోమటిచెరువు నుంచి మైసమ్మగూడ వైపు వర్షపు నీరు రాకుండా కాలువల ద్వారా స్థానికులు మళ్లించారు. ఈనేపథ్యంలోనే మైసమ్మగూడలో అక్రమ కట్టడాలపై కొరడా చేపట్టిన వారికి గుండ్లపోచంపల్లి కమిషనర్ నోటీసులు జారీ చేశారు.రాష్ట్రంలో గురు, శుక్రవారాల్లో చాలా చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలున్నాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. వాయవ్య బంగాళాఖాతంలో పరిసరాల్లో దక్షిణ ఒడిసా, ఉత్తరాంధ్ర, కోస్తా తీరాల్లో ఉన్న అల్పపీడన ప్రాంతం, బుధవారం బలహీనపడినట్లు తెలిపింది.

# జాబిల్లికిపై దూసుకెళ్లిన జపాన్ ‘స్లిమ్’.

## ల్యాండింగ్ ఎప్పుడంటే..?



టోక్యో: జాబిల్లి పై తొలిసారి అడుగుపెట్టాలన్న కలను సాకారం చేసుకునేందుకు జపాన్ కీలక ప్రయోగం చేపట్టింది. పలుమార్లు వాయిదా పడిన ఈ రాకెట్ ప్రయోగం గురువారం ఉదయం విజయవంతంగా నిర్దేశిత కక్ష్యలోకి చేరింది.నైరుతి జపాన్‌లోని తనెగాషిమా అంతరిక్ష కేంద్రం నుంచి ఎక్స్-రే టెలిస్కోప్, లూనార్ ల్యాండర్ ను తీసుకొని హెచ్-2ఏ రాకెట్ నింగిలోకి దూసుకెళ్లింది.జపార్ అంతరిక్ష పరిశోధనా సంస్థ ఈ ప్రయోగాన్ని లైవ్ స్ట్రీమింగ్ చేసింది. నింగిలోకి దూసుకెళ్లిన 13 నిమిషాల తర్వాత (ఎక్స్-రే ఇమేజింగ్ అండ్ స్పెక్ట్రోస్కోపి మిషన్) ఉపగ్రహాన్ని హెచ్-2ఏ రాకెట్ భూకక్ష్యలోకి విజయవంతంగా ప్రవేశపెట్టినట్లు జపాన్ అంతరిక్ష పరిశోధనా సంస్థ వెల్లడించింది. గెలాక్సీల మధ్య వేగం, ఇతర పరామితులను కనుగొనేందుకు ఈ ఉపగ్రహం ప్రయోగించారు. విశ్వ రహస్యాలను ఛేదించేందుకు, ఖగోళ వస్తువులు ఎలా ఏర్పడ్డాయో తెలుసుకునేందుకు ఈ సమాచారం ఉపయోగపడుతుందని జపాన్ చెబుతోంది.

ఇక ఇదే ప్రయోగంలో జాబిల్లి రహస్యాలను తెలుసుకునేందుకు స్లిమ్ (స్మార్ట్ ల్యాండర్ ఫర్ ఇన్వెస్టిగేటింగ్ మూన్) పేరుతో ఓ తేలికపాటి లూనార్ ల్యాండర్‌ను కూడా పంపించారు. ఈ ల్యాండర్.. మూడు - నాలుగు నెలల తర్వాత చంద్రుడి కక్ష్యలోకి ప్రవేశించనుంది. అంటే.. వచ్చే ఏడాది జనవరి-ఫిబ్రవరిలో ఈ స్లిమ్ ల్యాండర్ జాబిల్లిపై దిగనుందని స్పేస్ ఏజెన్సీ వెల్లడించింది.

జాబిల్లి, ఇతర గ్రహాలపైకి పంపించే భవిష్యత్తు ప్రయోగాల కోసం ‘పిన్‌పాయింట్ ల్యాండింగ్ టెక్నాలజీ’తో స్లిమ్‌ను అభివృద్ధి చేశారు. సాధారణంగా ల్యాండర్లు నిర్దేశించిన ప్రదేశానికి 10 కిలోమీటర్లు అటుఇటూగా దిగుతుంటాయి. కానీ, నిర్దేశిత ప్రాంతానికి కేవలం 100 మీటర్లు అటుఇటుగా ల్యాండ్ అయ్యేట్లు దీనిని డిజైన్ చేశారు.ఇటీవలే భారత్ చేపట్టిన చంద్రయాన్-3 విజయవంతంగా జాబిల్లిపై కాలుమోపిన విషయం తెలిసిందే. చంద్రుడిపై ఇప్పటి వరకు నాలుగు దేశాలే (అమెరికా, రష్యా, చైనా, భారత్) అడుగుపెట్టగా.. ఇప్పుడు అనేక దేశాలు చందమామ పైకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నాయి.

ఇస్రో అభినందనలు..

జాబిల్లిపైకి స్లిమ్ ల్యాండర్‌ను విజయవంతంగా ప్రయోగించడంపై జపాన్‌కు.. భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇస్రో (%×ూ=ూ%) అభినందనలు తెలిపింది. అంతర్జాతీయ అంతరిక్ష కమ్యూనిటీలో మరో దేశం విజయవంతంగా చంద్రుడిపై కాలుమోపాలని ఆకాంక్షించింది.

# 17న తుక్కుగూడ సభకు సోనియా..


- పరేడ్ గ్రౌండ్ సభకు అమిత్‌షా?



హైదరాబాద్: ఈసారి సెప్టెంబర్ 17వ తేదీ.. తెలంగాణ రాజకీయాలు జాతీయస్థాయిలో చర్చకు కేంద్ర బిందువు కానుంది. కాంగ్రెస్-బీజేపీలు పోటాపోటీ బహిరంగ సభలు నిర్వహించేందుకు సిద్ధమయ్యాయి.కాంగ్రెస్ తుక్కుగూడలో.. బీజేపీ సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో పెద్ద ఎత్తున జనంతో సభలు నిర్వహించాలని ప్రయత్నిస్తున్నాయి. తుక్కుగూడ సభకు కాంగ్రెస్ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ హాజరవుతారని పార్టీ ప్రకటించగా.. పరేడ్‌గ్రౌండ్‌లో విమోచన దినోత్సవ వేడుకలకు కిందటి ఏడాదిలాగే అమిత్ షా హాజరయ్యే అవకాశాలు ఎక్కువగా కనిపిస్తున్నాయి. ఈ నెల 17వ తేదీన కాంగ్రెస్ భారీ బహిరంగ సభ నిర్వహించాలని నిర్ణయించింది. పది లక్షల మంది ఈ సభకు హాజరు అవుతారని కాంగ్రెస్ పార్టీ ముందస్తుగానే ప్రకటించింది. తుక్కుగూడను అందుకు వేదికగా ఎంచుకుంది. ఆ తేదీ, అంతకు ముందు రోజు నగరంలో సీడబ్ల్యూసీ సమావేశాలు జరగబోతున్నాయి. పరేడ్ గ్రౌండ్‌లోనే తెలంగాణ విమోచన దినోత్సవం వేడుకలను కిందటి ఏడాది తరహాలోనే కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించాలని.. ఈ క్రమంలో భారీ బహిరంగ సభకు బీజేపీ ప్లాన్ చేస్తోంది. వీలైనంత ఎక్కువ జనసమీకరణ కోసం ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తోంది.

# కూకట్‌పల్లి అడ్డగుట్ట ప్రమాదం

: ఐదో అంతస్థు వరకే పర్మిషన్..- నిబంధనలకు విరుద్ధంగా పనులు



హైదరాబాద్: కూకట్‌పల్లి అడ్డగుట్టలో విషాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం ఘోర ప్రమాదం చోటు చేసుకుంది. నిర్మాణంలో ఉన్న ఓ భవనం గోడ కూలి..ఇద్దరు కార్మికులు మృతి చెందారు. అయితే యజమాని నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించడం వల్లే కార్మికుల ప్రాణాలు పోయినట్లు తెలుస్తోంది ఇప్పుడు.కేపీహెచ్‌బీ పీఎస్ పరిధిలో ఈ ఘటన జరిగింది. నిర్మాణంలో ఉన్న భవనంలో గోడతో పాటు సెంట్రింగ్ కర్రలు విరిగిపడ్డాయి. దీంతో.. భవనం 6వ అంతస్థు నుంచి కిందపడిపోయారు కార్మికులు. ఇద్దరు అక్కడికక్కడే మృతి చెందారు.పిట్టగోడ పనులు చేస్తుండగా.. ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. పిట్టగోడతో పాటు గోవా కరలు(పిరంగి ) విరిగి కిందపడ్డారు. మృతుల్ని ఒడిశాకు చెందిన సంతోష్, సోనియాచరణ్‌గా గుర్తించారు. గాయపడిన మరో ముగ్గురిని ఆస్పత్రికి తరలించారు.అయితే భవన నిర్మాణానికి అనుమతులు ఐదు అంతస్థుల వరకే ఉందని.. నిబంధనలకు విరుద్ధంగా ఆరో అంతస్థు నిర్మించి పనులు జరుపుతున్నట్లు జీహెచ్ఎంసీ ప్రకటించింది.

# బిజెపిలోకి చందూలాల్ తనయుడు

- త్వరలోనే పార్టీలో చేరేందుకు నిర్ణయం



ములుగు,సెప్టెంబర్7 బీఆర్ఎస్‌కు అసమ్మతి వెంటాడుతోంది. పలు జిల్లాల్లో నేతలు ఇతర పార్టీల వైపు చూస్తున్నరు. పలు జిల్లాల్లో టిక్కెట్లు దక్కవని తేలిపోయిన వారంతా బిజెపి, కాంగ్రెస్‌ల వైపు చూస్తున్నారు. ఈ క్రమంలో దివంగత మాజీ మంత్రి చందూలాల్ కుమారుడు, ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ డాక్టర్ అజ్మీరా ప్రహ్లాద్ కూడా బిజేపీలో చేరనున్నారు. ఇందుకు ఆయన ముహూర్తం కూడా ఖరారు చేసుకున్నారు. ఈనెల 12న ఆయన తీర్థం పుచ్చుకోనున్నారు. ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి జి.కిషన్‌రెడ్డి, చేరికల కమిటీ చైర్మన్ ఈటల రాజేందర్, ఎస్టీ నియోజకవర్గాల ఇన్‌చార్జి గరికపాటి మోహన్‌రావు సమక్షంలో కాషాయ కండువా కప్పుకోనున్నారు. 2018 ఎన్నికల్లో తన తండ్రి అయిన మాజీ మంత్రి అజ్మీరా చందూలాల్ ఓటమి తర్వాత ప్రహ్లాద్‌కు బీఆర్ఎస్ ప్రాధాన్యం తగ్గిస్తూ వచ్చింది. పార్టీ జిల్లా అధ్యక్షుడు, నియోజకవర్గ ఇన్‌చార్జి పదవులు కూడా ఇవ్వలేదు. దీంతో ఆయన తీవ్ర నిరాశకు గురయ్యారు. అయినప్పటికీ ఎమ్మెల్యే టిక్కెట్ తనకే వస్తుందని గంపెడాశలు పెట్టుకున్నారు. అనూహ్యంగా ఆదివాసీ మహిళ అయిన జడ్పీ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతిని బీఆర్ఎస్ ములుగు అభ్యర్థిగా ప్రకటించడంతో ప్రహ్లాద్ మనస్తాపానికి గురయ్యారు. వెంటనే తన రాజకీయ భవిష్యత్తుపై మద్దతుదారులతో చర్చించారు. మండలా ల వారీగా సమావేశాలు నిర్వహించారు. బలమైన లంబాడీ సామాజిక వర్గాన్ని బీఆర్ఎస్ విస్మరించిందని, అధినాయకత్వానికి ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి తప్పుడు సమాచారం ఇచ్చారని తీవ్ర ఆరోపణలు చేశారు. గడిచిన ఐదేళ్లలో జిల్లాను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోలేదని, అన్ని జిల్లాలకు ఇచ్చినట్టుగానే మెడికల్ కళాశాల, కలెక్టరేట్ భవనాలను మంజూరు చేశారని ధ్వజమెత్తారు. పనిలో పనిగా జిల్లా ఇన్‌చార్జి మంత్రి సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావుపైనా విమర్శలు చేశారు. ప్రహ్లాద్ బరిలో ఉంటే బీఆర్ఎస్ ఓటు బ్యాంకుకు గండిపడుతుందని ఊహించిన మంత్రులు ఆయనను బుజ్జగించే ప్రయత్నం చేసినా సఫలీకృతం కాలేదు. బీజేపీ నుంచి ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిత్వం కోసం పలువురు దరఖాస్తు చేసుకుంటున్నారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా జవహర్‌లాల్ తొలి దరఖాస్తును సమర్పించగా తాజాగా బుధవారం మహిళా మోర్చా రాష్ట్ర నాయకురాలు కృష్ణవేణి నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి తాటి కృష్ణ హైదరాబాద్‌లోని రాష్ట్ర కార్యాలయంలో దరఖాస్తు చేసుకున్నారు. వీరితోపాటు మరో ఐదుగురు కూడా ములుగు టిక్కెట్ కోసం క్యూకడుతున్నట్టు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో కొంతకాలంగా బీజేపీ రాష్ట్ర నాయకులతో టచ్‌లో ఉంటున్న ప్రహ్లాద్ ఆ పార్టీలో చేరేందుకు సిద్ధమయ్యారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలకు ప్రహ్లాద్ అయితేనే గట్టిపోటీ ఇవ్వగలమని రాష్ట్ర నాయకత్వం భావించారు. ఈ క్రమంలో ప్రహ్లాద్ చేరికకు అధిష్ఠానం నుంచి గ్రీన్ సిగ్నల్ లభించింది. ఈక్రమంలో ఈనెల 12న ములుగులో 20వేల మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారు. రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఈటల రాజేందర్, గరికపాటి మోహన్‌రావుతోపాటు రాష్ట్ర నాయకులు తరలిరానున్నారు. డయాబెటిక్ స్పెషలిస్టు అయిన డాక్టర్ ప్రహ్లాద్ హైదరాబాద్‌లో క్లినిక్ నిర్వహిస్తున్నారు. 2003 నుంచి ప్రత్యక్ష రాజకీయాల్లోకి వచ్చారు. అప్పటి నుంచి బీఆర్ఎస్‌లో కొనసాగుతున్నారు. తండ్రి మరణం తర్వాత ప్రజలతో మరింత మమేకమయ్యారు. బీఆర్ఎస్‌లో తనకు ప్రాధాన్యం తగ్గుతోందని భావించిన ఆయన అప్రమత్తమయ్యారు. కొంతకాలంగా నియోజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ పార్టీ కార్యకర్తలు, అభిమానులు, తండ్రితో కలిసి పనిచేసిన రాజకీయ సన్నిహితులతో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. తన రాజకీయ భవిష్యత్తుపై వారితో సమాలోచన చేస్తున్నారు. ఈ క్రమంలోనే వెంట ఉన్న కేడర్ ఆమోదంతో బీజేపీ తీర్థం పుచ్చుకోనున్నారు. బీజేపీతోనే తన రాజకీయ భవిష్యత్తు ఉంటుందని ప్రహ్లాద్ భావిస్తున్నారు.

# కథలు కంచికి..కెసిఆర్ ఫామ్ హౌజ్‌కి

## ట్విట్టర్ వేదికగా రేవంత్ వ్యాఖ్య



హైదరాబాద్,సెప్టెంబర్7 టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి ట్విటర్‌లో బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్‌ను విమర్శిస్తూ ఆసక్తికర ట్వీట్ చేశారు. వరి వేస్తే ఉరి అన్న కేసీఆర్.. 150 ఎకరాల్లో వేశారని ఎద్దేవా చేశారు. రైతులకు ఫ్రీ ఎరువులు అని.. వారిని గంటల తరబడి క్యూలో నిలబెట్టాడని రేవంత్ విమర్శించారు
. ‘అనగనగా ఒక కేసీఆర్.. వరి వేస్తే ఉరన్నాడు. ఆయనే 150 ఎకరాలల్లో వేశాడు. 24 గంటల కరెంట్ అన్నాడు. లాగ్ బుక్ చూస్తే పట్టుమని పది గంటలు లేదు. రైతులకు ఎరువులు ఫ్రీ అన్నాడు.. గంటల తరబడి క్యూల నిలబెట్టాడు. ‘కథలు‘ కంచికి - కేసీఆర్ ఫాం హౌస్ కి‘ అని రేవంత్ పేర్కొన్నారు.

# తెలంగాణలో మరో మూడ్రోజులు వర్షాలు

హైదరాబాద్,సెప్టెంబర్7 తెలంగాణలో మూడు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉపరితల ఆవర్తనం గురువారం ఇంటీరియర్ ఒడిస్సాలోని మధ్య భాగాలు, పరిసరాళ్లలోని చత్తీస్‌ఘడ్ వద్ద కేంద్రీకృతమైంది. సగటు సముద్ర మట్టం నుంచి 7.6 కిలో మీటర్ల వరకూ వ్యాపించి ఎత్తుకి వెళ్లే కొలది నైరుతి దిశ వైపుకి వాలి ఉందని
వాతావరణ శాఖ వెల్లడించింది. ఈ క్రమంలోనే రాష్ట్రంలో ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణశాఖ తెలిపింది. గాలి వేగం గంటకు 30 నుంచి 40 కిలో మీటర్లు ఉండవచ్చని తెలిపింది. ముఖ్యంగా నేడు రాష్ట్రంలో అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# చిన్నారిని ఢీకొన్న బస్సు

నిజామాబాద్,సెప్టెంబర్7 నిజామాబాద్ జిల్లాలో దారుణం జరిగింది. బస్సు ఢీకొన్న ప్రమాదంలో బాలిక మృతి చెందింది. కేంద్రంలోని నాగారాం ప్రాంతంలో స్కూల్ బస్సు ఢీకొని చిన్నారి మృతి చెందింది. గాయత్రి నగర్‌లోని చైతన్య స్కూల్లో చిన్నారి హయతి పి పి 1 చదువుతోంది. గురువారం ఉదయం నడుచుకుంటూ ఇంటికి వెళుతున్న చిన్నారిని స్కూల్ బస్సు ఢీకొట్టింది. దీంతో తీవ్రంగా గాయపడని హయతి అక్కడికక్కడే మృతి చెందింది. చిన్నారి మృతి విషయం తెలిసిన కుటుంబసభ్యులు కన్నీరుమున్నీరుగా విలపించారు. తమకు న్యాయం చేయాలంటూ స్కూల్ ముందు చిన్నారి కుటుంబ సభ్యులు ఆందోళనకు దిగారు. విషయం తెలిసిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సిసి ఫుటేజ్ ఆధారంగా పోలీసులు విచారణ చేస్తున్నారు.

# దూసుకుపోతున్న ఆదిత్య

- సెల్ఫీ తీసుకుని ఫోటోల చేరవేత

బెంగళూరు,సెప్టెంబర్7: ఆదిత్య ఎల్1 మిషన్ లక్ష్యం దిశగా దూసుకెళ్తోంది.
సూర్యుడి రహ్యస్యాలు చేధించేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఇటీవల రోదసిలోకి ఆదిత్యను పంపించిన సంగతి తెలిసిందే. భూమి నుంచి 15 లక్షల కిలోమీటర్ల దూరంలో ఉన్న లాగ్రాంజ్ పాయింట్ దిశగా అది పయనిస్తోంది. అయితే అందుకు దాదాపు 4 నెలల సుదీర్ఘ ప్రయాణం చేయాల్సి ఉంటుంది. ప్రయోగించిన తొలి 16 రోజులు భూకక్ష్యల్లోనే చక్కర్లు కొట్టనుంది. ప్రస్తుతం భూకక్ష్యలోనే తిరుగుతున్న ఆదిత్య ఎల్1 అద్భుతమైన ఫొటోలను తీసింది. ఆదిత్య ఎల్1 మిషన్ ఒక అదిరిపోయే సెల్ఫీ తీసుకుంది. ఇందులో ఎల్1 మిషన్ కనిపించింది. ఇక మరో అత్యద్భుతమైన ఖగోళ దృశ్యాన్ని ఆదిత్య ఎల్1 మిషన్ బంధించింది. ఇందులో ఒకే ఫొటోలో భూమి, చంద్రుడు కూడా ఉండడం విశేషం. సెప్టెంబర్ 4న భూమి, చంద్రుడు ఒకే కక్ష్యలో ఉన్న సమయంలో ఈ ఫొటో తీసింది. దీంతో ఒకే ఫ్రేమ్‌లో ఈ రెండూ కనిపిం చాయి. ఈ ఫొటో ఖగోళ ఔత్సహికులతోపాటు అందరినీ విశేషంగా ఆకట్టుకుంటోంది. ఆదిత్య-ఎల్1 మిషన్: చూస్తోంది!. సూర్యుడు-భూమి ఎల్1 పాయింట్ లక్ష్యంగా దూసుకెళ్తున్న ఆదిత్య ఎల్1 ఒక సెల్ఫీ తీసుకుంది. భూమి, చంద్రుడి చిత్రాలు కూడా తీసింది‘ అంటూ ఇస్రో ఒక వీడియోను షేర్ చేసింది.
కాగా ఆదిత్య ఎల్1 మిషన్ శాటిలైట్‌లో మొత్తం 7 పేలోడ్స్ ఉన్నాయి. ఇవి సూర్యుడి పొరలైన ఫొటోస్పియర్, క్రోమోస్పియర్‌తో పాటు వెలుపల ఉండే కరోనాని అధ్యయనం చేస్తాయి. సౌర జ్వాలలు, సౌర రేణువులతో పాటు అక్కడి వాతావరణం గురించి ఇవి శోధించనున్నాయి.

# సాగర్ ఆయకట్టులో ఆరుతడి పంటలే వేయాలి

- రైతులకు మంత్రి అంబటి సూచన



గుంటూరు,సెప్టెంబర్7 నాగార్జున సాగర్ ఆయకట్టు రైతులు వరి పంట వేయొద్దని..కేవలం ఆరు తడి పంటలు మాత్రమే వేసుకోవాలని మంత్రి అంబటి రాంబాబు సూచించారు. గురువారం గుంటూరు కలెక్టర్ ఆఫీస్ లో జిల్లా సాగు నీటి సలహా మండల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రి అంబటి రాంబాబు, ఎమ్మెల్సీ ఏసురత్నం, ఎమ్మెల్యే ఆళ్ళ రామకఅష్ణ రెడ్డి, పలువురు జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి అంబటి రాంబాబు మీడియాతో మాట్లాడారు. రైతులు కేవలం ఆరు తడి పంటలు మాత్రమే వేసుకోవాలన్నారు. ఈ యేడాది వర్షాభావం కారణంతో నీటి కొరత ఉందన్నారు. వారాబంది అమలు చేస్తామన్నారు. గతంలో ఎన్నడూ లేనంతగా తక్కువ వర్షం కురిసిందని, రైతులు అర్థం చేసుకొని నీటిని పొదుపు గా వాడుకోవాలని సూచించారు. ప్రతి నీటి చుక్క ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# అత్తాపూర్ లో 'కంట్రీ చికెన్ కో' అవుట్ లెట్ ప్రారంభం

## నాటు కోడి ఆరోగ్యకరం- భారతదేశంలో అత్యంత ప్రీమియం కంట్రీ చికెన్ మంత్రి హరీష్ రావు




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 7నాటు కోడి ఆరోగ్యకరమని,రుచిలో నాటు కోడికి మించినది లేదని రాష్ట్ర ఆరోగ్య, వైద్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి టి. హరీష్ రావు అన్నారు. గురువారం అత్తాపూర్ లో కంట్రీ చికెన్ బ్రాండ్ 'కంట్రీ చికెన్ కో' ఐదో అవుట్లెట్ ను స్థానిక ఎమ్మెల్యేటి.ప్రకాష్ గౌడ్ తో కలిసి మంత్రి టి. హరీష్ రావు ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ...ఈ కంట్రీ చికెన్ బ్రాండ్ మరింతగా విస్తరించాలని అభిలషించారు.రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..నాటు కోడి పట్టణాల్లో దొరకడం కష్టమైపోతున్న తరుణంలో అవుట్లెట్లను ప్రారంభించడం సంతోషించే విషయమన్నారు.నాటు కోడి మాంసం రుచే వేరన్నారు.ఈ సందర్భంగా కంట్రీ చికెన్ ఫౌండర్, సీఈవో జీ సాయికేష్ గౌడ్ మాట్లాడుతూ... ఒకటిన్నర సంవత్సరాల పాటు సాగిన విశేషమైన ప్రయాణంలో 'కంట్రీ చికెన్ కో' హైదరాబాద్ లో ఓ సంచలనం అన్నారు. ఈ బ్రాండ్ అత్తాపూర్ తో పాటు చందానగర్, సైనిక్పురిలో మరో రెండు కొత్త స్టోర్లను ప్రారంభించడం జరిగిందని తెలిపారు.నాటుకోడి, ఆరోగ్య స్పృహ కలిగిన ఔత్సాహికులను ఆనందపరిచేందుకు సిద్ధమవుతోందని వివరించారు. ప్రామాణికత, నాణ్యత, పరిశుభ్రత సమస్యలతో ఇబ్బంది పడుతున్న అనేక స్థానిక దుకాణాల మాదిరిగా కాకుండా, కంట్రీ చికెన్ కో తన కస్టమర్లకు తాజా, అత్యధిక నాణ్యత గల మాంసాన్ని స్థిరంగా పంపిణీ చేస్తోందన్నారు.

ప్రామాణికమైన నాటు కోడి (దేశీ చికెన్), ఇతర ఉత్పత్తులను విక్రయించనున్నట్లు తెలిపారు.వీటిని గ్రామ పెరట్లలో, ఫ్రీ రేంజ్ ఫారమ్లలో పెంచుతారన్నారు. స్టెరాయిడ్, యాంటీబయాటిక్ రహితంగా ఉంటాయన్నారు. మూడు కేటగిరీల్లో చికెన్ కలదన్నారు. అవి గ్రామాల్లోని కోళ్లు, ఫ్రీ రేంజ్ కోళ్లు, కొత్తగా ప్రారంభించిన న్యూట్రిసాఫ్ట్ చికెన్ అన్నారు. ఇది సాధారణ చికెన్కి ఆరోగ్యకరమైన ప్రత్యామ్నాయమన్నారు. ఎప్పుడూ తాజా చికెన్ అందిచాలనేది మా ఉద్దేశమని తెలిపారు.ఒక కిలో లైవ్ బర్డ్ కేవలం రూ.179 సరసమైన ధరతో.. ఆరోగ్యకరమైన ఆహారాన్ని అందరికీ అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ముందుకు వెళు_న్నామన్నారు. ఈ కార్యక్రమంలో కో-ఫౌండర్ సీవోవో మహ్మద్ సమీ ఉద్దీన్

కంట్రీ చికెన్ కో సీఎస్వో అభిషేక్ పటావర్ తదితరులు పాల్గొన్నారు.

# శివరాంపల్లిలో స్క్రాప్ గోదాంలో అగ్నిప్రమాదం

### - భారీ ఆస్తి నష్టం



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 7ప్రమాద వశాత్తు స్క్రాప్ గోదాంలో అగ్ని ప్రమాదం జరిగిన సంఘటన రాజేంద్రనగర్ శివరాంపల్లి పరిధిలోని 288 పిల్లర్ నంబర్ సమీపంలో చోటుచేసుకుంది. వివరాలు...పిల్లర్ నెంబర్ 288 సమీపంలో ట్యూబ్స్ పరికరాలు తయారు చేసే ఓ కంపెనీ గోదాంలో అగ్ని ప్రమాదం సంభవించి భారీగా మంటలు చెలరేగాయి. స్థానిక ప్రజలు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అగ్నిమాపక సిబ్బంది ఘటనా స్థలానికి చేరుకొని ఫైరింజలతో మంటలను అదుపులోకి తీసుకురావడానికి శ్రమించారు.మంటలు భారీగా చెలరేగడంతో రేకులు,గోదాం గోడలు ధ్వంసం అయ్యాయి.దీంతో జెసిబిలను తీసుకొచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకొచ్చారు.మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఫైర్ సిబ్బంది నానా కష్టాలు పడాల్సి వచ్చింది.షార్ట్ సర్క్యూట్ తోనే అగ్నిప్రమాదం జరిగి ఉంటుందని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు.ఈ అగ్ని ప్రమాదంలో భారీ ఎత్తున ఆస్తి నష్టం జరిగిందని భావిస్తున్నారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# తీర్చిదిద్దే గురువులే మనకు మార్గదర్శకులు

### ఉత్తమ ఉపాధ్యాయులకు సన్మానం



కొత్తకోట, సెప్టెంబర్ 7కొత్తకోట మండలంలో ఉపాధ్యాయులుగా పని చేస్తూ ఉత్తమ సేవలు అందించిన ఉపాధా యులకు ఉత్తమ ఉపాధ్యా యులుగా అవార్డులు లభించాయి. లిసమాజంలో మంచి నడవడికను నేర్పేది గురువేనని గొప్ప పాత్ర గురువులే మార్గదర్శకులని ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్రస్థాయిలో, జిల్లాస్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులైన కొత్తకోట పట్టణ వాసులు మునీంద్రమ్మ, అమృత రాజ్ దంపతులకు ఉత్తమ ఉపాధ్యాయులుగా అవార్డు రావడంతో వారిని గురువారం వారి స్వగృహంలో కొత్తకోట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారిని శాలువ తో సత్కరించి సన్మానించారు

కాంగ్రెస్ పార్టీ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి ఎన్.జె బోయోజ్ మాట్లాడుతూ...సమాజంలో గురువుల పాత్ర ఎంతో కీలకమైంది కావున విద్యార్థులు విద్యను సద్వినియోగం చేసుకొని ఉన్నంతంగా ఎదిగి జీవితంలో ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు.

సభ్యత సంస్కారం నేర్పేది ఉపాధ్యాయులేనని వారు చెప్పే సూచనలు, సలహాలు పాటించి కొత్త విజ్ఞానాన్ని, పురోగతిని పెంపొందించే విధంగా విద్యార్థులను తీర్చిదిద్దేది ఉపాధ్యాయులే కాబట్టి కొత్త తరాన్ని తయారు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ఎండి సలీం ఖాన్, మండల కాంగ్రెస్ పార్టీ ప్రచార కార్యదర్శి పి మోహన్ రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పి రవీందర్ రెడ్డి, మండల మైనార్టీ నాయకుడు ఎండి ముజీబ్, మండల బీసీ సెల్ అధ్యక్షుడు సంద వెంకటేష్, మండల ఎస్సీ సెల్ నాయకులు క్రాంతి కుమార్ జె కె రాజు తదితరులు పాల్గొన్నారు.

# అత్తాపూర్ ఇస్కాన్ టెంపుల్ లో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 7 రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని అత్తాపూర్ ఇస్కాన్ ఆలయంలో శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీకృష్ణుని దర్శించుకోవడానికి భారీగా భక్తుల తరలివచ్చారు.ఉదయం నుండి ఇప్పటివరకు దాదాపుగా 40 వేల మంది పైగా భక్తులు దర్శించుకున్నారని ఉదయం నుండి కూడా దాదాపుగా నాలుగు కిలోమీటర్ల వరకు ఉందని ఇస్కాన్ టెంపుల్ మేనేజర్ సచ్చిదాన తెలిపారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని సౌకర్యాలు నిర్వహించామని దాదాపు ఈరోజు రాత్రి 12 గంటల వరకు పూజలు నిర్వహిస్తామని చివరిగా రాత్రి ఆరతి ఉంటుందని భక్తులంతా వచ్చి దర్శించుకుంటున్నందుకు కృష్ణాష్టమి వేడుకలు కూడా ఎప్పుడు లేని విధంగా ఘనంగా నిర్వహిస్తున్నారు.

చిన్నపిల్లలను కృష్ణుడు వేషంలో వచ్చి కృష్ణుని దర్శించుకుంటున్న భక్తులంతా మందిర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున సందడి మొదలైందని రానున్న రోజుల్లో ఇస్కాన్ టెంపుల్ కి భారీగా భక్తులు కూడా తరలివచ్చే అవకాశం ఉందని ఇస్కాన్ టెంపుల్ మేనేజర్ తెలిపారు.

భారీ పోలీసు బంధ బస్సు కూడా ఉండడంతో ప్రశాంతంగా భక్తులంతా వచ్చి దర్శనం చేసుకుని ప్రసాదం తీసుకొని వెళ్తున్నారని తెలిపారు.

# ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు



రాజేంద్రనగర్,సెప్టెంబర్ 7

శ్రీ కృష్ణ జన్మాష్టమిని పురస్కరించుకొని రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని వివిధ కాలనీలలో చిన్నారులు రాధకృష్ణుని వేషాధరణతో అలరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలను గోపిక,కృష్ణులుగా అలకంరించి స్థానిక దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు.హైదర్ గూడ బస్తికి చెందిన చిన్నారులు సాయి దక్షిత్, వన్ వీత్ లు శ్రీకృషుడి వేషధారణలో ఆకట్టుకుంటున్నారు.ఆయా బస్తీలలో కన్నయ్యకు అత్యంత ప్రీతిపాత్రమైన ఉట్టికొట్టే కార్యక్రమంలో పిల్లాపెద్దా తేడా లేకుండా అందరూ ఉత్సాహంగా పాల్గొన్నారు.

# శీ వెంకటేశ్వర స్వామి ఆలయ ఆవరణలో కృష్ణాష్టమి వేడుకలు



రాజేంద్రనగర్, సెప్టెంబర్ 7 (నమస్తే ఉదయం) రాజేంద్రనగర్ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రాంగణంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. ప్రతీ సం మాదిరిగా శ్రీ కృష్ణ జన్మ ష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి వై శ్రీధర్ హిందూ సంస్కృతి సాంప్రదాయాలు ప్రపంచంలోనే ఎంతో గొప్పవన్నారు. మన పండుగలను భావితరాలకు తెలియజేసే విధంగా జరుపుకోవాలని అవసరం ఈ కార్యక్రమంలో బిజెపి డివిజన్ అధ్యక్షుడు జీ బాబురావు ,ధీరజ్ యాదవ్ ,శివ యాదవ్, భాస్కర్ యాదవ్, నర్సింహ స్వామి, వై గోపాల్ ,దళిత మోర్చా డివిజన్ ప్రధాన కార్యదర్శి ఇ. వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# కొత్తకోట పట్టణ సమగ్ర అభివృద్ధి చేస్తాం

### - ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి

### -నాలుగు కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శ్రీకారం



కొత్తకోట, సెప్టెంబర్ 7 కొత్తకోట మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధి చేపట్టి ప్రజలకు సంపూర్ణ మౌలిక సదుపాయాలు కల్పిస్తామని దేవరకద్ర శాసనసభ్యులు ఆల వెంకటేశ్వర్ రెడ్డి అన్నారు.

గురువారంకొత్తకోట మున్సిపల్ పరిధిలోని అన్ని వార్డులలో మూడు కోట్ల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణం , ఒక కోటి రూపాయలతో డ్రైనేజీ పనులకు దేవరకద్ర ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి శ్రీకారం చుట్టారు. వివిధ అభివృద్ధి పనులకు విచ్చేసిన ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డిని కార్యకర్తలు బైక్ ర్యాలీతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ...మంత్రి కేటీఆర్ సహకారం తో కొత్తకోట మున్సిపాలిటీ కి ప్రత్యేక నిధులు మంజూరు చేసుకొని అభివృద్ధి చేస్తున్నామన్నారు. పట్టణ ప్రగతి కార్యక్రమం ద్వారా కొత్తకోట లో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. రానున్న కాలంలో మరింత అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళ్తామన్నారు. కొత్తకోటలో 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు కి మంత్రి హరీష్ రావు చేతులమీదుగా త్వరలో శంకుస్థాపన చేయనున్నట్లు ఎమ్మెల్యే వెంకటేశ్వర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పొగాకు సుకేషిని విశ్వేశ్వర్, ఎంపీపీ గుంత మౌనిక మల్లేష్, మదనాపురం వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బాల నారాయణ, సీనియర్ నాయకులు మూలమల్ల భీమ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# మైదా వంటకాలు ఆరోగ్యానికి హానికరం

### - వ్యాయామం తప్పకుండా చేయాలి

### -మాంసాహారం తగ్గించాలి




రాజేంద్రనగర్, సెప్టెంబర్ 8 వ్యాయామం, ఆహారపు అలవాట్లలో తీసుకునే జాగ్రత్తల వల్ల గుండె వ్యాధుల నివారణకు దోహదపడుతుందని ప్రముఖ గుండె వైద్య నిపుణులు డాక్టర్ మహమ్మద్ వాసిఫ్ ఆజం అన్నారు. గురువారం హైదర్గూడ లోని జర్మన్ టెన్ హాస్పిటల్లో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ... నేటి మానవ యాంత్రిక జీవితంలో మానసిక ఒత్తిడి వల్ల గుండె సంబంధ వ్యాధులు వస్తున్నాయని వాటిని నివారించడానికి ప్రశాంతత ఎంతో అవసరం అన్నారు. మనము రోజు తినే ఆహారపు అలవాట్లలో మార్పులు అవసరమన్నారు. షుగర్, మైదా పదార్థాలు పూర్తిగా మానేస్తే బాగుంటుందన్నారు.

# మెట్ల మార్గంలో బోనులో చిక్కిన మరో చిరుత

## రెండు నెలల వ్యవధిలో ఐదు చిరుతల పట్టివేత – ఆపరేషన్ చిరుత కొనసాగుతుందన్న భూమన

తిరుమల,సెప్టెంబర్7: శ్రీవారి మెట్ల మార్గంలో మరో చిరుత బోనుకు చిక్కింది. అలిపిరి నడకమార్గంలో నరసింహస్వామి ఆలయం 7వ మైలు మధ్య ప్రాంతంలో బోనులో చిరుత చిక్కినట్లు అటవీశాఖ అధికారులు తెలిపారు. సమాచారం అందుకున్న వెంటనే టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి అక్కడికి చేరుకుని పరిశీలించారు. తిరుమల మెట్ల మార్గంలో ఆపరేషన్ చిరుత కొనసాగుతోందని తెలిపారు. రాత్రి పన్నెండు ఒంటి గంట మధ్య ప్రాంతంలో అటవీ శాఖ అధికారులు ఏర్పాటు చేసిన బోనులో మరో చిరుత చిక్కినట్లు చెప్పుకొచ్చారు.

రెండు నెలల కాలంలో మొత్తం ఐదు చిరుతలను అధికారులు పట్టుకున్నామని.. భక్తుల క్షేమం, భద్రత, సౌలభ్యం కల్పించడానికి టీటీడీ పటిష్టమైన చర్యలు చేపడు తున్నట్లు టీటీడీ ఛైర్మన్ వెల్లడించారు. అటవీశాఖ అధికారుల సహకారంతో వారి నిరంతర పర్యవేక్షణలో
అలుపెరగకుండా ఆపరేషన్ చిరుత కొనసాగుతుందని అన్నారు. గుంపులు గుంపులుగా ప్రయాణించమని భక్తులకి నిరంతరం విజ్ఞప్తి చేయడంతోపాటుగా వారి వెంట భద్రత సిబ్బందిని పంపుతున్నామని ఆయన చెప్పారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా టీటీడీ ఈవో ధర్మారెడ్డి నేతృత్వంలో నిరంతర కృషి జరుగుతోందన్నారు. ఈ క్రమంలోనే రెండు నెలల్లో ఐదు చిరుతలను పట్టుకున్నట్లు చెప్పారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి చిన్న పిల్లలను, వారి తల్లిదండ్రులను నడక మార్గం గుండా అనుమతించడం లేదన్నారు. నిన్నటి నుంచి అలిపిరి నడక మార్గంలో ఊత కర్రలను ఇస్తున్నామని వెల్లడించారు. కర్రలపై ఇష్టం వచ్చినట్లుగా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారని, కర్రలు ఇచ్చి మా పని అయిపోయిందని తాము ఎప్పుడు అనుకోవడం లేదని చెప్పుకొచ్చారు.

కేవలం భక్తులకు ఆత్మస్థైర్యం అందించేందుకే కర్రలు అందిస్తున్నామన్నారు. 200 మంది అటవీశాఖ సిబ్బంది నిరంతరాయంగా శ్రమిస్తున్నారని, యాత్రికుల విషయంలో వెనక్కు తగ్గే ప్రసక్తే లేదని, విమర్శలకు, బూతులకు జడిసి భద్రతా కార్యక్రమాలను ఆపేది లేదంటూ టీటీడీ ఛైర్మన్ భూమన కరుణాకర్ రెడ్డి తెలియజేశారు. తాజాగా చిక్కిన చిరుతను క్వారంటైన్ కు తరలిస్తున్నట్లు తిరుపతి వైల్డ్ లైఫ్ డిఎఫ్ఓ సతీష్ రెడ్డి తెలిపారు.

దాడి చేసిన చిరుతను గుర్తించేందుకు శాంపుల్స్ ని పంపించినట్లు చెప్పారు. నివేదిక వచ్చిన తర్వాత ఏ చిరుత దాడి చేసిందో నిర్ధారణకు వస్తుందన్నారు. నడకదారికి నలువైపులా వన్యమృగాల సంచారం లేకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు తెలిపారు. రెండు నడకమార్గాల్లో నిరంతరాయంగా అటవీ శాఖ అధికారుల పర్యవేక్షణ కొనసాగిస్తున్నట్లు సతీష్ రెడ్డి తెలిపారు. జూన్ 4న మొదటి చిరుతను టీటీడీ అధికారులు, అటవీశాఖ సిబ్బంది కలిసి బంధించారు. ఇకపై అంతా ప్రశాంతమే అనుకున్నారంతా కానీ ఆగస్టుల అసలు కథ మొదలైంది. చిరుతలో వైల్డ్ యాంగిల్‌ను ప్రపంచం చూసింది. చిన్నారి తినేసిన చిరుత వచ్చే మార్గాలను అన్వేషించారు అధికారులు. అది తిరిగే మార్గాల్లో ప్రత్యేక ట్రాప్‌లు ఏర్పాటు చేశారు కెమెరాలు ఫిట్ చేశారు. ఇలా అష్టదిగ్బంధం చేసిన తర్వాత మరో చిరుత బోనులో పడింది.

ఆగష్టు 14 రెండో చిరుత అధికారుల ట్రాప్‌కు చిక్కింది. అక్కడకు మూడు రోజుల తర్వాత మూడో చిరుతను ఆగష్టు 17న పట్టుకున్నారు. ఇక చిరుతలు లేవేమో అనుకున్నారు కానీ భక్తుల్లో ఎక్కడో చోట భయం కలిగింది.
కొందరు సీనియర్ అధికారులు మాత్రం ఇంకా చిరుతలు ఉండనే ఉన్నాయంటూ చెప్పుకొచ్చారు. వారి అనుమానమే నిజమైంది. మరోసారి చిరుత జాడను పసిగట్టారు అధికారులు. దీంతో మరోసారి ట్రాప్ ఏర్పాటు చేశారు. అనుకున్నట్టుగానే ఎర కోసం వచ్చిన చిరుత ఆగష్టు 28న బోనులో చిక్కింది. అంతా ఊపిరి పీల్చుకున్న టైంలో వారం రోజుల తర్వాత ఇవాళ సెప్టెంబర్ 6వ మరో చిరుత చిక్కింది. ఇది ఇక్కడితో ఆగుతుందా ఇంకా ఉన్నాయా అన్న అనుమానం భక్తుల్లో పోవడం లేదు.

# చంద్రబాబు పర్యటనను అడ్డుకుంటాం

– ఎంపి గోరంట్ల మాధవ్ గృహనిర్బంధం



జిల్లా పోలీసుల అప్రమత్తం

అనంతపురం,సెప్టెంబర్ గుంతకల్లులో చంద్రబాబు సభను అడ్డుకుంటానని ప్రకటించిన ఎంపీ గోరంట్ల మాధవ్ ను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. అనంతపురంలో ఉన్న గోరంట్ల మాధవ్ ఇంట్లో నుంచి ఆయనను బయటకు రాకుండా పోలసులు అడ్డుకున్నారు. చంద్రబాబును అడ్డుకునేందుకు వెళ్లకూడదని పోలీసుల ఆంక్షలు విధించారు. దీంతో గోరంట్ల మాధవ్ తన అనుచరులతో కలసి ఇంటి వద్దనే నిరసన తెలిపారు. చంద్రబాబు దిష్టిబొమ్మ,ఫ్లెక్లీలతో నిరసన ప్రదర్శన నిర్వహించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఉద్దేశించి చంద్రబాబు అనుచిత వ్యాఖ్యలు చేశారని గోరంట్ల మాధవ్ విమర్శఇంచారు. చంద్రబాబు సీఎం జగన్ తో పాటు వైఎస్ విజయమ్మను కించపరిచారని ఆరోపించారు. చంద్రబాబును మహిళా లోకం క్షమించదు. ముక్కు నేలకు రాసి చంద్రబాబు.. వెంటనే క్షమాపణ చెప్పాలి. లేదంటే చంద్రబాబు పర్యటనను అడ్డుకుని తీరతామని అని హెచ్చరించారు . అనుచిత వ్యాఖ్యలపై చంద్రబాబు ను నిలదీస్తానని, అందుకోసం ఆయన శిబిరం వద్దకు వెళ్తానని ఎంపీ గోరంట్ల తెలిపారు. బుధవారం అనంతపురం జిల్లా రాయదుర్గం బహిరంగ సభలో ప్రభుత్వాన్ని విమర్శించిన చంద్రబాబు జగన్ పుట్టుకపై
వ్యాఖ్యలు చేశారని.... చంద్రబాబు క్షమాపణలు చెప్పాలని వైఎస్ఆర్‌సీపీ డిమాండ్ చేస్తోంది. ఇటవలి కాలంలో చంద్రబాబు లోకేష్ పర్యటనల్లో ఉద్రిక్తలు ఏర్పడుతున్నాయి. చంద్రబాబు అంగళ్లు పర్యటన సందర్భంగా వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు నిరసన తెలిపిన సమయంలో ఏర్పడిన ఘటనలు ఉద్రిక్తతకు దారి తీశాయి. తర్వాత పుంగనూరులోనూ అదే పరిస్థితి ఏర్పడింది. అనంతర పరిణామాల్లో చంద్రబాబుపై హత్యాయత్నం కేసు కూడా నమోదయింది. ఉద్దేశపూర్వకంగానే పోలీసులు... వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తల నిరసనలకు అనుమతి ఇస్తున్నారని తద్వారా ఘర్షణలు చోటు చేసుకునే పరిస్థితి కల్పిస్తున్నారని టీడీపీ నేతలు ఆరోపమలు గుప్పిస్తున్నారు. అదే సమయంలో లోకేష్ పాదయాత్రోలనూ వివాదం ఏర్పడింది. భీమవరం నియోజకవర్గంలో జరిగిన రాళ్లదాడి ఘటనలో హత్యాయత్నం కేసులు పెట్టి యాభై మందికిపైగా యువగళం వాలంటీర్లు.. టీడీపీ నేతల్ని అరెస్ట్ చేశారు. ఇక్కడ కూడా దాడులు చేస్తున్న వారిని పోలీసులు అడ్డుకోలేదన్న విమర్శలు వస్తున్నాయి. ఇలాంటివన్నీ ఉద్దేశపూర్వకంగా చేస్తున్నారని.. పోలీసులు సహకరిస్తున్నారని టీడీపీ నేతలంటున్నారు. గోరంట్ల మాధవ్ మరోసారి చంద్రబాబు పర్యటనను అడ్డుకోవడానికి వెళ్తే .. అలాంటి ఘర్షణ ఏర్పడుతుదన్న కారణంగా పోలీసులు ఆయనను హౌస్ అరెస్ట్ చేసినట్లుగా భావిస్తున్నారు.

# తెలంగాణలో మరో 9 మెడికల్ కాలేజీలు సిద్ధం


## సిఎం కెసిఆర్ చేతులమీదుగా 15న ప్రారంభం

## గనంగా కార్యక్రమం నిర్వహించేలా మంత్రి ఆదేశాలు



హైదరాబాద్,సెప్టెంబర్7 తెలంగాణలో మరో 9 మెడికల్ కాలేజీల ప్రారంభానికి రంగం సిద్దం అయ్యింది. ఈనెల 15న సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ప్రారంభించే 9 కొత్త ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని ఆర్థిక, వైద్యారోగ్య శాఖల మంత్రి హరీశ్ రావు అధికారులను ఆదేశించారు. ఈ ఏడాది ప్రారంభం అవుతున్న కామారెడ్డి, కరీంనగర్, ఖమ్మం, జయశంకర్ భూపాలపల్లి, కుమ్రం భీం ఆసిఫాబాద్, నిర్మల్, రాజన్న సిరిసిల్ల, వికారాబాద్, జనగాం మెడికల్ కాలేజీల్లో చేరే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని వసతులు ఉండేలా చూడాలన్నారు. ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ కార్యాలయంలో గురువారం వైద్యారోగ్యశాఖ అధికారులతో మంత్రి హరీష్ రావు సమీక్ష నిర్వహించారు. సమీక్షలో ఆరోగ్యశ్రీ హెల్త్ కేర్ ట్రస్ట్ చైర్మన్ సుధాకర్ రావు, హెల్త్ సెక్రెటరీ రిజ్వి, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ రమేష్ రెడ్డి, డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ జి శ్రీనివాసరావు, తెలంగాణ వైద్య విధాన పరిషత్ కమిషనర్ అజయ్ కుమార్, కాళోజీ వర్సిటీ వీసీ కరుణాకర్ రెడ్డి, నిమ్స్ డైరెక్టర్ బీరప్ప, ఇతర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడుతూ.. తెలంగాణ ప్రజలకు నాణ్యమైన వైద్యాన్ని అందించడంతోపాటు తెలంగాణ విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేసేందుకు సీఎం కేసీఆర్ జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. గతేడాది ఒకే వేదిక నుంచి సీఎం కేసీఆర్ చేతుల మీదుగా ఎనిమిది మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభించినట్లుగా, ఈ ఈనెల 15న మరో 9 మెడికల్ కాలేజీల్లో తరగతులు ప్రారంభిస్తున్నట్లు మంత్రి తెలిపారు. ఇందుకు తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ అందుబాటులో ఉండి, అడ్మిషన్ల పక్రియ పూర్తి చేయాలని చెప్పారు. శుక్రవారం మరోసారి సమావేశమై ఏర్పాట్లు పర్యవేక్షించాలని కాళోజీ వర్సిటీ వీసీ, డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ ని మంత్రి ఆదేశించారు. అన్ని మెడికల్ కళాశాలల ప్రిన్సిపాల్‌లు సమావేశం ఏర్పాటు చేసుకొని విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని చెప్పారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు రాష్ట్రంలో కేవలం 5 మెడికల్ కాలేజీలు ఉంటే, అందులో మూడు ఆంధ్రప్రదేశ్ ఏర్పాటుకు ముందే ఉన్నాయన్నారు. తాజాగా ప్రారంభించే 9 మెడికల్ కాలేజీలు కలుపుకొని ప్రభుత్వ మెడికల్ కాలేజీల సంఖ్య 26 కు చేరుతుందని చెప్పారు. కొత్తగా 900 మెడికల్ సీట్లు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. 2014లో 5 ప్రభుత్వ మెడికల్ కాలేజీల ద్వారా 850 ఎంబీబీఎస్ సీట్లు మాత్రమే అందుబాటులో ఉంటే, ప్రస్తుతం 3915 సీట్లు ఉన్నాయన్నారు.

# ఎంబిబిఎస్ ప్రవేశాల రిపోర్టింగ్ గడువు పొడగింపు




.వరంగల్ చౌరస్తా, సెప్టెంబర్ 7 : ఎంబీబీఎస్ రెండో విడత ప్రవేశాల రిపోర్టింగ్ గడువును శుక్రవారం సాయంత్ర వరకు పొడిగిస్తూ కాళోజీ హెల్త్ యూనివర్సిటీ గురువారం ప్రకటన విడుదల చేసింది.పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కలిసి.. రిపోర్టింగ్ గడువు పొడిగిం చాలని విజ్ఞప్తి చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నారు. మూడో విడత కౌన్సెలింగ్‌లో పాల్గొనే అవకాశం కల్పిస్తామని వర్సిటీ తెలిపింది.

# వసుధారాణి సాహిత్య సేవ అభినందనీయం

– రచయితను సన్మానించిన కలెక్టర్

విజయవాడ,సెప్టెంబర్ తెలుగు భాషాభిద్ధికి,సాహిత్యాభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తున్న రచయిత్రి రూపెనగుంట్ల వసుధారాణి అభినందనీయురాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అన్నారు. నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం ప్రముఖ రచయిత్రి రూపెనగుంట్ల వసుధారాణిని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఘనంగా సత్కరించారు. ఆగస్టు 29వ తేదిన గిడుగు వెంకట రామూర్తి పంతులు జయంతి సందర్భంగా నగరంలోని స్థానిక తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రంలో భాష సాంస్కృతిక శాఖ అధికార భాష సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయి తెలుగు భాష మహోత్సవాలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో తెలుగు భాషాభిద్ధికి, సాహిత్యాభివృద్ధికి ఎనలేని సేవలు అందించిన 49 మంది కవులు, కళాకారులు, రచయతలను ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. సన్మాన గ్రహీతలలో ప్రకాశం జిల్లా వేటపాలెంకి చెందిన రూపెనగుంట్ల వసుధారాణి ఒకరు కావడం పట్ల అభినందించారు. తెలుగు భాషాభివృద్ధికి, సాహిత్యాభివృద్ధికి ఎనలేని సేవలు అందిస్తూ ఆమె రచించిన వాటిలో 'కేవలం నువ్వే' 'దేవకాంచనం నీడన' 'నది వెంట నేను అనే పుస్తకాలు ప్రముఖంగా నిలిచాయని వాటితో పాటు రచయత్రి వసుధారాణి పలు పత్రికలకు శీర్షికలు, రచనలు, రాయడం జరిగిందని కలెక్టర్ డిల్లీరావు తెలిపారు.సన్మాన కార్యక్రమంలో డిఆర్‌వో కె. మోహన్‌కుమార్ ఉన్నారు.

# పాలమూరు ప్రజల చిరకాల వాంఛ

## ఎత్తిపోతల ప్రారంభంతో తీరనున్న నీటికష్టాలు

## వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి



మహబూబ్ నగర్,సెప్టెంబర్7 పాలమూ రు–ంగారెడ్డి ఎత్తిపోతల ప్రారంభంతో పాలమూరు జిల్లా ప్రజల చిరకాల వాంఛ నెరవేరబోతుందని, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం కాబోతుందని రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు. పరాయి పాలన పాలమూరు ప్రజలకు ఒక శాపంగా మారితే.. స్వపరిపాలన ఇక్కడి ప్రజలకు ఒక వరంగా మారిందని ఆయన ట్వీట్ చేశారు. ఈ ప్రాంత నేతల బానిస మనస్తత్వం, వెన్నెముక లేని తనం పాలమూరు ప్రజలకు శాపంగా నిలిచిందన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం పాలమూరు– రంగారెడ్డి అని మంత్రి పేర్కొన్నారు. పాలమూరు ప్రాజెక్టు ముందుకు సాగకుండా ప్రతిపక్షాలు అనేక అవరోధాలు కల్పించారు. ప్రతిపక్షాలు ఇబ్బందులు సృష్టించినప్పటికీ, ముఖ్యమంత్రి కేసీఆర్ సరైన వ్యూహంతో రాజ్యాంగబద్ధంగా అనుమతులు సాధించారు. రూ. 25 వేల కోట్లతో ప్రాజెక్టు పూర్తి చేసుకుంటున్నామని చెప్పారు. ఉమ్మడి పాలమూరు, రంగారెడ్డి జిల్లాల్లో 12.30 లక్షల ఎకరాలకు సాగునీరు అందనుంది. పాలమూరు–రంగారెడ్డి ప్రాజెక్టు వెట్‌రన్ ఈ నెల 16న సీఎం కేసీఆర్ ప్రారంభించనున్నారు. 70 ఏండ్ల గోసకు 10 ఏండ్ల పాలనతో పరిష్కారం లభించిందని నిరంజన్ రెడ్డి పేర్కొన్నారు.

# ఆస్ట్రేలియాలోని స్థానిక సంస్థల ఎన్నికలు

– డిప్యూటి మేయర్‌గా శాండిరెడ్డి

హైదరాబాద్,సెప్టెంబర్7 ఆస్ట్రేలియాలోని స్థానిక సంస్థల ఎన్నికల్లో డిప్యూటీ మేయర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)ని ఎన్నారై కోఆర్డీనేటర్ మహేష్ బిగాల అభినందించారు. ఇది తెలంగాణ బిడ్డకు దక్కిన గౌరవం అని ప్రశంసించారు. సెప్టెంబర్ 5న జరిగిన సాధారణ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ కరెన్ పెన్సబెన్ మేయర్‌గా ఎన్నికయ్యారని, కౌన్సిలర్‌గా గెలిచిన తెలంగాణ బిడ్డ సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి) డిప్యూటీ మేయర్‌గా ఎన్నికయ్యారని స్ట్రాత్‌ఫీల్డ్ కౌన్సిల్ ప్రకటించారు.ఉత్కంఠ భరితంగా జరిగిన పోరులో శాండీ కౌన్సిలర్‌గా గెలుపొంది డిప్యూటీ మేయర్‌గా ఎన్నికవడం సంతోషంగా ఉందన్నారు. కాగా, సంధ్యా రెడ్డి (శాండీ రెడ్డి)కి 2020 సంవత్సరానికి స్ట్రాత్‌ఫీల్డ్ సిటిజన్ ఆఫ్ ది ఇయర్ అవార్డు లభించింది. ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ సమస్యలు పరిష్కరిస్తున్న సంధ్యారెడ్డి రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాక్షించారు.

# జీతాల కోసం ద్రవిడ వర్సిటీ సిబ్బంది ఆందోళన

– విసి ఛాంబర్ ముట్టడి

చిత్తూరు,సెప్టెంబర్7(ఆర్ఎన్ఎ): 4 నెలలుగా తమకు రావల్సిన జీతాలను ఇవ్వాలంటూ ... బోధనేతర సిబ్బంది కలిసి ద్రావిడ విశ్వవిద్యాలయ విసి ఛాంబర్‌ను ముట్టడించారు. ఈ ఘటన గురువారం గుడిపల్లి మండలం ద్రావిడ విశ్వవిద్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా సిబ్బంది మాట్లాడుతూ .... గత నాలుగు నెలల నుండి జీతాలు ఇవ్వకుండా తమపై కక్షగట్టారని ఆరోపించారు. తమ జీవితాలను వెంటనే చెల్లించాలని కోరుతూ ... శాంతియుత నిరసన చేస్తున్నామన్నారు. ' పెంచిన జీతాలు దేవుడెరుగు..మాకు నాలుగు నెలల నుండి రావాల్సిన జీతభత్యాలను వెంటనే చెల్లించాలి ' అని లేకపోతే తమ కుటుంబాలు రోడ్డునపడతాయని ఆవేదన వ్యక్తం చేశారు. జీతాల కోసం గత సంవత్సర కాలం నుండి ధర్నాలు, నిరసనలు, జీతాలు చేస్తున్న దౌర్భాగ్య పరిస్థితి తమదని కంటతడిపెట్టారు.

# కూతురుకు ప్రేమ వివాహాన్ని జరిపించిన ఎమ్మెల్యే

ప్రొద్దుటూరు,సెప్టెంబర్7 వైఎస్ఆర్ జిల్లా ప్రొద్దుటూరు వైసిపి ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్‌రెడ్డి తన మొదటి కుమార్తె పల్లవికి ప్రేమ వివాహం జరిపించారు. పవన్ అనే యువకుడితో సాంప్రదాయబద్ధంగా బొల్లవరంలోని వెంకటేశ్వరస్వామి ఆలయంలో పెద్దల సమక్షంలో పెండ్లి చేశారు. ఆ తరువాత ప్రొద్దుటూరులోని సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయానికి వెళ్లి మ్యారేజ్ రిజిస్ట్రేషన్ చేయించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... తన కుమార్తె ఇష్టప్రకారం వారిని ఆశీర్వదించి ప్రేమ వివాహం జరిపించానన్నారు. కలిసి చదువుకున్న రోజుల్లో వారిద్దరూ ఇష్టపడటంతో.. డబ్బు, హోదా, కులానికి విలువ ఇవ్వకుండా వారి ఇష్టప్రకారమే అంగీకరించి వివాహం చేశామని ఎమ్మెల్యే తెలిపారు.

# సంక్షేమంలో తెలంగాణ ముందు

నిర్మల్,సెప్టెంబర్7: నిరుపేద ప్రజలకు అండగా సీఎం కేసీఆర్ సారథ్యంలో అద్భుతమైన పథకాలు అమలుచేస్తున్నారని మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అన్నారు. దళితబంధు, బీసీ బంధు, మైనార్టీలకు ఆర్థిక సహాయం రైతు రుణమాఫీతో ఇతర పార్టీలకు చెందిన వారు పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. దీంతో బీఆర్ఎస్ శ్రేణుల్లో కూడా మరింత జోష్ పెరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రయోజనాలు, ప్రజాసంక్షేమం కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నారని పేర్కొన్నారు.
అసెంబ్లీ ఎన్నికల వేళ ఇతర పార్టీలకు చెందిన పలువురు బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరుతున్నారు. నిర్మల్ రూరల్ మండలం న్యూ పోచంపహాడ్ గ్రామానికి చెందిన 40 మంది, దిలావర్ పూర్ మండలానికి చెందిన 30 మంది, నర్సాపూర్ మండలానికి చెందిన 30 మంది, లక్ష్మణచాంద మండలం కనకాపూర్ గ్రామానికి చెందిన పలువురు బీజేపీ, కాంగ్రెస్ ను వీడి గులాబీ గూటికి చేరారు. అదేవిధంగా అంబేద్కర్ యువజన సంఘాలకు చెందిన పలువురు మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్ లో చేరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వీరికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా స్వాగతం పలికారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారికి పార్టీ ఆధ్వర్యంలో సభ్యత్వం తీసుకున్న ప్రతి ఒక్కరికీ బీమా సౌకర్యాన్ని కూడా కల్పించడం జరుగుతుందన్నారు. ప్రతిపక్ష నాయకులు పభుత్వ పథకాలు, సంక్షేమం చూసి తట్టుకోలేక అధికార పార్టీపై అసత్య ఆరోపణలు చేస్తూ పబ్బం గడుపుకుంటున్నారన్నారని విమర్శించారు.




## సెకండ్ హ్యాండ్ కారు కొనాలా? సెలక్షన్, లోన్, వడ్డీ రేటు.. పూర్తి వివరాలు మీకోసం

ప్రస్తుతం కారు అనేది చాలామందికి నిత్యావసరంలా మారింది. ఏటా భారీగా కొత్త కార్లు రోడ్లపైకి వస్తున్నాయి. అయితే కొత్త వెహికల్ కోసం ఎక్కువ ఖర్చు చేయలేని వారు యూజ్డ్ కారు లేదా సెకండ్ హ్యాండ్ కారు కొనుగోలు చేయడానికి ఆసక్తి చూపుతున్నారు.
మన దేశంలో గత కొంత కాలంగా యూజ్డ్ కారు మార్కెట్ కూడా వేగంగా అభివృద్ధి చెందుతోంది. ఆర్థిక నిపుణులు సైతం ఇలాంటి వాటిని కొనుగోలు చేయాలనే సూచిస్తుంటారు. ఎందుకంటే మొదట్లో డబ్బు ఆదా చేయడం మాత్రమే కాదు, లోన్‌లను పరిగణనలోకి తీసుకునేటప్పుడు ఆర్థిక వ్యవహారాలను తెలివిగా మేనేజ్ చేయడంలోనూ ఉపయోగపడుతుంది. కొత్త కారు ఆకర్షణీయంగా ఉండవచ్చు, కానీ వాటికి భారీ ధర చెల్లించాలి, బడ్జెట్‌ను ప్రభావితం చేసే అదనపు ఖర్చులను



భరించాల్సి వస్తుంది.

# జీ20 సదస్సు .. ఒక్కొక్కరి అకౌంట్లో రూ.1000




జీ20 కోసం పెద్ద దేశాల నేతలు, అధికారులు మాత్రమే భారత్‌కు వస్తున్నారు. నిజానికి ప్రతినిధి బృందం, వారితో పాటు చాలా మంది వ్యక్తులు కూడా ఢిల్లీకి చేరుకుంటున్నారు.

ఇప్పుడు ఈ వ్యక్తులు బయటకు వెళ్లినప్పుడు వారు ఎక్కడైనా %ఖూ×% ద్వారా సులభంగా చెల్లింపులు చేయగలుగుతారు. సాధారణ భారతీయులు తమ చిన్న, పెద్ద షాపింగ్‌లన్నింటికీ ఈ డిజిటల్ చెల్లింపులనే ఎక్కువగా వాడుతున్నారు. ఇందుకోసం ప్రభుత్వం వారికి యూపీఐ వాలెట్‌లో రూ.1,000 వరకు ఇస్తుంది.

నిజానికి %ఖూ×% దేశంలో నగదు రహిత లావాదేవీలను చాలా వేగంగా మార్చింది. ఆగస్టు నెలలో %ఖూ×% ద్వారా దేశంలో 10 బిలియన్లకు పైగా లావాదేవీలు జరిగాయి. ఇప్పుడు భారత ప్రభుత్వం ఈ డిజిటల్ చెల్లింపు పరిష్కారాన్ని ప్రపంచ సాధనంగా మార్చాలనుకుంటోంది. అందుకే జీ20 అవకాశాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలనుకుంటోంది. అందువల్ల, దాదాపు 1,000 మంది విదేశీ అతిథులకు %ఖూ×% మొదటి అనుభవాన్ని పొందే అవకాశాన్ని కల్పించబోతుంది ప్రభుత్వం.
.

విదేశీ అతిథులు ని మన దేశంలో ఉపయోగించేందుకు ప్రభుత్వం వారి వాలెట్‌లో రూ. 500 నుండి రూ. 1000 వరకు మనీ డిపాజిట్ చేస్తుంది. ఈ వ్యక్తులందరూ తమ ఫోన్‌ల నుండి వేర్వేరు ప్రదేశాలలో %ఖూ×% చెల్లింపులు చేయగలుగుతారు. ని ప్రోత్సహించడానికి ప్రభుత్వం ఈ చొరవ కోసం రూ.10 లక్షల బడ్జెట్‌ను కేటాయించింది. భారతదేశం స్వయంగా ని అభివృద్ధి చేసింది. చిల్లర చెల్లింపుల విషయంలో ఎన్నో రికార్డులు సృష్టించింది. ఇప్పుడు భారతదేశం ప్రపంచంలోని ఇతర దేశాలు కూడా దాని ఫిన్‌టెక్ పరిష్కారంలో భాగం కావాలని కోరుకుంటోంది.

భారతదేశంలో విజయవంతమైన తర్వాత, ఇప్పుడు విదేశాలకు కూడా చేరుకుంటుంది. వినియోగం కోసం శ్రీలంక, ఫ్రాన్స్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, సింగపూర్‌లు భారత్‌తో ఒప్పందం కుదుర్చుకున్నాయి

. ఈ దేశాలన్నీ సులభమైన చెల్లింపు సాధనాన్ని ఉపయోగించడానికి ఆసక్తిగా ఉన్నాయి. మరోవైపు ఈ ఏడాది ప్రారంభంలో విదేశాల నుంచి భారత్‌కు వచ్చే పర్యాటకులకు యూపీఐ చెల్లింపునకు ఆర్థిక మంత్రిత్వ శాఖ అనుమతి ఇచ్చింది. వారు భారతదేశంలో తన ప్రయాణ సమయంలో చెల్లింపులు చేయవచ్చు.

# టీసీఎస్ వేల కోట్ల రూపాయల మెగా డీల్

## జేఎల్ఆర్‌తో రూ.8,300 కోట్ల డీల్




దేశీయ అతిపెద్ద ఐటీ సేవల సంస్థ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) మెగా డీల్ కుదుర్చుకుంది.

టాటామోటార్స్ పూర్తి యాజమాన్యంలోని అనుబంధ సంస్థ, లగ్జరీ కార్ల తయారీ సంస్థ జాగ్వార్ ల్యాండ్ రోవర్ (%జీూ=%)తో మెగా డీల్‌ను గెలుచుకున్నట్లు ప్రకటించింది. భవిష్య డిజిటల్ సేవల కోసం వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకున్నట్టు తెలిపింది. (
మోడ్రన్ కార్లలో సెక్స్ నుంచి పాలిటిక్స్ దాకా మొత్తం లీక్: షాకింగ్ రిపోర్ట్
)

జేఎల్ఆర్‌తో రానున్న ఐదేళ్లకుగాను రూ.8,300 కోట్ల( 1 బిలియన్ డాలర్ల) కొత్త భాగస్వామ్య డీల్ జరిగినట్లు టీసీఎస్ స్టాక్ ఎక్స్ఛేంజ్ ఫైలింగ్‌లో తెలిపింది. కొత్త భవిష్యత్-సిద్ధమైన, వ్యూహాత్మక సాంకేతిక నిర్మాణాన్ని రూపొందించే క్రమంలోఈ డీల్ 'రీఇమాజిన్' వ్యూహానికి మద్దతు ఇస్తుందని పేర్కొంది. (క్షీ
ణిస్తున్న బంగారం, వెండి ధరలు: ఈ వివరాలు చూడండి
!)టీసీఎస్ సేవల్లో అప్లికేషన్ డెవలప్‌మెంట్ అండ్ మెయింటెనెన్స్, ఎంటర్‌ప్రైజ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ మేనేజ్‌మెంట్, క్లౌడ్ మైగ్రేషన్, సైబర్ సెక్యూరిటీ అండ్ డేటా సర్వీసెస్ లాంటివి ఉన్నాయి. ఈ డీల్‌పై ఇదరు సంస్థలు సంతోషాన్ని ప్రకటించాయి. అనిశ్చిత డిమాండ్ వాతావరణం, కొత్త ప్రాజెక్టులు, ఒప్పందాలు లేక ఐటీ మేజర్‌లు అష్టకష్టాలు పడుతున్న తరుణంలో టీసీఎస్ ఐరోపాలో ఈ క్యాలెండర్ సంవత్సరంలో గెలిచిన ఆరవ ప్రధాన ఒప్పందం కావడం విశేషం.



## ఉల్లిపాయలతో ఇలా టీ చేసి రోజూ తాగండి..

### ఎన్నో అద్భుతాలు జరుగుతాయి..!

మన ఇంట్లో ఉండే పదార్థాలతో ఒక పానీయాన్ని తయారు చేసుకుని తాగడం వల్ల మన శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్ ను పూర్తిగా తగ్గించుకోవచ్చని నిపుణులు చెబుతున్నారు.నేటి తరుణంలో జంక్ ఫుడ్ ను ఎక్కువగా తీసుకోవడం, వ్యాయామం చేయకపోవడం, కూర్చుని చేసే ఉద్యోగాలు చేయడం వంటి కారణాల చేత చాలా మందిలో చెడు కొలెస్ట్రాల్ పెరిగిపోతుంది. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల మనం అనేక అనారోగ్య సమస్యలను ఎదుర్కోవాల్సి వస్తుంది. ముఖ్యంగా గుండెపోటుతో పాటు వివిధ రకాల గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు చాలా ఎక్కువగా ఉంటాయి. చెడు కొలెస్ట్రాల్ పెరగడం వల్ల వచ్చే ఈ గుండెపోటు కారణంగా మనం ప్రాణాలు కూడా కోల్పోయే అవకాశం ఉంది.ఇటువంటి స్థితి మనకు రాకుండా ఉండాలంటే మనం శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అదుపులో ఉండేలా చూసుకోవాలి. చక్కటి జీవన విధానాన్ని పాటిస్తూ సరైన ఆహారాన్ని తీసుకోవడం వల్ల మనం చాలా సులభంగా శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను మనం చాలా సులభంగా అదుపులో ఉంచుకోవచ్చు. వీటితో పాటు మన ఇంట్లో ఉండే పదార్థాలతో పానీయాన్ని తయారు చేసుకుని తాగడం వల్ల మనం మరింత సులభంగా కొలెస్ట్రాల్ స్థాయిలను అదుపులో ఉంచుకోవచ్చు. ఈ పానీయాన్ని తాగడం వల్ల చెడు కొలెస్ట్రాల్ స్థాయిలు తగ్గి మంచి కొలెస్ట్రాల్ స్థాయిలు పెరుగుతాయి. అలాగే రక్తనాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోతాయి. రక్తనాళాల ఆరోగ్యం కూడా మెరుగుపడుతుంది. శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలు అధికంగా ఉన్న వారు ఈ పానీయాన్ని తాగడం వల్ల మంచి ఫలితం ఉంటుంది.

# రాత్రి 7 తర్వాత కొన్ని పనులను చేయకూడదని తెలుసా ?

ఉదయం లేచిన దగ్గరనుండి రాత్రి ఇంటికి చేరుకునే వరకు తీరిక లేకుండా ఎంతో కష్టపడి అలసిపోయి ఇంటికి వస్తారు. ఇలా చేయడం వల్ల ఆరోగ్యం దెబ్బతింటుందని అందరికి తెలిసిన విషయమే..

కాని తప్పక కాలాన్ని అలా గడిపేస్తుంటారు. కాని రాత్రి 7 తరువాత చేయకూడని పనులు కొన్ని ఉన్నాయి. వాటి గురించి ఇప్పుడు తెలుసుకుందాం..!!

చాలామంది ఆఫీసు నుండి ఇంటికి రాగానే ఏం చేస్తారు? డ్రస్ కూడా మార్చకుండా ఆదరాబాదరాగా ఏదో ఒకటి తింటుంటారు. ఇది మంచిది కాదు. సాయంత్రం తీసుకునే స్నాక్స్ కేవలం మానసికాందం కోసం తప్ప.. ఆకలి తీర్చుకోవాడానికి కాదట..! అందుకే ఇంటికి వచ్చిన వెంటనే ఫ్రెష్ అయిన తరువాత తక్కువ స్థాయిలో ఆహారం తీసుకుంటే మానసికంగా ఆహ్లాదంగా ఉంటుందట.

ఇక సాయంత్రం తాగే టీతో పాటు చాలామంది భారీగా స్నాక్స్ లాగించేస్తుంటారు. అందులో ముఖ్యంగా ఉండేది జంక్ ఫుడ్. మరికొద్ది సెపట్లో రాత్రి భోజనం చేసే ముందు ఇటువంటి జంక్ ఫుడ్ తీసుకొవడం అనారొగ్యానికి దారి తీస్తుంది.

చాలా మంది సాయంత్రం సమయం నుంచి మంచి నీళ్ళు తక్కువగా తీసుకుంటుంటారు. పగటి సమయంలాగే రాత్రి వేళల్లో కూడా తగిన మోతాదులో నీళ్ళు తీసుకోవాలి.

ఇక పగలంతా అలిసిపోయి ఇంటికి వచ్చినవారు గంటల తరబడి టివి చూస్తుంటారు. ఇది మంచి పద్ధతి కాదు. టీవీ చూడొచ్చు గాని అదే పనిగా కాకుండా ఒక గంట చూస్తే సరిపోతుందని నిపుణులు అంటున్నారు. ఆ మిగతా సమయాన్ని కుటుంబ సభ్యులతో గడపడం, పుస్తకాలు






చదవడం వంటివి చేస్తే మంచిదని అంటున్నారు.

చాలా మంది రాత్రి భోజనాన్ని భారీగా తీసుకుంటుంటారు. నిజానికి రోజు మొత్తం చేసే భోజనం లో బ్రేక్ ఫాస్ట్ కీలకం. రాత్రి భోజనానికి అంత ప్రాధాన్యత లేదు. అమితంగా ఆహారం తీసుకుంటే సరిపోతుంది. అది కూడా తేలికగా జీర్ణమయ్యే ఆహారం తీసుకోవాలి. అలాగే భోజనం చెసిన వెంటనే నిద్రించడం మంచి పద్ధతి కాదు అంటున్నారు.

గమనిక:ఈ ఆర్టికల్ లో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.

## కరోనా వ్యాక్సిన్‌లకు గుండెపోటుకు సంబంధం ఉందా? పరిశోధకులు ఏం చెప్పారు?



కరోనా వదిలినా దాని ప్రభావం మాత్రం వదలడం లేదు. కరోనా అనంతరం గుండె జబ్బుల కారణంగా ఎంతోమంది యువకులు ఆకస్మికంగా ప్రాణాలు కోల్పోతున్నారు.ఇప్పటికే ఇలాంటి మరణాలు ఎన్నో నమోదయ్యాయి. అయితే, మరణాలన్నింటికీ కోవిడ్-19 సమయంలో తీసుకున్న టీకాలే కారణం అని ఒక రూమర్ స్ప్రెడ్ అవుతోంది. ఈ నేపథ్యంలో దేశ రాజధాని ఢిల్లీలోని జిబి పంత్ ఆసుపత్రిలో.. కరోనా తర్వాత అకస్మాత్తుగా గుండె పోటుతో ప్రాణాలు కోల్పోయిన ఓ యువకుడిపై అధ్యయనం చేశారు వైద్య నిపుణులు. మరి ఇతని మరణానికి కోవిషీల్డ్, కోవాక్సిన్ వ్యాక్సిన్‌లే కారణం అయ్యాయా? ఈ ఆకస్మిక మరణాల వెనుక ఉన్న కారణం ఏంటి? ఇప్పుడు తెలుసుకుందాం..

జిబి పంత్ ఆస్పత్రికి చెందిన వైద్య నిపుణుల ప్రకారం.. కోవిడ్-19 వ్యాక్సిన్ మయోకార్డియల్ ఇన్ఫార్క్షన్ తర్వాత 30 రోజులు, 6 నెలలలో మరణాల రేటు తక్కువగా ఉన్నట్లు గుర్తించడం జరిగింది. ఈ అధ్యయనం పెద్ద సంఖ్యలో %ూవీ×% రోగులపై నిర్వహించారు. కోవిడ్-19 వ్యాక్సిన్ సురక్షితమే కాదు, స్వల్పకాలిక మరణాలను నివారించడంలో కూడా సురక్షితమైనదని వీరి అధ్యయనం స్పష్టం చేసింది.పరిశోధన బృందం ఆగస్టు 2021, ఆగస్టు 2022 మధ్య %+దీ% పంత్ హాస్పిటల్‌లో చేరిన 1,578 మంది గుండె సంబంధిత వ్యాధులతో బాధపడుతున్న రోగులను అధ్యయనం చేసింది. మొత్తం రోగులలో, 69 మంది టీకాలు పొందారు. 31 శాతం మంది రోగులు కోవిడ్ వ్యాక్సిన్ తీసుకోలేదు. టీకాలు వేసిన వారిలో 96 మంది రోగులు రెండు వ్యాక్సిన్‌లను తీసుకున్నారు. 4 శాతం మంది ఒక టీకాను మాత్రమే పొందారు. వారిలో 92.3 శాతం మంది పూణేలోని సీరమ్ ఇన్‌స్టిట్యూట్ తయారు చేసిన కోవిషీల్డ్ వ్యాక్సిన్‌ను తీసుకున్నారు. హైదరాబాద్‌కు చెందిన భారత్ బయోటెక్‌కు చెందిన కోవాక్సిన్ వ్యాక్సిన్‌ను 7.7 శాతం మంది రోగులు తీసుకున్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు



ఉయ్యాలవాడ ఉయ్యాలవాడ కుందూ నది తీరాన వెలసిన శ్రీ వేణుగోపాలస్వామి ఆశ్రమంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా స్వామివారికి ఉదయం పంచామృత అభిషేకాలు సామూహిక భగవద్గీత పారాయణం కుంకుమార్చన, సాయంకాలం ఉయ్యాల సేవ ఏర్పాటు చేశారు. ఆశ్రమ నిర్వాహకులు మహానంది రెడ్డి శ్రీకృష్ణ జన్మాష్టమి విశిష్టతను గురించి భక్తులకు వివరించారు. కార్యక్రమంలో నాగేశ్వర్ రెడ్డి, సింగిల్ విండో మాజీ చైర్మన్ బుడ్డ విశ్వనాథరెడ్డి దంపతులు, బీ సి ఎస్ ఆర్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు బుడ్డా పద్మావతమ్మ అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని పంపిణీ చేశారు.

## 'స్మశాన స్థలం చూపించాలంటూ తహసిల్దారు కార్యాలయం ఎదుట శవంతో ధర్నా

-మూతపడ్డ తాసిల్దార్ కార్యాలయం



చాగలమర్రి ( స్మశాన స్థలం చూపించేంతవరకు ఇక్కడ నుండి వెళ్ళేది లేదంటూ మృతదేహంతో భీష్మించుకు కూర్చున్న తోడేళ్లపల్లె ఎస్సీ కాలనీ ప్రజలు...ఫోటో రైట్ అప్.. తాసిల్దార్ కార్యాలయం ఎదుట మృతదేహంతో ధర్నా చేస్తున్న దళితులు చాగలమర్రి, మండల పరిధిలోని తోడేళ్లపల్లె గ్రామము ఎస్సీ కాలనీకి చెందిన దళితులు మాకు స్మశానం చూపించాలంటూ మృతదేహంతో తహసీల్దార్ కార్యాలయం ఎదుట గురువారం ఉదయం 11 గంటల నుండి ధర్నాకు కూర్చున్నారు. వివరాల మేరకు తోడేళ్లపల్లి గ్రామానికి చెందిన కరకల మార్కు (65) మృతి చెందడంతో మృతదేహాన్ని పూడ్చడానికి స్మశానం లోకి వెళ్ళగా గాలి పోతుల ఆనందరావు అనే వ్యక్తి స్మశాన స్థలం నాదని ఇందులో ఎవరిని పాతిపెట్టిన ఒప్పుకోనని పూడ్చి పెట్టకుండా అడ్డుకున్నాడు. దిక్కు తెలియని స్థితిలో మృతదేహంతోపాటు తహసిల్దార్ కార్యాలయం ఎదుట మృతుని భార్య కరకల జయమ్మ, మృతుని వారసులు, బంధువులు కరకల మనోహర్, శ్రీనివాస్, ప్రసాద్,

జ్ఞానమ్మ మరి కొంతమంది ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాలుగా మృతదేహాలను పాతిపెట్టుచున్నామని, ఇప్పుడు అడ్డుకోవడం ఏమిటని తహసీల్దారు, మండల సర్వేయర్ సర్వే నిర్వహించాలని, అడ్డుకున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలన్నారు. తహసీల్దారు లేరని, వచ్చిన తర్వాత సమస్య పరిష్కారం అవుతాయని తహసిల్దారు సిబ్బంది, గ్రామ రెవెన్యూ అధికారులు చెప్పినప్పటికీ స్మశానం చూపించేంతవరకు తహసిల్దార్ కార్యాలయం ఎదుట మృతదేహంతోనే ధర్నా నిర్వహిస్తామని భీష్మించుకు కూర్చున్నారు. సిబ్బంది చేసేదేమీ చేయలేక తహసిల్దార్ కార్యాలయానికి తాళాలు వేశారు.

## సెప్టెంబర్ 17న తెలంగాణకు అమిత్ షా

– తెలంగాణ విమోచన దినోత్సవాల్లో పాల్గొనే అవకాశం



హైదరాబాద్,సెప్టెంబర్7 కేంద్ర హోంశాఖ మంత్రి, బీజేపీ అగ్రనేత అమిత్ షా మరోసారి తెలంగాణలో పర్యటించనున్నారు. ప్టెంబర్ 17వ తేదీన ఆయన రాష్ట్రానికి రానున్నట్లు రాష్ట్ర బీజేపీ నేతలు తెలిపారు. ఆరోజు నిర్వహించే తెలంగాణ విమోచన దినోత్సవాల్లో అమిత్ షా పాల్గొననున్నారని చెప్పారు. సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్‌లో కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ వేడుకలు జరగనున్నాయని వెల్లడించారు. మరోవైపు కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో రెండోసారి నిర్వహిస్తున్న తెలంగాణ విమోచన వేడుకలకు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్ సిద్ధమవుతోంది. ఉత్సవాలకు ముఖ్య అథితిగా హాజరుకానున్న కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా మువ్వన్నెల జెండాను ఎగరవేయనున్నారు గత సంవత్సరం మొదటిసారి తెలంగాణ విమోచన దినోత్సవాన్ని కేంద్ర ప్రభుత్వం తరఫున అధికారికంగా నిర్వహించిన విషయం తెలిసిందే. మరోవైపు అధికారికంగా తెలంగాణ విమోచన దినోత్సవం నిర్వహించకపోవడంపై రాజకీయంగా పెను దుమారమే చెలరేగింది. కేసీఆర్ మజ్లిస్?కు తలొగ్గి నిర్వహించడం లేదని బీజేపీ నేతలు విమర్శించారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం విమోచన దినోత్సవాన్ని పట్టించుకున్నా పట్టించుకోకపోయినా.. కేంద్రం మాత్రం అధికారికంగా నిర్వహిస్తుందని రాష్ట్ర బీజేపీ నేతలు చెబుతున్నారు. ఈ క్రమంలోనే అమిత్ షా హైదరాబాద్ వస్తున్నారని తెలిపారు. అమిత్ షా పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని.. మరోవైపు సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్స్?ను కూడా సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. అయితే ప్రస్తుతం రాష్ట్రంలో ఎన్నికల హడావుడి షురూ అయింది. బీఆర్ఎస్ తన అభ్యర్థుల జాబితా విడుదల చేయగా కాంగ్రెస్? మరికొన్ని రోజుల్లో అభ్యర్థులను ప్రకటించేందుకు ప్రక్రియ ముమ్మరం చేసింది. మరోవైపుబీజేపీ మాత్రం ఇప్పుడిప్పుడే ఆశావహ అభ్యర్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తోంది. అయితే ఈసారి ఎన్నికలపై మాత్రం కమలం చాలా స్పష్టతతో ఉన్నట్లు కనిపిస్తోంది. ఎలాగైనా తెలంగాణలో కాషాయ జెండా పాతాలని చూస్తోంది. అయితే గత కొంతకాలంగా బీజేపీలో ఉత్సాహం కొరవడింది. ఈ నేపథ్యంలో అమిత్ షా పర్యటన రాష్ట్ర నేతల్లో ఉత్సాహం కలిగిస్తోంది. తెలంగాణ విమోచన దినోత్సవంలో పాల్గొన్న అనంతరం అమిత్ షా.. రాష్ట్ర నేతలతోనూ సమావేశమవుతారని సమాచారం. ఈ సమావేశంలో తాజా రాష్ట్ర రాజకీయాలు.. రానున్న ఎన్నికలకు అభ్యర్థుల ఎంపి.. అసెంబ్లీ ఎన్నికల ప్రణాళిక, వ్యూహాలపై చర్చించనున్నారు. రాష్ట్ర నేతల్లో జోష్ నింపి వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీజేపీ విజయ ఢంకా మోగించేలా నేతలకు అమిత్ షా మార్గనిర్దేశం చేయనున్నారని తెలుస్తోంది.

........

# వైభవంగా గీతా మందిరములో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు

ఎమ్మిగనూరు టౌన్, సెప్టెంబర్ 07,(అంకురం ప్రతినిధి) :ఎమ్మిగనూరుపట్టణంలో గురువారం గీతా మందిరములో గీతజ్ఞానసేవాసమితి సభ్యులు సెక్రెటరీ ఉరుకుందప్ప ఆధ్వర్యంలో పాలకసభ్యులు ఎస్.చెన్నారెడ్డి, కె.అంపయ్య,కె. నాగేశప్ప, ఎం.నాగరాజు,ఎం.లక్మన్న, బి.పెద్దయ్య,ఓబుళపతి నాయుడు పాల్గొని శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం వైభవోపేతంగా నిర్వహించారు.ముందుగావేదపండితులు ఆలయ ప్రధాన అర్చకులు భాస్కరశాస్త్రి, విష్ణువర్ధన శాస్త్రి వేదమంత్రాలతోఉదయం స్వామి వారికి పంచామృత అభిషేకం మరియు విశేష అలంకరణములు, గంటలకు గోమాత పూజ,దంపతులతో వేదపండితుల మంత్రోచ్చారణల తో హోమములు నిర్వహించగా, చిన్నారులతో ఉట్టి కొట్టు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.అనంతరం వైభవోపే తంగా రథోత్సవమును పట్టణ పురవీధుల గుండా ఊరేగింపు ఉత్సవ కార్యక్రమంను శ్రీ వెంకట సాయి దేవాలయం భక్తబృందంచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులకు మహా అన్నదానకార్యక్రమం ను కీ.శే. యు.టి యల్లయ్య జ్ఞాపకార్థంగా కుమారులు యు.టి. కృష్ణమూర్తి, యు.టి. శ్రీదేవి,యు.టి.రాము, శ్రీ.యు.టి. మాధవి వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈకార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పాలకవర్గం సభ్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానిం చారు. అలాగే మంత్రాలయం టీడీపీ

ఇంచార్జి ఇంచార్జి ప్యాలకుర్తి తిక్కారెడ్డి కుమారుడు దివాకర్ రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. వారికి పాలకవర్గం సభ్యులు శాలువా, పూలమాలతో ఘనంగా సన్మానించారు.సాయంత్రం ఉపన్యాసకులు సారస్వతరత్న బిరుదాంకితులు ఆదోని శ్రీశ్రీశ్రీ యస్. నాగరాజాచార్ చే గీతా మందిరములో ఆధ్యాత్మిక ఉపన్యాసములు ఉంటాయని కార్యక్రమ నిర్వాహ కులు తెలిపారు. ఈకార్యక్రమంలో భక్తులు,ప్రజలు తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు మాట్లాడుతూ లోక కళ్యాణం కొరకు,పచ్చని పాడి పంటల కొరకు 18 రోజులు గీతా



యజ్ఞము,భగవత్ గీతా ఉపన్యాసములు నిర్వహిస్తు న్నామని, ఈరోజు గీతా మందిరములో గీతజ్ఞాన సేవాసమితి సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు వైభవోపేతంగా నిర్వహించామని తెలిపారు. బైట్:ఆలయ ప్రధాన అర్చకులు

# పూర్తికావస్తున్న అభ్యర్థుల పేర్ల ఖరారు ప్రక్రియ

– అధిష్టానానికి జాబితాను త్వరలో పంపించాలని కమిటీ నిర్ణయం

హైదరాబాద్,సెప్టెంబర్7: తెలంగాణలో ఈ ఏడాది చివర్లో ఎన్నికలు జరగనున్నాయి. అయితే ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల పేర్ల ఖరారు ప్రక్రియను పూర్తి చేసి అధిష్టానానికి ఆ జాబితాను పంపించాలని కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ నిర్ణయం తీసుకుంది. అయితే 100 వంద నియోజవకవర్గాలకు ఒక్కో అభ్యర్థి పేరుతో ఈ జాబితాను పంపాలని నిర్ణయించింది. బుధవారం నాడు హైదరాబాద్‌లోని తాజ్‌కృష్ణ హోటల్‌లో కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ సమావేశమే.. ఈ అశంపై చర్చలు జరిపింది. కమిటీ ఛైర్మన్ మురళీధరన్‌తో సహా.. సభ్యులు మాణిక్‌రావ్ ఠాక్రే, ఉత్తమ్, రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క తదితర నేతలు పాల్గొన్నారు. అయితే మరో సభ్యుడు.. గుజరాత్ ఎమ్మెల్యే జిగ్నేశ్ మేవానీ ఆయన అనారోగ్యం కారణంతో ఈ సమావేశానికి హాజరు కాలేకపోయారు. అయితే ఈ సమావేశంలో భాగంగా 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఎమ్మెల్యే టికెట్ల కోసం అప్లై చేసుకున్న వారి వివరాలు, ప్రదేశ్ ఎన్నికల కమిటీకి ఇచ్చినటువంటి నివేదికలను నేతలను పరిశీలన చేశారు. ముందుగా స్క్రీనింగ్ కమిటీలో రాష్ట్రం నుంచి సభ్యులగా ఉన్న రేవంత్, ఉత్తమ్, భట్టీ.. వివిధ చోట్ల నుంచి టికెట్ల ఖరారు ప్రాథమ్యాల గురించి వివరించారు. ఆ తర్వాత రాష్ట్రంలో సామాజిక వర్గాల వారీగా టికెట్ల కేటాయింపు, మహిళలకు కేటాయించాల్సిన సీట్లు.. అలాగే యువతకు టికెట్లు వంటి తదితర అంశాలపై చర్చలు జరిపారు. అయితే ఎక్కడెక్కడ ఏ కేటగిరీ నాయకులకు అవకాశం ఇవ్వగలమనే దానిపై పరిశీలన చేశారు. మరో విషయం ఏంటంటే ఏఐసీసీకి పంపే జాబితాను అన్ని కోణాల్లో స్పష్టంగా నిర్ధారించి పంపాలని.. మెజార్టీ స్థానాల్లో ఒక్కటే పేరును సూచించేలా కసరత్తులు పూర్తి చేయాలని ఈ సమావేశంలో నిర్ణయానికి వచ్చారు. దాదాపు రెండు గంటలకు పైగా ఈ సమావేశం జరిగినప్పటికీ.. నియోజకవర్గాల వారిగా కసరత్తు పూర్తి కాలేదు. దీంతో మరోసారి సమావేశం కావాలని నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అభ్యర్థుల ఎంపిక కసరత్తు ఇంకా మొత్తం పూర్తి కాలేదని.. సమావేశంలో భాగంగా అన్ని అంశాలపై పరిశీలన చేశామని కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ ఛైర్మన్ మురళీధరన్ తెలిపారు. అయితే ఇది పూర్తి కావడానికి మరో రెండు వారాల పాటు సమయం పడుతుందని.. మెజార్టీ స్తానలకు ఒక్కటే పేరును పంపాలని నిర్ణయించినట్లు పేర్కొన్నారు. అయితే త్వరలోనే మరోసారి సమావేశం జరగనుందని వెల్లడించారు. ఇదిలా ఉండగా ఈ పీఈసీ సమావేశంలో వచ్చినటువంటి అభిప్రాయాలను సుధీర్ఘంగా చర్చించామని.. పీఈసీ సభ్యులతో సహా డీసీసీలు, మాజీ మంత్రులు అవాగే సినియర్ నాయకుల సలహాలను తీసుకున్నామని పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మాణిక్‌రావ్ ఠాక్రే పేర్కొన్నారు. ఇంకా చర్చించాల్సినవి కూడా చాలా ఉన్నాయని చెప్పారు. అభ్యర్థుల ఎంపికలో ఎలాంటి ప్రామాణికలను అనుసరించాలన్న దానిపై చర్చలు జరిపామని.. త్వరలోనే మరోసారి సమావేశమవుతామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు.

## నీటి గుంతలో పడి ఇద్దరు బాలురు మృతి

నిజామాబాద్,సెప్టెంబర్7: నిజామాబాద్ జిల్లా బాల్కొండ మండలం ఇత్వార్?పేటలో విషాదం చేటు చేసుకుంది.నీటి గుంతలో పడి ఇద్దరు బాలురు శరణ్? (4), నాస్తిక్? (5) మృతి చెందారు. వీడీసీ భవనం నిర్మాణం కోసం గుంతలు తవ్వగా.. అందులో వరదనీరు చేరింది. ఆడుకోవడానికి వెళ్లిన ఇద్దరు చిన్నారులు ఆ గుంతలో పడి మృత్యువాత పడ్డారు. అయితే గత మూడ్రోజుల నుంచి కురిసిన వాన వల్లే ఆ గుంతలో వరదనీరు చేరిందని.. అది గమనించని బాలురు ఆడుకుంటూ వెళ్లి అందులో పడ్డారని స్థానికులు చెబుతున్నారు. యితే తెలంగాణ వ్యాప్తంగా గత మూడ్రోజులు భారీగా వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. ముఖ్యంగా పలు జిల్లాల్లో భారీ వర్షాలు పడ్డాయి. నిజామాబాద్ జిల్లాలోనూ మూడ్రోజులు ఏకధాటి వాన కురిసింది. ఈ వానకు జిల్లా వ్యాప్తంగా పలు ప్రాంతాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. రైల్వేస్టేషన్, బస్టాండ్, వీక్లీ మార్కెట్, బోధన్ రోడ్డు సహా పలు రహదారులు వాన నీటితో నిండిపోయాయి. అలాగే రోడ్?సైడ్ ఉండే గుంతల్లో కూడా నీళ్లు చేరాయి. తగ్గుముఖం పడడంతో ఆడుకునేందుకు ఇవాళే బయటకు వస్తున్నారు. అలాగే తమ స్నేహితులతో కలిసి ఆడుకుందాం అని ఇవాళ శరణ్, నాస్తిక్?లు కూడా బయటకు వచ్చారు. అలా తమ ఫ్రెండ్స్?తో ఆడుకుంటూ.. ఆడుకోవడానికి వెళ్తాన్నావనుకున్నాను కానీ.. ఇలా మమ్మల్ని వదిలేసి శాశ్వతంగా వెళ్లిపోతావనుకులేదు చిన్నా అంటూ ఆ తల్లి కన్నీరుమున్నీరుగా విలపించిన తీరు చూపరులను కంటతడి పెట్టించింది. ఈ ఘటనపై స్థానికులు స్పందించారు. వర్షాలు కురిసిన ప్రతిసారి ఇలా పిల్లలు అయితే డ్రైనేజీల్లో కొట్టుకుపోవడం.. లేదా ఇలా నీటిగుంతల్లో పడి చనిపోవడం వంటి ఘటనలు జరుగుతున్నాయని అన్నారు. అధికారులకు, ప్రజాప్రతినిధులకు ఎన్నిసార్లు చెప్పినా తమ గోడు వినిపించుకోవడం లేదని వాపోయారు. ఇప్పుడూ ఈ ఇద్దరు పిల్లల మృతికి ఆ భవన యజమాని మాత్రమే కాకుండా.. అధికారులు కూడా బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## రుణ మాఫీ కింద కట్టింది కేవలం రూ.12 వేల కోట్లే

హైదరాబాద్,సెప్టెంబర్7: కాకతీయ యూనివర్సిటీ లో పీహెచ్డీ అడ్మిషన్స్ లో అవకతవకలు జరిగాయి అని ఎబివిపి, ఇతర బీసీ విద్యార్థి సంఘాలు ఆందోళన చేశాయని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. 10 మంది విద్యార్థులను టాస్క్ ఫోర్స్ పోలీస్ లు విచక్షణ రహితంగా కొట్టారు.. ఎమ్మెల్సీ అండదండలతో వీసీ రమేష్ బీఆర్ఎస్ కి తొత్తుగా వ్యవహరిస్తున్నారు అని ఆయన ఆరోపించారు. తెలంగాణ ఉద్యమంలో కూడా ఇలాంటి సంఘటనలు జరగలేదు అని ఈటెల రాజేందర్ అన్నారు. ఆ ఘనత కేసీఆర్ పాలన లోని రమేష్ కే దక్కింది.. అన్ని వర్సిటీలలో ఇలాంటి సంప్రదాయం వచ్చే అవకాశం ఉంది.. విద్యార్థుల డిమాండ్ కు మేము పూర్తిగా మద్దతు ఇస్తున్నాము అని ఆయన పేర్కొన్నారు. అయితే, ఈ ప్రభుత్వం మొత్తం రుణ మాఫీ చేశామని చెప్పడం శుద్ధ తప్పు అని ఈటెల అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం వల్ల తెలంగాణ రైతులు ఎగవేత దారులుగా మిగిలారు అని బీజేపీ ఎమ్మెల్యే ఈటెల రాజేందర్ అన్నారు. రుణ మాఫీ కింద కట్టింది 12 వేల కోట్ల రూపాయలు మాత్రమేనని ఆయన ఆరోపించారు. సమయానికి డబ్బులు చెల్లించక పోవడం వల్ల రైతుల వడ్డీ పెరిగి పోయింది.. మంత్రి హరీష్ రావు వాళ్ల మీద వీళ్ళ మీద నెపం మోపే ప్రయత్నం చేస్తున్నారు

# మరో డీఎంకే ఎంపీ అనుచిత వ్యాఖ్యలు



న్యూఢిల్లీ,సెప్టెంబర్7 సనాతన ధర్మాన్ని ఉద్దేశించి తమిళనాడు క్రీడా శాఖ మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలు దేశవ్యాప్తంగా ఇంకా రాజకీయ ప్రకంపనలు రేపుతూనే ఉన్నాయి. ఇదే సమయంలో మరో డీఎంకే నేత, ఎంపీ రాజా అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఉదయనిధి వ్యాఖ్యలను సమర్థిస్తూ సనాతన ధర్మాన్ని సామాజిక వ్యాధులతో పోల్చారు. మంచి హిందువు.. సముద్రం దాటి పరాయి దేశానికి వెళ్లకూడదు. మీ (మోదీ) పని ఎప్పుడూ ఎక్కడెక్కడికో వెళ్లడమే" అంటూ మోదీ విదేశీ పర్యటనలపై రాజా వ్యాఖ్యానించారు. మోదీ సనాతన ధర్మ సూత్రాలను ఉల్లంఘించారని ఆరోపణలు చేశారు. శంకరాచార్యుల సమక్షంలో ఢిల్లీలో సనాతన ధర్మంపై చర్చకు రావాలని బీజేపీ నేతలకు సవాల్? విసిరారు. దేశ రాజధానిలో ఈ చర్చకు తేదీని నిర్ణయించాలని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా సహా బీజేపీ నేతలకు డిమాండ్? చేశారు. 'విపక్ష కూటమి హిందూఫోబియా ప్రతిబింబిస్తోంది' ఇండియా కూటమి మానసికంగా దివాలా చెందిందని బీజేపీ ఆరోపించింది. డీఎంకే నేత రాజా చేసిన వ్యాఖ్యలు.. హిందూఫోబియాను ప్రతిబింబిస్తున్నాయని బీజేపీ ఆరోపించింది. డీఎంకే నేత చేసిన అనుచిత వ్యాఖ్యలపై ఎక్స్?(ట్విట్టర్?) వేదికగా కేంద్రమంత్రి ధర్మేంద్ర ప్రధాన్? ఘాటుగా స్పందించారు. "ఈసారి సనాతన ధర్మం గురించి చేసిన డీఎంకే నేత రాజా చేసిన వ్యాఖ్యలు.. దారుణమైనవి. ప్రతిపక్షాల 'ఇండియా' కూటమిని చుట్టుముట్టిన మానసిక దివాలాతోపాటు లోతుగా పాతుకుపోయిన హిందూఫోబియాను ఆ వ్యాఖ్యలు ప్రతిబింబిస్తున్నాయి" అంటూ తీవ్రస్థాయిలో మండిపడ్డారు. కాంగ్రెస్?తో పాటు వారి స్నేహితులు.. భారతదేశ మూలాలను ఎలా దూషిస్తున్నారో ప్రజలంతా చూస్తున్నారని అన్నారు. సనాతనమే శాశ్వతమైనదని, అదే సత్యమని తెలిపారు. సనాతనను డెంగ్యూ, మలేరియాతో పోల్చడంపై తమిళనాడు బీజేపీ అధ్యక్షుడు అన్నామలై మండిపడ్డారు. డీఎంకేలో %ణ% అంటే డెంగ్యూ, %వీ% అంటే మలేరియా, %ఖ% అంటే దోమ అని ఆ పార్టీని నిర్మూలించాల్సిన అవసరం ఉందన్నారు. అధికారం చేపట్టిన ఐదేళ్లలో తొలి ఏడాది సనాతనను వ్యతిరేకించారని, రెండో ఏడాది సనాతనను రద్దు చేయాలన్నారనీ మూడో ఏడాది నిర్మూలించాలని అనుకుంటున్నారని వ్యాఖ్యానించారు. 4–5 ఏడాదిల్లో మళ్లీ తాము హిందువులమే అని చెప్పుకుంటారనీ దశాబ్దాలుగా డీఎంకే ఇదే చేస్తుందని తెలిపారు. ఎన్నికలు వచ్చినప్పుడు వారు అమర్, అక్బర్, ఆంథోనీలాగా అవతారం ఎత్తుతారని, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇదే వ్యూహంతో 17 ఏళ్లుగా అపజయం పాలవుతున్నారని విమర్శించారు. సనాతన ధర్మాన్ని ఉద్దేశించి ఉదయనిధి స్టాలిన్? చేసిన వ్యాఖ్యలపై విపక్షాలు మౌనాన్ని మహారాష్ట్ర ముఖ్యమంత్రి ఏక్?నాథ్? శిందే ప్రశ్నించారు. ఎంతమంది స్టాలిన్?లు వచ్చినా.. సనాతన ధర్మాన్ని నిర్మూలించలేరని వ్యాఖ్యానించారు. హిందుత్వానికి వ్యతిరేకంగాగా ఇండియా కూటమి పార్టీలు ఒక్కటయ్యారని ఆయన ఆరోపించారు. వారి అసలు స్వరూపాలు ఇప్పుడు బయటపడుతున్నాయని ఆరోపణలు చేశారు. అయితే డీఎంకే నేతలు ఉదయనిధి స్టాలిన్, రాజా చేసిన వ్యాఖ్యలపై రాజకీయ దుమారం రేగుతున్న వేళ.. కాంగ్రెస్ పార్టీ స్పందించింది. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలన్న వ్యాఖ్యలతో తమ పార్టీ పూర్తిగా విభేదిస్తున్నట్లు పేర్కొంది. అన్ని మతాలను సమానంగా గౌరవించాలని తమ పార్టీ విశ్వసిస్తుందని తెలిపింది. ఇండియా కూటమిలోని ప్రతి సభ్యుడికి అన్ని విశ్వాసాలు, నమ్మకాలు, సంఘాలపై అపారమైన గౌరవం ఉన్నట్లు హస్తం పార్టీ పేర్కొంది. సనాతన ధర్మాన్ని ఉద్దేశించిన డీఎంకే నేతలు ఉదయనిధి స్టాలిన్, రాజా చేసిన వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు వివరణ కోరగా.. తమ పార్టీకి అన్ని మతాలపై సమానమైన గౌరవం ఉందని ఆ పార్టీ అధికార ప్రతినిధి పవన్ ఖేడా తెలిపారు. ఏ ఒక్కరు కూడా ఒక మతం కంటే మరొకటి తక్కువ అని భావించరాదని సూచించారు. ఇలాంటి వ్యాఖ్యలను రాజ్యాంగం కానీ, జాతీయ కాంగ్రెస్ కానీ అనుమతించవని పవన్ ఖేడా స్పష్టం చేశారు. సనాతన ధర్మాన్ని నిర్మూలించాలంటూ ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై ఎఫ్?ఐఆర్? దాఖలు చేయాలని పోలీసులకు ఆదేశించాలని ఢిల్లీకి చెందిన న్యాయవాది సుప్రీంకోర్టుకు అభ్యర్థించారు. సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన ఆదేశాల ప్రకారం ద్వేషపూరిత ప్రసంగాలు చేసినప్పుడు సుమోటాగా స్వీకరించి చర్యలు తీసుకోనందుకు గాను ఢిల్లీ, చెన్నై పోలీసులపై కోర్టు ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరారు. మరోవైపు, హిందూమతాన్ని ఉద్దేశించి తాను కించపరిచే విధంగా ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదని కర్ణాటక హోంమంత్రి జీ.పరమేశ్వర తెలిపారు. "మనమంతా హిందువులే. ఉదయం నిద్రలేవగానే గణపతిని స్మరించుకుంటాను. ఆ తర్వాత లక్ష్మీ శ్లోకం చదువుతాను. రోజూ నిద్రపోతున్నప్పుడు హనుమాన్ శ్లోకం చదువుతాను. బీజేపీ వాళ్లకు ఈ శ్లోకాలేం రావు. ఎవరికైనా వస్తే ఓ సారి చెబుతారా?" అంటూ సవాల్? విసిరారు. అయితే ఉపాధ్యాయ దినోత్సవం రోజు.. ఆయన ఓ పాఠశాలలో చేసిన వ్యాఖ్యలు వివాదాస్పదమయ్యాయి. "దేశంలో బౌద్ధ, జైన మతాలు పుట్టిన చరిత్ర ఉందన్నారు. అయితే హిందూ మతం ఎప్పుడు పుట్టింది? ఎవరు సృష్టించారు?" అని పరమేశ్వర వ్యాఖ్యానించారు. దీంతో ప్రతిపక్షం బీజేపీ తీవ్రస్థాయిలో పరమేశ్వరపై మండిపడింది. ఈ నేపథ్యంలో తాజాగా ఆయన వివరణ ఇచ్చారు.




# జవాన్‌పై పెరిగిన అంచనాలు

## సినిమాపై పాజిటివ్ టాక్

జీరో సినిమాతో డిజాస్టర్ అందుకున్న బీటౌన్ బాద్‌షా షారుఖ్‌ఖాన్ లాంగ్ గ్యాప్ తర్వాత పఠాన్ సినిమాతో సిల్వర్ స్క్రీన్‌పై గ్రాండ్ రీఎంట్రీ ఇచ్చాడని తెలిసిందే. ఎప్పుడొచ్చామన్నది.. కాదన్నయ్యా.. బుల్లెట్ దిగిందా లేదా అంటూ ఈ సినిమాతో మరోసారి తన స్టామినా ఏంటో బాక్సాఫీస్‌కు రుచి చూపించాడు. పఠాన్ సక్సెస్‌ను ఎంజాయ్ చేస్తూనే.. తాజాగా జవాన్ సినిమాతో ప్రేక్షకుల ముందు కొచ్చాడు. యాక్షన్ థ్రిల్లర్ జోనర్‌లో కోలీవుడ్ స్టార్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం భారీ అంచనాల మధ్య ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైంది. లేడీ సూపర్ స్టార్ నయనతార ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటించగా.. దీపికా పదుకొనే కీ రోల్ పోషించింది. మూవీ లవర్స్, ఫ్యాన్స్ అంచనాలకు తగ్గకుండా సినిమా సక్సెస్‌ఫుల్ టాక్‌తో స్క్రీనింగ్ అవుతున్నట్టు ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో అర్థమవుతోంది. జవాన్ బాద్ షా నుంచి వచ్చిన మరో పర్‌ఫెక్ట్ మాస్ ఎంటర్‌టైనర్ అని.. స్క్రీన్‌ప్లే, అనిరుధ్ రవిచందర్ అందించిన బీజీఎం, షారుఖ్ ఖాన్ కిల్లింగ్ పర్‌ఫార్మెన్స్ సినిమాను మరో లెవల్‌కు తీసుకెళ్లాయని ట్రేడ్ విశ్లేషకులు చెబుతున్నారు.

# ముమ్ముట్టి సినిమా పోస్టర్ విడుదల




మలయాళీ మెగాస్టార్ మమ్ముట్టి సినిమా వస్తోందంటే చాలు.. అటు మలయాళ ప్రేక్షకులతో పాటు.. ఇటు తెలుగు ప్రేక్షకులు అంచనాలు పెంచుకుంటారు. ఇక యాత్ర , ఏజెంట్ లాంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు మరింత దగ్గరయ్యాడు ఈ మెగాస్టార్. మమ్ముట్టి నటిస్తున్న తాజా చిత్రం భ్రమయుగం భూతకాలం ఈ చిత్రానికి దర్శకత్వం వహిస్తున్నాడు. ఇప్పటికే ఈ సినిమా నుంచి మోషన్ పోస్టర్ వదిలిన మేకర్స్ మమ్ముట్టి పుట్టినరోజు సందర్భంగా నేడు సాలిడ్ అప్‌డేట్ ఇచ్చారు. ఈ మూవీ నుంచి మమ్ముట్టి ఫస్ట్ లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ లుక్‌లో మమ్ముట్టి చాలా భయంకరంగా కనిపిస్తున్నాడు. ఇక కేరళలోని చీకటి యుగాల నేపథ్యంలో ఈ సినిమా ఉండనున్నట్లు తెలుస్తుంది.

# వినోదంగా సాగిన మిస్టర్, మిస్ పోలిశెట్టి


మూడేళ్ల విరామం తర్వాత అనుష్క నటించిన సినిమా కావడం.. 'జాతిరత్నాలు' వంటి విజయం తర్వాత నవీన్ పోలిశెట్టి చేసిన సినిమా కావడం.. నిర్మాణంలో రాజీ అంటూ తెలియని యూవీ క్రియేషన్స్‌వాళ్లు నిర్మించిన సినిమా కావడం.. ఈ కారణాలవల్ల ఈ సినిమాపై నిర్మాణంలోవున్నప్పట్నుంచీ అంచనాలు పెరిగాయి. నాన్నకు దూరమై బాధపడుతున్న అమ్మతో కలిసి పెరిగిన కూతురు అన్విత. ఈ కారణం చేత తనకు పెళ్లిపై సదాభిప్రాయం ఉండదు. పెళ్లి చేయాలని తల్లి ఎంత ప్రయత్నించినా అన్విత మాత్రం ఒప్పుకోదు. ఓరోజు తనకు తల్లి కూడా దూరమవుతుంది. ఉన్న ఒక్క తోడు దూరమవ్వడంతో అన్విత ఒంటరి తనాన్ని భరించలేకపోతుంది. అమ్మ చెప్పినట్టు పెళ్లి చేసుకుంటే, బయటనుంచి వచ్చే ఆ ప్రేమలో నిజం ఉంటుందో ఉండదో!? అనే భయం, అనుమానం. అందుకే అమ్మలేని లోటును అమ్మ అయ్యి తీర్చుకోవాలనుకుంటుంది. పెళ్లితో, శారీరక సంబంధంతో నిమిత్తం లేకుండా వైద్య సహాయంతో తల్లి కావాలని నిర్ణయించుకుంటుంది. తన నిర్ణయాన్ని గౌరవించి, సహకరించే వ్యక్తి కోసం వెతుకుతుంది. ఆ ప్రయత్నంతో తనకు స్టాండప్ కామెడీ చేసుకునే సిద్ధూ తారసపడతాడు. విషయం చెప్పకుండా అతనితో స్నేహం చేస్తుంది. అతనేమో అన్వితను ప్రేమిస్తాడు. అన్వితకు కావాల్సింది కేవలం సిద్ధూ స్పెరమ్. సిద్ధూకి కావాల్సింది అన్విత. మరి తర్వాత ఏం జరిగింది? అనేది మిగిలిన కథ. జీవితం ఒక్కసారి చేదుని రుచిచూపిస్తే.. ఇక ఎదురయ్యే ప్రతి అనుభవం చేదుగానే ఉంటుందేమోనని భ్రమించే ఓ అమ్మాయి కథ ఇది. వివాహబంధం పేరుతో బయటనుంచి వచ్చే ప్రేమను నమ్మలేక తనలో తానే ప్రేమను




వెతుక్కోవాలని తాపత్రయపడే ఓ అమాయక కూతురు కథ ఇది.. మొత్తంగా ఇది అన్విత కథ. దర్శకుడు సినిమా కథ పరంగా ప్రధాన పాత్ర అనుష్కది. ప్రధాన బలం మాత్రం నవీన్ పోలిశెట్టి. ఓ విధంగా అతనికిది టైలర్‌మేడ్ కేరక్టర్. దానికి తగ్గట్టే తనది స్టాండప్ కమెడియన్ పాత్ర కావడంతో సినిమా ఆద్యంతం నవ్విస్తూ అద్భుతంగా ఎంటర్‌టైన్ చేశాడు. ఒక్కసారి పరిచయమైతే వదులుకోలేని వ్యక్తులు కొందరుంటారు. అలాంటి వ్యక్తిగా కనిపిస్తాడు ఇందులో నవీన్ పోలిశెట్టి. సినిమా మొత్తాన్ని వీరిద్దరే భుజాలపై మోశారని చెప్పాలి. నవీన్ తండ్రిగా మురళీశర్మ కూడా బాగా మెరిశాడు. ఈ జనరేషన్‌కి తగ్గ మంచికథ ఇది. ప్రథమార్థం వినోదంతో అప్పుడే అయిపోయిందా? అనిపించింది. ద్వితీయార్థం మాత్రం కథ సీరియస్ మోడ్‌లో సాగడంచేత కాస్త నిదానించినట్లు అనిపిస్తుంది. మొత్తం మీద సినిమా మాత్రం బావుందన్న టాక్ వచ్చింది.

# వరుస ఆఫర్లతో శ్రీలీల బిజీ


ఏ హీరోయిన్ కీ దక్కని అదృష్టం శ్రీలీలకు దక్కింది. వరసగా ఆఫర్లు ఆమెకు క్యూ కడుతున్నాయి. స్టార్ హీరో, యంగ్ హీరో అనే తేడా లేకుండా అందరి పక్కన ఛాన్స్ కొట్టేసింది. ఆమె ఎంపికైన సినిమాలన్నిం టిలోనూ వరసగా నటిస్తూ బిజీ బిజీగా గడుపుతోంది. వాటిలో కొన్ని షూటింగ్స్ పూర్తి కాగా, అవి విడుదలకు రెడీ అవుతున్నాయి. విడుదలకు రెడీగా ఉన్న చాలా సినిమాల్లో శ్రీలీల హీరోయిన్ గా నటించింది. చాలా మంది హీరోలు తమ సినిమాలను పెద్ద పండగల సమయంలో విడుదల చేయాలని అనుకుంటూ ఉంటారు. ఆ సమయంలో విడుదల చేసి, మూవీకి పాజిటివ్ టాక్ వస్తే, కాసుల వర్షం కురవడం ఖాయం అని నమ్ముతుంటారు. పెద్ద హీరోల సినిమాలు దాదాపు పండలకే విడుదల అవుతాయి. ఇప్పుడు ఐదుగురు హీరోలు ఐదు పెద్ద పండలను టా÷-గ్గ్ం÷ట్ చేశారు. ఇప్పుడు ఐదు పండగలకు విడుదలయ్యే సినిమాల్లో హీరోలు మారినా, హీరోయిన్ మాత్రం శ్రీలీల కామన్. ఇలాంటి అరుదైన ఫీట్ ఏ హీరోయిన్ కి దక్కలేదేమో. ముందు వినాయక చవితి పండగకు స్కంద మూవీ విడుదల అవుతోంది. రామ్ హీరో కాగా, శ్రీలల హీరోయిన్. ఈ సినిమా బోయపాటి దర్శకత్వం వహిస్తున్నారు. ంబెనీ ఫీ।జీట - బికినీ తో పిచ్చెక్కిస్తున్న హాట్ బ్యూటీ ఇక, ఆ తర్వాతి పండగ దసరా. ఈ పండగకు భగవంత్ కేసరి విడుదల అవుతుంది. ఈ మూవీ లో బాలకృష్ణ హీరోగా చేస్తున్నారు. అనిల్ రావిపూడి దర్శకత్వం వహిస్తున్నారు. అయితే, ఈ మూవీలో శ్రీలల కీలక పాత్ర పోషిస్తుంది. ఆమె పాత్ర ఆధారంగానే సినిమా ఉంటుందని తెలుస్తోంది. కాజల్ మరో హీరోయిన్. ఆ తర్వాతి పండగ దీపావళి. ఈ పండగకు యంగ్ హీరో, మెగా మేనల్లుడు వైష్ణవ్ తేజ్ హీరోగా ఆది కేశవ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలోనూ హీరోయిన్ శ్రీలీలే కావడం విశేషం. ఇక, ఆతర్వాత క్రిస్మస్ పండగ రానుంది. ఆ సమయంలో నితిన్ ఎక్స్ ట్రాడ్నరీ మూవీ విడుదల అవుతుంది. ఈ మూవీలో నితిన్ సరసన శ్రీలీల నటిస్తోంది. ఆ తర్వాత తెలుగువారి అతి పెద్ద పండగ సంక్రాంతి. ఈ పండగకు ఫ్యాన్స్ ఎప్పటి నుంచో ఎదురుచూస్తున్న గుంటూరు కారం విడుదల కానుంది. ఈ మూవీలో మహేష్ సరసన కూడా శ్రీలీల నటిస్తోంది. పూజ హెగ్డే చేయాల్సిన రోల్, శ్రీలీలకు దక్కింది. ఈ కారణం చేతనే ఈ మూవీ ఆలస్యమౌతూ వచ్చింది.





# భారీ రేంజ్‌లో పుష్ప-2 షూటింగ్

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా,సుకుమార్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న సినిమా పుష్ప2. ఈ సినిమా త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ మూవీ ఎప్పుడెప్పుడు ప్రేక్షకుల ముందుకు వస్తుందా అని ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. అయితే, వచ్చే ఏడాది మార్చిలో వచ్చే అవకాశం ఉందనే ప్రచారం అయితే జరుగుతోంది. కాగా, తాజాగా ఫ్యాన్స్ ఖుషీ అయ్యే ఓ వీడియో బయటకు వచ్చింది. పుష్ప2 లొకేషన్ నుంచి ఓ వీడియో ప్రస్తుతం బయటకు వచ్చింది. ఆ వీడియోలో ఒక పెద్ద ఓపెన్ ప్లేస్ ఉంది. అందులో కొన్ని వందల లారీలు ఉన్నాయి. పుష్ప మొదటి భాగం చూసినవారికి ఈ లారీలు ఎందుకు అనే ఓ క్లారిటీ వచ్చేస్తుంది. పుష్ప ఈ లారీల్లోనే ఎర్ర చందనం దుంగలను తలరిస్తూ ఉంటారు. కాగా, ఈ వీడియో చూసిన తర్వాత, సెకండ్ పార్ట్ ఏ రేంజ్ లో ఉంటుందో స్పెషల్ గా చెప్పాల్సిన అవసరం లేదు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట వైరల్ గా మారింది. మొదటి భాగంలో మించిన స్మగ్లింగ్ ఐడియాలను ఇందులో చూపించనున్నారనే విషయం అర్థమౌతోంది. పుష్ప మొదటి భాగంలో అల్లు అర్జున్ నటనతో పాటు, ఈ డిఫరెంట్ స్మగ్లింగ్ ఐడియాలు కూడా అందరినీ ఆకట్టుకున్నాయి. సెకండ్ పార్ట్ అంతకు మించి ఎ÷-లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఇక, పుష్ప మూవీలో అల్లు అర్జున్ నటను అందరూ ఫిదా అయిపోయారు. అందుకే ఏకంగా ఆయనకు జాతీయ ఉత్తమ నటుడి అవార్డు కూడా వచ్చింది.



# కల్కిలో ఆర్జీవీ, రాజమౌళి..

## సోషల్ మీడియాలో వైరల్!

పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నటిస్తోన్న చిత్రం 'కల్కి 2898 ఏడీ'. ఇన్ని రోజులు ప్రాజెక్ట్-కె పేరుతో నిర్మించిన ఈ మూవీ టైటిల్‌ను ఇటీవలే మేకర్స్ రివీల్ చేశారు. ఈ చిత్రాన్ని నాగ్ అశ్విన్ దర్శకత్వంలో తెరకెక్కిస్తున్నారు. అయితే బాలీవుడ్, కోలీవుడ్ నుంచి అగ్రతారలు సైతం ఈ మూవీలో కీలక రోల్స్ చేస్తున్నారు. అమితాబ్, కమల్ హాసన్ నటించినున్నట్లు ఇప్పటికే ప్రకటించిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా ఈ చిత్రానికి సంబంధించి మరో క్రేజీ అప్‌డేట్ వినిపిస్తోంది. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్స్ కూడా ఈ చిత్రంలో కనిపించనున్నారనేది లేటెస్ట్ టాక్. అదేంటో తెలుసుకుందాం.ప్రభాస్ కల్కి చిత్రంలో టాలీవుడ్ డైరెక్టర్స్ రాంగోపాల్ వర్మ గెస్ట్ రోల్ పోషిస్తున్నరంటూ వార్తలొస్తున్నాయి. ఇప్పటికే రాజమౌళి సైతం నటిస్తున్నారంటూ కొన్ని రోజులుగా ప్రచారం జరుగుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో కొత్తగా ఆర్జీవీ పేరు తెరపైకి రావడం మరింత ఆసక్తిగా మారింది. అంతే కాకుండా ఇప్పటికే వీరిద్దరు తమ పాత్రకు సంబంధించిన షూటింగ్ పూర్తి చేసినట్లు సమాచారం.

అయితే దీనిపై మేకర్స్ నుంచి ఇప్పటివరకు ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. మరీ దీనిపై వారు ఎలా స్పందిస్తారో వేచి చూడాల్సిందే. ఏదేమైనా సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్‌లో వైరలవుతోంది. కాగా.. సైన్స్ ఫిక్షన్ నేపథ్యంలో తెరకెక్కుతున్న ఈ సినిమాలో ప్రభాస్ సరసన బాలీవుడ్ భామ దీపిక పదుకొణె నటిస్తోంది.

# అప్పుడు బాలకృష్ణ.. ఇప్పుడు అక్షయ్..


హైదరాబాద్: ఈ మధ్య కథలన్నీ గోల్డ్ మైన్స్, బొగ్గు గనుల చుట్టూ తిరుగుతున్నాయి. ఆ పరంపరలో మరో సినిమా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. జయాపజయాలతో సంబంధం లేకుండా వరుస సినిమాలతో అలరిస్తున్న నటుడు అక్షయ్ కుమాంఅంతేకాదు, బయోపిక్‌లలో నటించడంలోనూ ముందుంటారు. ఇటీవల 'ఓఎంజీ2'తో మంచి విజయాన్ని అందుకున్న ఆయన ఇప్పుడు మరో ఆసక్తికర చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వస్తున్నారు. టిను సురేష్ దేశాయ్ దర్శకత్వంలో అక్షయ్ నటించిన తాజా చిత్రం 'మిషన్ రాణిగంజ్' (%వీఱంంఅశీఅ ఋఅఅస్త్రుఅం%). బొగ్గుగని నేపథ్యంలో సాగే రెస్క్యూ ఆపరేషన్ ఆధారంగా ఈ సినిమాను తెరకెక్కించారు. తాజాగా ఈ చిత్ర ఫస్ట్‌లుక్‌ను విడుదల చేయగా, నెటిజన్లు అందరూ గతంలో నటించిన బాలకృష్ణ మూవీకి లింక్ పెడుతున్నారు. 1993లో కోదండరామిరెడ్డి దర్శకత్వంలో బాలకృష్ణ నటించిన చిత్రం 'నిప్పురవ్వవిజయశాంతి కథానాయిక మాత్రమే కాదు, నిర్మాత భాగస్వామిగానూ వ్యవహరించారు. రాణి గంజ్ బొగ్గు గనుల్లో జరిగిన ప్రమాద సంఘటన ఆధారంగా కథను సింగరేణి మైన్స్ బ్యాక్ డ్రాప్‌నకు మార్చి 'నిప్పురవ్వ'ను తెరకెక్కించారు. ఎన్నో అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా బాక్సాఫీస్ వద్ద ఆశించిన మేర మెప్పించలేకపోయింది. అయితే, బాలకృష్ణ నటన, రెస్క్యూ ఆపరేషన్ సన్నివేశాలు సినిమాకు హైలైట్‌గా నిలిచాయి. అంతేకాదు, విమర్శకుల ప్రశంసలూ అందుకున్నాయి. ఇప్పుడు అక్షయ్ దాన్నే పూర్తి స్థాయి మూవీగా వాస్తవికతకు మరింత దగ్గరగా తీశారు. కథ పరంగా కొన్ని మార్పులు ఉన్నా, కొన్ని సారుప్యతలు కచ్చితంగా ఉంటాయని అంటున్నారు. 1989లో 'రాణిగంజ్' బొగ్గు గనుల్లో మైనింగ్ వర్క్ జరుగుతుండగా, ఒక్కసారిగా నీళ్లు వచ్చేశాయి. మైనింగ్ ఇంజినీర్ అయిన జస్వంత్‌సింగ్ గిల్ (అక్షయ్‌కుమార్), పోలీస్ ఇన్‌స్పెక్టర్ అమర్ జోషిలు తమ ప్రాణాలను సైతం పణంగా పెట్టి, కార్మికులను ఎలా కాపాడారన్న ఇతివృత్తంతో ఈ సినిమా సాగుతుంది. 'రాణిగంజ్' బొగ్గు గని ప్రమాద సమయంలో 220 మంది కార్మికులు రాత్రి విధుల్లో ఉన్నారు. ప్రమాద వార్త తెలియగానే 149 మంది మైనింగ్ నుంచి బయటకు రాగా, మరో 64 మంది రెస్క్యూ సిబ్బంది కాపాడింది.



# బిశ్రీ లక్కాకులమ్మ అమ్మ వారిని దర్శించుకున్న జేస్సార్

అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలి సురేందర్ రెడ్డి







హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- హుస్నాబాద్ నియోజకవర్గం భీమదేవరపల్లి మండలం గట్ల నర్సింగపూర్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు పైడిపెల్లి పృథ్వీరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో శ్రీ లక్కాకులమ్మ అమ్మ వారిని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి గారు దర్శించుకుని మొక్కులు సమర్పించుకున్నారు.ఈ సందర్భంగా సురేందర్ రెడ్డి మాట్లాడుతూ కోరిన కోర్కెలు తీర్చే లక్కకులమ్మ అమ్మ వారిని దర్శించుకోవడం ఎంతో సంతోషంగా ఉందని,అమ్మ వారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు.బీజేపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆలయ అభివృద్ధి ప్రత్యేక నిధులు మంజూరు చేస్తామని తెలిపారు.అనంతరం జె ఎస్ అర్ గారిని ఆలయ కమిటీ సభ్యులు శాలువ తో సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బీజేపీ ఎల్కతుర్తి మండల అధ్యక్షులు కుడితాడి చిరంజీవి,శ్రీ రామోజు శ్రీనివాస్,మోలుగు సంపత్,అంగిడి చంద్రబాబు, మొండెడ్ల ఉదయ్, సంకెళ్ళ అనిల్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

# మంథని నియోజకవర్గ పలు కుటుంబాలను పరామర్శించి, ఆర్థిక సహాయం అందజేసిన ( బి అర్ ఎ ఎస్)రాష్ట్ర నాయకులు, కాటారం (పి ఎ సి ఎస్) చైర్మన్ చల్లా నారాయణ రెడ్డి





పెద్దపల్లి మంథని జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్ :- మలహార్ రావు మండలం తాడిచర్ల గ్రామ వాస్తవ్యులు ఈనాడు దినపత్రిక విలేకరి బాణాల రాజమల్లు తల్లి లక్ష్మి గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతుండగా వారిని పరామర్శించి,
వారు త్వరగా కోలుకోవాలని వైద్య ఖర్చుల నిమిత్తం ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.కాటారం మండలం ఇబ్రహీంపల్లి గ్రామానికి చెందిన మంతెన రమేష్ కూతురు అనారోగ్యంతో బాధపడుతుండగా పరామర్శించి ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# బీసీ సింహగర్జనను విజయవంతం చేయండి

- బీసీ సంక్షేమ సంఘం నాయకుల పిలుపు



హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి మండల కేంద్రంలో బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు శ్రీరామోజు రాజు కుమార్ అధ్యక్షతన మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేయనైనది. బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపుమేరకు 10న హైదరాబాదులో జరిగే బీసీ సింహ గర్జనను విజయవంతం చేయాలని ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎన్నం ప్రకాష్ మరియు రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 60 శాతం ఉన్న బీసీలు సామాజికంగా, రాజకీయంగా, ఆర్థికంగా వెనుకబడి పోతున్నారు. చట్టసభల్లో బీసీలకు దామాషా పద్ధతిలో దక్కాల్సిన వాట దక్కడం లేదని అందుకు బీసీ సబ్బండ కులాలు ఐక్య పోరాటం చేయాలన్నారు. రాష్ట్రంలోని వివిధ పార్టీలలో బీసీలకు సీట్లు ఇచ్చేవిధంగా సత్తా చాటాలన్నారు. మండలం నుండి 2000 మందిని తరలి రావాలన్నారు.అనంతరం బిసి సింహగర్జన గోడపత్రికను ఆవిష్కరించారు. గీకురు రవీందర్ ను రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా నియమించినందుకు పలువురు బీసీ సంఘం నాయకులు హర్షం వెలిబుచ్చుతూ, శాలువాతో సన్మానించారు. ఈ సమావేశంలో నాగుల కనకయ్య గౌడ్ జిల్లా అధ్యక్షులు, నారోజు రాకేష్ , ఎం.ఎస్ ఆనంద్, బుర్ర శ్రీనివాస్, చేల్పూరి విష్ణమాచారి, కుల సంఘాల అధ్యక్షులు తాళ్ల పెల్లి తిరుపతి, కంది శంకర్, అల్లేపు సంపత్, నిలుగొండ బిక్షపతి, ఉప సర్పంచ్ తోట సతీష్, మోర ప్రవీణ్, కంది నాగరాజు, చెరుకు సంజీవ్, జక్కుల బాబు, ముంజ ప్రకాష్, కూన కిట్టు,గట్టు ప్రశాంత్, కొత్తూరు రమేష్, చెప్యాల సంతోష్, బొమ్మగాని వెంకటేష్, ఎ.బి.చారి, బొల్లి రవి తదితరులు పాల్గొన్నారు.

# పిట్ట కొంచెం కూత గనం

తల్లిదండ్రుల సంకల్పం నెరవేరింది ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం దక్కింది




హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- ఏది తనంతటి తానై నీ దరికి రాదు, శోధించి సాధించాలి అనేది అక్షరాల ఈ చిన్నారులు చిన్న వయసులోనే నిజం చేసి చూపించారు.సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కు చెందిన సురేష్, కావ్యలు బేకరీ నడిపిస్తూ జీవనం సాగిస్తున్నారు. వీరికి ఇద్దరు కుమార్తెలు, కరోనా టైం లో స్కూళ్లకు సెలవు కావడం చేత, పిల్లలకు ఏదో నేర్పాలి అనే సంకల్పంతో తన తల్లి మూడు సంవత్సరాల తన పెద్ద కూతురు ఆరోహికి ప్రతిరోజు 3 నుంచి 5 చొప్పున ప్రపంచ దేశాల రాజధానులను తన కూతురుకు చెప్పుతూ రాయించడం జరిగింది. అలా ప్రతిరోజు ఖాళీగా ఉన్న సమయంలో చెప్పగా, ఐదు రోజుల్లోనే 190 దేశాల యొక్క రాజధాలను ఆరోహి పర్ఫెక్ట్ గా నేర్చుకుంది ఇలా చిన్న వయసులో నేర్చుకున్న తన కూతురు ప్రతిభను ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో రికార్డ్ కావాలని తన తల్లి, ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డ్ ఆన్లైన్లో తన కూతురు ఆరోహి పేరు నమోదు చేశారు,ఆన్లైన్లో టైమర్ను పెట్టి ఆరోహిని ప్రపంచ దేశాల రాజధానుల క్యూస్షన్లను అడగగా ఐదు నిమిషాల 30 సెకండ్లలో 195 ప్రపంచ దేశాల రాజధాని చెప్పి ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించింది, భారతదేశంలోని 28 రాష్ట్రాల పేర్లు ఒక నిమిషం 28 సెకండ్ల, ఫ్రీడమ్ ఫైటర్ ల పేర్లు నాలుగు నిమిషాలలో చెప్పింది.అలాగే తన చిన్న కూతురు అయిన ఆరోషి మూడున్నర సంవత్సరాల వయసులో ఇండియన్ బుక్ ఆఫ్ రికార్డులో స్థానం సంపాదించుకుంది.

# ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికే రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్ర

మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్




హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత, బిజెపి వాట్సాప్ యూనివర్సిటీ కాంగ్రెస్ అగ్ర నేత రాహుల్ గాంధీని అసమర్థుడని చూపించే ప్రయత్నం చేసిందని కాంగ్రెస్ నేత, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ భారత్ జొడో యాత్ర పూర్తి చేసి సంవత్సర కాలం గడిచిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే ప్రవీణ్ రెడ్డి, పార్టీ శ్రేణులతో కలిసి పొన్నం ప్రభాకర్ పాదయాత్ర నిర్వహించారు. దేశం కోసం ప్రాణ త్యాగాలు చేసిన గొప్ప కుటుంబం నుంచి వచ్చిన రాహుల్ గాంధీని బిజెపి వాట్సాప్ స్కూల్ ద్వారా విమర్శల్లోకి తీసుకువచ్చే ప్రయత్నం చేసిందని పొన్నం ప్రభాకర్ మండిపడ్డారు. ఇద్దరు గుజరాతిలైన మోడీ, అమిత్ షాలు మరో ఇద్దరు గుజరాతీలైన ఆదాని, అంబానికి దేశాన్ని అమ్మేస్తుంటే, దేశాన్ని కాపాడుకోవడానికి, ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి రాహుల్ గాంధీ భారత్ జోడోయాత్రను నిర్వహించారన్నారు.హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో ప్రజలు మార్పు తీసుకువచ్చారని, ఇప్పుడు తెలంగాణలో కాంగ్రెస్ పార్టీని గెలిపించి రాహుల్ గాంధీ పాదయాత్రకు సార్థకతను చేకూర్చాలన్నారు. మేక్ ఇన్ ఇండియా అన్న ప్రధాని మోడీ ఇప్పుడు ఇండియా కూటమికి భయపడి ఇండియా పేరునే మార్చి విద్వేషాలను రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. అటు కేంద్రంలో ప్రధాని మోడీ, ఇటు రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ లు అప్రజాస్వామికంగా, ప్రజల గొంతుకను అణిచివేస్తూ నియంతృత్వ పరిపాలన చేస్తున్నారనే విషయాన్ని ప్రజలు గమనించాలన్నారు.

# మానకొండూర్ గడ్డ రసమయి అడ్డా

- జిల్లా నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్



జానవాహిణి మానకొండూర్ ప్రతినిధి :- వచ్చే ఎన్నికల్లో బిఆం ్ఎస్ పార్టీ హిట్రిక్ విజయం సాధిస్తుందని తిరుగులేని మెజార్టీతో గెలిపిస్తుందని మానకొండూరు నియోజకవర్గం లో డాక్టర్ రసమయి బాలకిషన్ మూడోసారి భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని జిల్లా నాయకులు ఎరుకల శ్రీనివాస్ గౌడ్, ధీమా వ్యక్తం చేశారు. సంక్షేమ పథకాల్లో రాష్ట్రం అగ్రస్థానంలో ఉందని ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు బిఆర్ఎస్ ప్రభుత్వం నెరవేర్చిందని అన్నారు ఎన్నికలు సమీపిస్తున్నందున ఊర్లోకి కొత్త కొత్త వ్యక్తులు వచ్చి ఉద్దెర హామీలు ఇస్తారని ప్రజలు వాటిని నమ్మొద్దని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి పార్టీ బిఆర్ఎస్ పార్టీ అని అన్నారు ప్రతిపక్ష పార్టీలు గ్రామాల్లో చేస్తున్న దుష్ప్రచారాలను బిఆర్ఎస్ నాయకులు సమర్థవంతంగా తిప్పుకొట్టాలని సూచించారు.

# వామ్మో.. జర జాగ్రత్త - ఆదమరిస్తే.... అంతే





హుస్నాబాద్ జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల భానుబాబు :- చిగురుమామిడి మండలంలోని రేకొండ గ్రామములో నిత్యం వందలాది ప్రజలు వాహనాలు ఇదే రోడ్ పై రాక పొకలు సాగిస్తుంటాయి ఇదే రోడ్ పై ఇందిరా గాంధీ విగ్రహం మూడు ప్రధాన కూడలి వద్ద బస్టాండ్ ను అనుకొని వున్న రోడ్ మీద పెద్ద భయంకరమైన గుంత వుంది ఎవరైనా అద మరిస్తే ప్రాణాలు పోయే ప్రమాదం వుంది కావున గ్రామ పంచాయతీ సర్పంచ్ పాలక వర్గం సంబంధిత అధికారు లు దానిపై దృష్టి వుంచి తక్షణమే స్పందించి దానిని మూసివేసి ప్రజల ప్రాణాలను కాపాడాలని రేకొండ గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# రామగిరి మండల యూత్ (బిజేయైఎం) అధ్యకునిగా కొండు లక్ష్మణ్ నియామకం



పెద్దపల్లి రామగిరి జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ అల్లేపూ రమేష్ :- భారతీయ జనతా పార్టీ రామగిరి మండల(బిజేయైఎం)అధ్యక్షుడిగా కొండు లక్ష్మణ్ నియామకమయ్యారు.కొండు లక్ష్మణ్ మాట్లాడుతూ నాపై నమ్మకంతో బి జె యై ఎం అధ్యక్షుడిగా నన్ను నియమించిన రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్ రెడ్డి కి నా తోటి బీజేపీ నాయకులకు కార్యకర్తలకు ధన్యవాదములు తెలియజేశాడు.

# వికారాబాద్ లో భారత్ జోడోయాత్ర

## హాజరైన నేతలు ముఖ్య నాయకులు







వికారాబాద్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 7 జనవాహిణి :- కాంగ్రెస్ యువనేత రాహుల్ గాంధీ భారత్ జోడో పాదయాత్ర పూర్తి చేసి ఒక సంవత్సరం పూర్తి అయినందున వికారాబాద్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారత్ జోడో పాదయాత్ర సమ్మేళన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా స్థానిక వికారాబాద్ ఆలంపల్లి దర్గా వద్ద నుండి మొదలైన పాదయాత్ర వికారాబాద్ ప్రధాన రోడ్డు గుండా సాగుతూ బి జె ఆర్ చౌరస్తా వరకు సాగింది ఈ సందర్భంగా నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొనడం జరిగింది ఈ కార్యక్రమ ముఖ్య అతిధిగా ఏఐసీసీ సెక్రటరీ, కేరళ రాష్ట్ర శాసనసభ్యులు విష్ణునాద్ పాల్గొన్నారు.అదేవిదంగా మాజీ మంత్రి గడ్డం. ప్రసాద్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు రామ్మోహన్ రెడ్డి మరియు జిల్లా ముఖ్య నాయకులు పాల్గొన్నారు భారతదేశాన్ని విచ్ఛిన్నం చేసే ప్రయత్నం జరుగుతుంది అని కాంగ్రెస్ పార్టీ అది జరణీయదని అన్ని కుల, మతలకు అతీతంగా భారత్ ను ఏకతటిపైకి తీస్కొని రావడానికి రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ను చేసారని అదేవిదంగా తెలంగాణ లో అధికారంలోకి రాబోయే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని ఈ నెల 17న తెలంగాణ రాష్ట్రన్ని ఇచ్చిన శ్రీ. సోనియా గాంధీ తెలంగాణ గడ్డపై అడుగు పెడుతున్నారనీ వారిని ప్రతి ఒక్కరూ సాధారంగా ఆహ్వానించి ఆదరించాలని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు .సుధాకర్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ, కిషన్ నాయక్, రఘువీర రెడ్డి,రఘుపతి రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేష్, రవీందర్, నర్సింగ్ నాయక్, విజయ్ భాస్కర్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు కృష్ణ రెడ్డి,కౌన్సిలర్ లు మురళి,సీనియర్ నాయకులు రాములు,కమల్ రెడ్డి,దుద్యాల.లక్ష్మణ్,నర్సిములు, వెంకట్ రెడ్డి, పరశురాం నాయక్,శ్రీనివాస్ ముదిరాజ్, సంతోష్,నిఖిల్ రెడ్డి,అబ్దుల్ రాజాక్, జంగయ్య, బుచ్చయ్య, రత్నం, యాదగిరి, హాజీ పాషా, కాలీద్, విజయ్ కుమార్, నరేందర్, మహేందర్, అమన్ తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ ను కలిసిన మంత్రి మహేందర్ రెడ్డి







వికారాబాద్ జిల్లా ప్రతినిధి (సెప్టెంబర్ 7 జనవాహిణి :- రాష్ట్ర సమాచార పౌర సంబంధాలు మరియు గనులు, భూగర్భ వనరుల శాఖ మంత్రి పట్నం మహేందర్ రెడ్డి ని కలిసిన తెలంగాణ రాష్ట్ర విద్యా మౌలిక సదుపాయాలు సంక్షేమ అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్ నాగేందర్ గౌడ్.నాగేందర్ గౌడ్ జన్మదినాన్ని పురస్కరించుకొని మంత్రి మహేందర్ రెడ్డి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.బొకే, శాలువాతో సన్మానించారు. రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ని రాష్ట్ర సమాచార, పౌర సంబంధాలు మరియు గనుల శాఖ మంత్రి డాక్టర్ పట్నం మహేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు.ఇటీవల పట్నం మహేందర్ రెడ్డి మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి బాధ్యతలను స్వీకరించిన విషయం విధితమే.ఈ తరుణంలో కేటీఆర్ విదేశీ పర్యటనలో ఉన్నారు. విదేశాల నుంచి తిరిగి వచ్చిన కేటీఆర్ ను మహేందర్ రెడ్డి ఆయన స్వగృహంలో కలిశారు. పరస్పరం శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. కష్టానికి ప్రతిఫలంగా మహేందర్ రెడ్డికి మంచి రోజులు వచ్చాయని కేటీఆర్ వ్యాఖ్యానించారు. జిల్లాలో పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. మంత్రి మహేందర్ రెడ్డితో ఉన్న తాండూర్ సీనియర్ నాయకుడు కర్ణం పురుషోత్తం రావుకు కేటీఆర్ మీకు మంచి రోజు వస్తాయని అన్నారు. పార్టీ కోసం పనిచేసిన ప్రతీ ఒక్కరికి మంచి అవకాశాలు వస్తాయని కేటీఆర్ అన్నారు.

# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు





భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవాహిణి ప్రతినిధి :- శ్రీకృష్ణాష్టమి వేడుకల్ని మణుగూరు షిర్డీసాయి బాబా అన్నదానం సత్రంలో మణుగూరు విశ్వహిందూ పరిషత్తు %ఢ% గీతాధర్మప్రచారసేవాసమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈరోజు కార్యక్రమంలో భాగంగా శ్రీకృష్ణ పరమాత్మ అష్టోత్తర శతనామార్చన పూజ. పంచామృతాలు,పండ్ల రసాలు తోని అభిషేకం చేసి నిర్వహించారు.అనంతరం గోమాత పూజ, తులసి మాత పూజ నిర్వహించారు.అనంతరం భగవద్గీత,శ్రీవిష్ణు సహస్రనామ పారాయణం,హనుమాన్ చాలీసా,గోవింద నామాలు పారాయణం చేశారు.అనంతరం విశ్వహిందూ పరిషత్తు 59వ ఆవిర్భావ దినోత్సవం విశేషం గురించి పెద్దలు ఓరుగంటి.సురేష్,గడిదేశి. వెంకటేశ్వర్లు తెలియజేశారు.అనంతరం పూజారిగారిని,పెద్దలను ఘనంగా సన్మానించారు.భక్తులకు108 రకాల నైవేద్యంగా స్వామి వారికి సమర్పించినవి.భక్తులు అందరికీ పంపిణీ చేశారు.భక్తులకు శ్రీకృష్ణ పరమాత్మ పుట్టినరోజు సందర్భంగా భగవద్గీతలను పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో సహాయ సహకారాలు అందజేసిన వారందరికీ ఈసందర్భంగా ధన్యవాదాలు తెలియ జేస్తున్నాము.

# గోపిక, కృష్ణుడి వేషధారణల్లో ఆకట్టుకున్న చిన్నారులు

## పాఠశాలల్లో ఉట్టికొట్టే కార్యక్రమాలు



తాండూరు సెప్టెంబరు 6 జనవాహిణి ప్రతినిధి :- శ్రీ కృష్ణ జన్మాష్టమి వేడుకలు తాండూరు లో బుధవారం ఘనంగా జరుపుకున్నారు.వేడుకల్లో భాగంగా చిన్నారి విద్యార్థినీ విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా బాలబాలికలు చిన్ని కృష్ణుడు, గోపిక,రాధల వేషధారణలతో చూపరులను ఆకట్టుకున్నారు.రాధాకృష్ణుల జీవిత చరిత్రను ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించి అవగాహన కల్పించారు.వెన్నకుండలతో బాలబాలికల హడావుడి ముచ్చటగొలిపింది. పిల్లనగ్రోవితో చిన్నారులు ఆటా పాటలు అందరినీ అలరించాయి.

# (ప్రభుత్వ సంస్థ)ప్రజా సంబంధాల విభాగం,ఆర్జీ-3 & ఏపీఏ

## కారుణ్యనియామకాల పత్రాల అందజేత



పెద్దపల్లి రామగిరి జనవాహిణి స్టాఫ్ రిపోర్టర్ అల్లేపు రమేష్ :- రామగుండం 3 %ఢ% ఏ పీ ఏ ఏరియాల్లో విధులు నిర్వహిస్తూ వివిధ అనారోగ్య కారణాల వల్ల మెడికల్ అన్ ఫిట్ అయిన, మృతి చెందిన ఉద్యోగుల డిపెండెంట్ లకు 5 గురికి కారుణ్య నియామకాల పత్రాలను గురువారము జిఎం కార్యాలయం నందు జరిగిన కార్యక్రమంలో ఆర్జీ -3 జీ ఎం శ్రీ ఎన్. సుధాకర రావు,ఏ.పీ. ఏ జీ ఎం శ్రీ కే.వెంకటేశ్వర్లు అందజేశారు. జీ .ఎం లు మాట్లాడుతూ సింగరేణిలో ఉద్యోగం రావడం ఒక వరం లాంటిదని, చెడు అలవాట్లకు బానిసై ఉద్యోగానికి గైర్హాజరు కావద్దని, పని ప్రదేశంలో ఎల్లప్పుడూ రక్షణతో అప్రమత్తంగా ఉంటూ విధులు నిర్వహించాలని,అందరూ కూడా మంచిగా చదువుకున్న వారు ఉన్నారని మీకంటే సీనియర్ ఉద్యోగుల దగ్గర క్రమశిక్షణతో పని నేర్చుకొని, కలిసి కట్టుగా పనిచేసి ముమ్ముందు మంచి పదోన్నతులు సాధించి మీరు, మీ కుటుంబం తో పాటు సంస్థ అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో టి బి జి కే ఎస్ ఏరియా వైస్ ప్రెసిడెంట్ గౌతమ్ శంకరయ్య, అధికారుల సంఘం ప్రతినిధి వి. సునీల్ ప్రసాద్, ఎస్ వో టు జి ఎం జీ. రఘు పతి, పర్సనల్ మేనేజర్ ఎం.రవీందర్ రెడ్డి, సీనియర్ సెక్యూరిటీ అధికారి ఇ. లక్ష్మి నారాయణ, సీనియర్ పి. వో పి. రాజేశం, జీ ఎం కమిటీ సభ్యుడు పెర్కారి నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన సర్పంచ్ నరేందర్ రెడ్డి

## - ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సహకారంతో రూ.50 లక్షల నిధులు



తాండూరు సెప్టెంబర్ 7 జనవాహిణి :- వికారాబాద్ జిల్లా తాండూర్ మండలం మిట్టబాస్పల్లి గ్రామంలో సిసి రోడ్డు పనులను గ్రామ సర్పంచ్ నరేందర్ రెడ్డి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామపంచాయతీ అభివృద్ధి కోసం

తాండూరు ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి హెచ్డిఎఫ్సి ఎస్ డి ఎఫ్ ద్వారా రూ 50 లక్షల నిధులను మంజురు చేశారని చెప్పారు. గత నాలుగున్నర ఏండ్ల కాలంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు . ప్రస్తుతం రూ 50 లక్షల నిధులతో సిసి రోడ్లు డ్రైనేజీ కాలువల వంటి అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ గోవింద్, మాజీ సర్పంచులు, మలప్ప, ఇస్మాల్, చిన్న నర్సిములు, బత్తుల బసవరాజ్, అంజిలప్ప,జగదీష్, నాగప్ప, నరేష్, చంద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.

# డీఎంకే వ్యాఖ్యలను ఒప్పుకోం



న్యూఢిల్లీ: సనాతన ధర్మంపై డీఎంకే నేతలు ఉదయనిధి స్టాలిన్, ఎ.రాజా చేసిన వ్యాఖ్యలతో తాము ఏకీభవించబోమని కాంగ్రెస్ పేర్కొంది. అన్ని మతాలకు సమాన గౌరవం సర్వధర్మ సమభావ) భావననే తమ పార్టీ విశ్వసిస్తుందని స్పష్టం చేసింది.కాంగ్రెస్ మీడియా విభాగం చీఫ్ పవన్ ఖేరా స్పందిస్తూ..'సమధర్మ సమభా వమనే దానినే కాంగ్రెస్ ఎల్లప్పుడూ విశ్వసిస్తుంది, ప్రతి మతం, ప్రతి విశ్వాసాలకు ఇందులో సమస్థానం ఉంటుంది. ఎవరూ ఎవరినీ తక్కువగా చూడరు. ఇలాంటి వ్యాఖ్య లను కాంగ్రెస్ పార్టీ కూడా సమ్మతించదని అన్నారు.

విద్వేషాలు తొలిగేదాకా యాత్ర: రాహుల్

విద్వేషాలు తొలిగిపోయి భారత్ ఏకమయ్యేదాకా తన యాత్ర కొనసాగుతుందని కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ అన్నారు. భారత్ జోడో యాత్ర ప్రారంభమై గురువారం ఏడాది పూర్తయిన సందర్భంగా రాహుల్ స్పందించారు. నాలుగు వేల కిలోమీటర్ల పైచిలుకు సాగిన తన పాదయాత్ర తాలూకు వీడియో ఫుటేజిని ఎక్స్‌లో పంచుకుంటూ.. 'ఈ యాత్ర కొనసాగుతుంది. ఇది నా ప్రామిస్' అని రాహుల్ పేర్కొన్నారు. భారత్ జోడోయాత్రలో రాహుల్ 12 బహిరంగ సభల్లో, 100 పైచిలుకు రోడ్డు కార్నర్ మీటింగ్‌లలో, 13 విలేకరుల సమావేశాల్లో పాల్గొన్నారు.

# ప్రాక్టీసు మొదలెట్టిన రాహుల్





గాయంతో సుదీర్ఘ విరామం తీసుకున్న తర్వాత భారత వికెట్ కీపర్ కం బ్యాట్స్‌మెన్ కేఎల్ రాహుల్ ఎట్టకేలకు టీమిండియాలో చేరాడు. ఆసియా కప్ 2023 సూపర్ 4 దశ మొదటి మ్యాచ్‌నకు ముందు శ్రీలంకలో టీమిండియా ఆటగాళ్లతో చేరాడు. సెప్టెంబర్ 10న కొలంబో వేదికగా పాకిస్థాన్‌తో భారత్ తలపడనుంది. దీనికి ముందు, రాహుల్ సెప్టెంబర్ 5 న శ్రీలంకకు చేరుకున్నాడు. విశేషమేమిటంటే రాహుల్ కూడా విశ్రాంతి తీసుకోకుండా ప్రాక్టీస్ చేయడం ప్రారంభించాడు. ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోని ఓ మ్యాచ్‌లో రాహుల్ గాయపడ్డాడు. దాంతో నాలుగు నెలలకు పైగా క్రికెట్‌కు దూరంగా ఉండాల్సి వచ్చింది. లండన్‌లో

శస్త్రచికిత్స చేయించుకున్న తర్వాత బెంగళూరులోని నేషనల్ క్రికెట్ అకాడమీలో పునరావాసం ప్రారంభించి తిరిగి వచ్చాడు. సెప్టెంబర్ 5న రాహుల్ శ్రీలంకకు వెళ్లారు. అతను మరుసటి రోజు జిమ్‌కు వచ్చి చెమటలు పట్టడం ప్రారంభించాడు. రాహుల్ జిమ్‌లో వర్కవుట్ చేస్తున్న వీడియోను భారత క్రికెట్ జట్టు తన ఇన్‌స్టాగ్రామ్‌లో షేర్ చేసింది. కేఎల్ రాహుల్ జట్టులోకి రావడంతో టీమ్ ఇండియాకు ప్లేయింగ్ స్క్వాడ్ పెద్ద ఆందోళనగా మారింది. తొలి రెండు మ్యాచ్‌ల్లో రాహుల్‌కు ధీటుగా బరిలోకి దిగిన ఇషాన్ కిషన్.. పాక్‌పై అద్భుత ప్రదర్శన చేశాడు. అందువల్ల ఇషాన్‌ను వదులుకోలేని పరిస్థితుల్లో మేనేజ్మెంట్ నిలిచింది. శుభ్‌మన్ గిల్ కూడా నేపాల్‌పై అర్ధ సెంచరీ సాధించి, ఫామ్‌లోకి వచ్చాడు. దీంతో రాహుల్‌కు ఎవరి ప్లేస్‌లో చోటు కల్పిస్తారనేది ఉత్కంఠగా మారింది.

## ఫ్లడ్?లైట్లు నివడంపై పాకిస్థాన్ క్రికెట్ బోర్డుపై ఫ్యాన్స్? ఆగ్రహం



2023 ఆసియా కప్ సూపర్ 4 మ్యాచ్?లు బుధవారం ప్రారంభమయ్యాయి. తొలి మ్యాచ్?లో లాహోర్ వేదికగా ఆతిథ్య పాకిస్థాన్.. బంగ్లాదేశ్?తో తలపడింది. ఈ పోరులో బంగ్లాదేశ్? నిర్దేశించిన 194 పరుగుల లక్ష్యాన్ని.. పాకిస్థాన్ 39.3 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి అలవోకగా ఛేదించింది. పాక్ కెప్టెన్ బాబర్ అజామ్ (17) తక్కువ స్కోరుకే వెనుదిరిగినా.. ఓపెనర్ ఇమామ్ ఉల్ హక్ (78 పరుగులు), మహమ్మద్ రిజ్వాన్ (63 పరుగులు) రాణించారు. అయితే ఈ మ్యాచ్?లో జరిగిన ఓ సన్నివేశం కారణంగా పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నెట్టింట ట్రోల్స్?కు గురౌతోంది. అదేంటంటే.. పాకిస్థాన్ ఇన్నింగ్స్? జరుగుతుండగా ఐదో ఓవర్ లాహోర్? గడాఫీ స్టేడియంలో ఫ్లడ్?లైట్లు ఒక్కసారిగా ఆగిపోయాయి. దీంతో మైదానంలో చీకటి ఏర్పడింది. అయినా ఈ లైట్లు వెంటనే వెలుగుతాయని అనుకున్నారంతా. కానీ సుమారు 20 నిమిషాల తర్వాతే మళ్లీ గ్రౌండ్?లో వెలుగు వచ్చింది. దీంతో ఆటకు కొద్దిసేపు అంతరాయం కలిగింది.ఇది చూసిన క్రికెట్ ఫ్యాన్స్.. పాకిస్థాన్ బోర్డుపై అవాకులు చవాకులు పేలుస్తున్నారు. 'నాలుగు మ్యాచ్?లే సక్రమంగా నిర్వహించలేక పోతున్నారు. ఇంకా టోర్నమెంట్ మొత్తం ఎలా జరిపేవారు' అంటూ.. పాక్ క్రికెట్ బోర్డుపై నెట్టిట ట్రోల్స్? చేస్తున్నారు. అయితే 2023 ఆసియా కప్?నకు పూర్తిగా పాకిస్థాన్ ఆతిథ్యమివ్వాల్సి ఉండగా.. టీమ్‌ఇండియా ఆటగాళ్లను అక్కడికి పంపేందుకు బీసీసీఐ (బోర్డ్ ఆఫ్ కంట్రోల్? ఫర్ క్రికెట్ ఇన్ ఇండియా) ఒప్పుకోలేదు. ఈ కారణంగా ఆసియా క్రికెట్ కౌన్సిల్.. భారత్ తమ మ్యాచ్?లను శ్రీలంకలో ఆడే విధంగా హైబ్రిడ్ మోడల్?ను ప్రవేశపెట్టింది.


## ఇషాన్ 'టూ ఇన్ వన్' ప్లేయర్

అక్టోబర్ 5 నుంచి నవంబర్ 19 వరకు భారత్ వేదికగా ఐసీసీ వన్డే ప్రపంచకప్ 2023 జరగనుంది. ఈ టోర్నీలో పాల్గొనే భారత జట్టును భారత క్రికెట్ నియంత్రణ మండలి (బీసీసీఐ) తాజాగా ప్రకటించింది. 15 మందితో కూడిన జట్టుని చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ ఎంపిక చేసింది. భారత జట్టుకు రోహిత్ శర్మ కెప్టెన్ కాగా.. హార్దిక్ పాండ్యా వైస్ కెప్టెన్‌గా ఎంపికయ్యాడు. భారత జట్టులో చోటు ఆశించిన చాలా మంది ఆటగాళ్లకు నిరాశ తప్పలేదు. ఇందులో కేరళ వికెట్ కీపర్ సంజు శాంసన్ కూడా ఉన్నాడు. గాయపడి కోలుకున్న స్టార్ బ్యాటర్ కేఎల్ రాహుల్‌కు వన్డే ప్రపంచకప్ 2023లో ఆడే భారత జట్టులో చోటు దక్కింది.



అతడికి బ్యాకప్ వికెట్ కీపర్‌గా యువ ఆటగాడు ఇషాన్ కిషన్‌ను తీసుకున్నారు. ఇషాన్ వైపు మొగ్గు చూపిన సెలక్టర్లు.. సంజు శాంసన్‌కు మొండిచేయి చూపారు. ఇషాన్‌ను బ్యాకప్ వికెట్ కీపర్‌గా తీసుకోవడంపై భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ మద్దతుగా నిలిచాడు. ఇషాన్ 'టూ ఇన్ వన్' ప్లేయర్ అంటూ అశ్విన్ ప్రశంసలు కురిపించాడు. ఇషాన్, సంజు మధ్య పోటీ లేదని యాష్ పేర్కొన్నాడు. ఆర్ అశ్విన్ తన యూట్యూబ్ ఛానల్‌లో మాట్లాడుతూ%% 'సంజు శాంసన్, ఇషాన్ కిషన్ మధ్య అసలు పోటీ లేదు. ఇషాన్ చాలా పాత్రలను పోషిస్తాడు. ప్రపంచకప్‌కు జట్టును ఎంచుకున్నప్పుడు బ్యాకప్ వికెట్ కీపర్ అవసరం. ఇషాన్ టూ ఇన్ వన్ ప్లేయర్. బ్యాకప్ ఓపెనర్ మాత్రమే కాదు.. బ్యాటింగ్ ఆర్డర్‌లో ఐదో స్థానానికి కూడా బ్యాకప్‌గా ఉన్నాడు. ఐదో స్థానంలో బరిలోకి దిగి మంచి స్కోర్లు సాధించే సత్తా అతడికి ఉంది. ఇషాన్ నిస్వార్థ ఆటగాడు

## యూఎస్ ఓపెన్‌లో
# ధోనీ సందడి



టీమ్‌ఇండియా మాజీ కెప్టెన్ ఎంఎస్ ధోనీ యూఎస్ ఓపెన్‌లో సందడి చేశాడు. ఈ టోర్నమెంట్?లో గురువారం కార్లోస్ అల్కరాస్, అలెగ్జాండర్ జ్వెరెవ్ మధ్య జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్?ను.. స్టేడియంలో స్నేహితులతో కలిసి వీక్షించాడు. ఓ సాధారణ ప్రేక్షకుడిగా మ్యాచ్‌ను ఆస్వాదించాడు. అయితే ఆట మధ్యలో స్పెయిన్ ఆటగాడు అల్కరాస్.. రెస్ట్ తీసుకొని డ్రింక్స్ తాగుతుండగా అతడి వెనుకవైపు ఫ్రెండ్స్?తో కూర్చొని ముచ్చటిస్తున్న ధోనీ కెమెరాకు చిక్కాడు. ప్రస్తుతం ఈ వీడియో నెట్టింట తెగ వైరల్?గా మారింది. అయితే అతడికి టెన్నిస్ ఆటంటే ఎంత ఇష్టమో గతంలో ధోనీ పలు సందర్భాల్లో చెప్పాడు. అంతర్జాతీయ క్రికెట్‌కు వీడ్కోలు పలికిన ధోనీ.. ప్రస్తుతం కెరీర్?లో ఐపీఎల్ మాత్రమే ఆడుతున్న సంగతి తెలిసిందే. చెన్నై సూపర్ కింగ్స్ సారథిగా కొనసాగుతున్నాడు. ఐపీఎల్-2023లో చెన్నై సూపర్ కింగ్స్‌ను విజేతగా నిలిపాడు.ఐపీఎల్-2023లో మహీ చెన్నై సూపర్ కింగ్స్‌ను విజేతగా నిలిపిన సంగతి తెలిసిందే. అనంతరం అతడు మోకాలికి శస్త్రచికిత్స చేయించుకుని కోలుకున్నాడు. ప్రస్తుతం తన కుటుంబం, స్నేహితులతో సమయాన్ని గడుపుతూ లైఫ్?ను కాస్త ఎంజాయ్ చేస్తున్నాడు. ఇక ఆట విషయానికొస్తే.. గతేడాది యూఎస్ ఓపెన్ టైటిల్ ముద్దాడిన అల్కరజ్.. ఈ సారి కూడా అదే జోరును కొనసాగిస్తున్నాడు. వరల్డ్ నెం.1 కార్లోస్ అల్కరాస్.. జర్మనీ ప్లేయర్ 12వ సీడ్, అలెగ్జాండర్? జ్వెరెవ్‌పై విజయం సాధించాడు. 2.30 గంటల పాటు సాగిన ఈ పోరులో అల్కరాజ్ ఆరంభం నుంచే ఆధిపత్యం చెలాయించి వరుస సెట్లలో విజయం సాధించాడు. 6-3, 6-2, 6-4 తేడాతో గ్రాండ్ విక్టరీ కొట్టాడు. ఈ విజయంతో ప్రపంచ నంబర్‌వన్ కార్లోస్ అల్కరాస్ సెమీ ఫైనల్?లోకి అడుగుపెట్టాడు. కానీ ఇప్పుడతడికి నోవాక్ జకోవిచ్ నుంచి గట్టి పోటీ ఎదురు కానుంది. జకోవిచ్? కూడా సెమీఫైనల్?కు అర్హత సాధించాడు.